వాయిస్ గత వారం పుస్తకాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-3-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 35, పేజీలు : 12 వెల : 6.50

పాక్‌లో పోలీసు వాహనంపై దాడి, 16 మంది మృతి 9లో

రబ్రీదేవి ఇంటికి సిబిఐ అధికారులు

# వినూత్నంగా 'ఫ్యామిలీ డాక్టర్'


అవ్వాతాతలకు కంటి వెలుగు కార్యక్రమాన్ని వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన సిఎం జగన్

- ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గం. వరకు అందుబాటులో ఫ్యామిలీ డాక్టర్
- మూడోవిడత కంటి పరీక్షలు ప్రారంభించిన సిఎం జగన్
- కంటి వెలుగు కోసం 376 టీమ్‌లు

**విజయవాడ,మార్చి 6,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే వైద్యరంగంలో అత్యంత సంచలనాత్మకంగా కుటుంబ వైద్య వ్యవస్థ (ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్) ను అమలులోకి తీసుకుని వచ్చిన ఘనత ఆంధ్ర ప్రదేశ్‌కు దక్కుతుందని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి వెల్లడించారు. ఉదయం 9గంటల నుంచి 4 గంటల వరకు ప్యామిలీ డాక్టర్ అందుబాటులో ఉంటారన్నారు. ఆయా కుటుంబాలకు సంబంధించి న ఆరోగ్య సమాచారం ఫ్యామిలీ డాక్టర్ దగ్గర ఉంటుం దని తెలిపారు. క్షేత్రస్థాయి నుంచి ప్రభుత్వం కచ్చిమైన ప్రణాళికతో అమలు చేస్తున్న వైద్య సేవల పట్ల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారన్నారు. సోమవారం వైద్య ఆరోగ్య శాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో కీలక సమీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమం నుంచే ఆయన వైఎస్‌ఆర్ కంటి వెలుగు మూడవ విడుత కంటి పరీక్షలు కార్యక్రమాన్ని కంప్యూటర్ బటన్ నొక్కి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 35,41,151 మంది అవ్వ తాతలకు కంటి పరీక్షలనే చేసే కార్యక్రమానికి 376 టీములు శ్రీకారం చుట్టాయి. కంటి వెలుగు ద్వారా పేజ్-1లో 60,393 పాఠశాలల్లో 66,17,613 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. వీరిలో 1,58,227 మంది విద్యార్థులకు కళ్ల అద్దాలు ఇచ్చారు. 310మందికి ≫2

## ఏడు ఎమ్మెల్సీ సీట్లకు 23న పోలింగ్


ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుబ్బారెడ్డి

నోటిఫికేషన్ జారీ

అదే రోజు ఓట్ల లెక్కింపు

**విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిలో ఈ నెల 29నాటికి ఖాళీ అవుతున్న ఏడు ఎంఎల్‌ఎ కోటా నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎన్నిక కోసం నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సంయుక్త కార్యదర్శి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుబ్బారెడ్డి ఈ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసారు. శాసనమండలి సభ్యులు చల్లా భగీరద్‌రెడ్డి పదవీ కాలం గత నవంబరు2వ తేదితో పూర్తయింది. ప్రస్తుత సభ్యులు నారా లోకేష్, పోతుల సునీత, బచ్చుల అర్జునుడు, డొక్కా మాణిక్య వర ప్రసాదరావు, వరాహ వెంకట సూర్యనారాయణ రాజు పెనుమత్స, గంగుల ప్రభాకర్‌రెడ్డి పదవీ కాలం ముగుస్తుంది. ఈ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖాళీల భర్తీకి కేంద్ర ఎన్నికల సంఘం గత నెల 27వ తేదిన ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది. దీంతో ఇందుకు సంబంధించిన ఎన్నికల ప్రకటనను రిటర్నింగ్ అధికారి సుబ్బారెడ్డి నేడు జారీ చేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలిలో ఎంఎల్‌ఏ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎన్నికకు సంబంధించి ఫారమ్-1 ద్వారా ఎన్నికల ప్రకటన చేసారు. ఎమ్మెల్సీ అభ్యర్ధిగా నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు స్వయంగా, లేని పక్షంలో వారి ప్రతిపాదకుడి ద్వారా వెలగపూడిలోని రాష్ట్ర శాసనసభా భవనంలో రిటర్నింగ్ అధికారి వద్ద లేదా సహాయ రిటర్నింగ్ అధికారి, శాసనమండలి ఉప కార్యదర్శికి వారి నామినేషన్లు సమర్పించవచ్చని సుబ్బారెడ్డి తెలిపారు. ఉదయం 11గంటల నుండి మద్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. 14వ తేదిన ఉదయం 11 గంటలకు అసెంబ్లీ ≫2


గోదావరి, కావేరి అనుసంధానంపై సోమవారం హైదరాబాద్‌లో జరిగిన ఆరురాష్ట్రాల అధికారుల సమావేశం దృశ

# గోదావరి-కావేరి లింక్‌కు ఓకే!

## ఆరు రాష్ట్రాల సమావేశంలో సూత్రప్రాయంగా అంగీకారం

### తమ వాటా నీటికి ఇబ్బంది ఉండరాదని పేర్కొన్న ఎపి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి6:** గోదావరి-కావేరీ నదుల అనుసంధానంపై హైదరాబాద్ జలసౌధలో జాతీయ జల అభివృద్ధి సంస్థ భేటీ జరిగింది. సోమవారంనాడు ఎన్‌డబ్ల్యుడిఏ సంస్థ చైర్మన్ భోపాల్ సింగ్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర జలవనరుల శాఖ సలహాదారు వెదిరె శ్రీరామ్‌తో పాటుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల ఉన్నతాధికారులు, ఇంజనీర్లు సమావేశానికి హాజరయ్యారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై సమావేశంలో చర్చించారు. సమావేశం అనంతరం కేంద్ర జలవనరుల శాఖ సలహాదారు వెదిరె శ్రీరామ్ సమావేశం వివరాలు వెల్లడించారు. ఈ భేటీలో రెండులో రెండు లింక్స్ గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. ఒకటి రాజస్తాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ఉపయోగపడే...పర్వతీ-చంబల్ లింక్‌పై చర్చ జరిగిందని తెలిపారు. వీటిపై చర్చించి ఆయా రాష్ట్రాల అధికారులకు అభిప్రాయాలు పంపించినట్లు వెల్లడించారు.

ఇక రెండోది దక్షిణాది రాష్ట్రాలకు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు ఉపయోగపడే ప్రాజెక్టు గోదావరి, కృష్ణా, పెన్నా, కావేరి లింక్ గురించి చర్చించినట్లు వివరించారు. డిపిఆర్‌పై ఇప్పటికే అన్ని రాష్ట్రాలు అభిప్రాయాలు తెలిపాయన్న వెదిరె శ్రీరామ్... సూత్రప్రాయంగా అన్ని రాష్ట్రాలు ఆమోదం తెలిపాయన్నారు. తమ ప్రాజెక్టులను ఆమోదించిన తర్వాత మిగులు జలాలను తీసుకుంటే ఇబ్బంది లేదని తెలంగాణ తెలిపిందని వెల్లడించారు. డిపీఆర్‌లను ఆమోదించాలని కోరారని తెలిపారు. మార్గదర్శకాలకు లోబడి డిపీఆర్‌లు ఆమోదిస్తామని చెప్పామని స్పష్టం ≫2

# వడివడిగా 'పోలవరం'



## అయితే ఈ ఖరీఫ్ సీజన్‌లో పూర్తి చేయడం కష్టమే

### పూర్తి నాణ్యతా ప్రమాణాలతో ప్రాజెక్టు నిర్మాణం: జలవనరుల మంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనుల్లో పురోగతిని సాధిస్తుందని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. పూర్తి నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ప్రాజెక్టును నిర్మిస్తున్నామన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయలేమని స్పష్టం చేసారు. పనులు నిర్విరామంగా జరుగుతుంటాయన్నారు. తెలుగు దేశం పార్టీ చేసిన తప్పిదాల కారణంగానే ప్రాజెక్టు నిర్మాణంలో ఆలస్యమైందన్నారు. తమ ప్రభుత్వ హయంలో ప్రాజెక్టు నిర్మాణ శరవేగంతో జరుగుతుందన్నారు. తమ ప్రభుత్వం ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతుందని తెలిపారు.

ప్రాజెక్టు నిర్మాణ పరిస్థితులు, ఇతరంశాలపై క్షేత్రస్థాయిలో కేంద్ర, రాష్ట్ర నిపుణుల బృందంతో పరిశీలనను నిన్న చేసామన్నారు. ఈ విషయంలో అనేక అంశాలపై ఒక అవగాహనకు వచ్చామన్నారు. టిడిపి హయంలో ప్రాజెక్టును చూపించి ప్రచారం చేసుకున్నారన్నారు. నిధులు కూడా దుర్వినియోగం చేసారన్నారు. తమ ప్రభుత్వం ప్రాజెక్టును ఈ మూడున్నర ఏళ్లకుపైగా కాలంలో రివర్స్ టెండరింగ్ ద్వారా నిధుల దుర్వినియోగాన్ని నియంత్రించిందన్నారు. దాదాపు పూర్తయ్యే దిశకు ప్రాజెక్టును తీసుకుని వచ్చిందన్నారు. నిర్దిష్ట వ్యవధిని చెప్పలేముగాని ప్రాజెక్టును తమ ప్రభుత్వమే అనుహ్యంగా ప్రారంభిస్తోందన్నారు. డయా ఫ్రం వాల్‌కు సంబంధించి సాంకేతిక నిపుణుల పరిశీలనానంతరం స్పష్టత వచ్చిందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు మరో డయాఫ్రం వాల్ నిర్మించాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం ఉన్న డయాఫ్రం వాల్ వరదలతో దెబ్బతిందన్నారు. రెండు వైపుల గుంతలు ఏర్పడ్డాయన్నారు. దెబ్బతిన్న వాల్‌కు మరమ్మత్తులకు ఎంత ఖర్చు అవుతుందో లెక్కించాల్సి వుందన్నారు. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ దగ్గరలో పడ్డ గుంతలు పూడ్చేందుకు రూ.2వేల కోట్ల వరకు ఖర్చవుతుందన్నారు. దెబ్బతిన్న వాల్ నిర్మాణ ఖర్చు అంచనాకు వచ్చిన తరువాత సంబంధిత పనులు వేగవంతం అవుతాయన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం ఇవ్వాల్సిన నిధుల కోసం ఆలోచించకుండా ఇప్పటి వరకు రాష్ట్రమే మూడు వేల కోట్లు వ్యయం చేసిందన్నారు. కేంద్రం రూ.1800కోట్లు ఇవ్వడానికి అంగీకరించింది. రెండు వారాల కిందట రూ.366 కోట్లు విడుదల చేసిందన్నారు. ప్రస్తుతం గుంతలు పూడ్చేందుకు అయ్యే ఖర్చు రూ.రెండు వేలకోట్లు కేంద్రం ఇస్తుందని భావిస్తుందన్నారు. గత రెండు వారాలుగా జాతీయ జల విద్యుత్తు పరిశోధన సంస్థ డయాఫ్రం వాల్ సామర్థ్యాన్ని పరీక్షించి నివేదిక ఇచ్చిందన్నారు. మొత్తం నాలుగు చోట్లు డయాఫ్రం దెబ్బతిన్నట్లు గుర్తించిందన్నారు. చాలా పెద్ద పగుళ్లు, గుంతలున్నాయన్నారు. వీటిని శాస్త్రీయంగా ఇసుకతో వైబ్రోకంపాషన్ చేసేందుకు 48లక్షల క్యూబిక్ మీటర్లు ఇసుక కావాలన్నారు. ఇప్పటికే 20 లక్షల క్యూబిక్ మీటర్లు ఇసుక సేకరించామన్నారు. ఈ ఐదు నెలలు ప్రాజెక్టు నిర్మాణానికి కీలకంగా భావిస్తున్నామన్నారు.

నిర్మాణం పరిస్థితులను బట్టి తాము ఎప్పుడు ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో చెబుతామన్నారు. చంద్రబాబు 2018నాటికి ప్రాజెక్టు పూర్తవుతుందని ఎప్పటికప్పుడు డేట్లు ప్రకటించాడన్నారు. కనీసం నామ మాత్రంకూడా ప్రాజెక్టు పనులు చేయలేదన్నారు. డయాఫ్రమ్‌వాల్ చంద్రబాబు తప్పుడు నిర్ణయాలతో దెబ్బతిన్న తరువాత సమస్య పరిష్కారాలోచన చేసామన్నారు. ఈ పనులు తప్పించి అన్ని ఇతరపనులు జరుగుతున్నాయన్నారు. డయాఫ్రమ్ పనులు తొందరంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. తప్పులు చేయడం ఇతరులపై నెట్టడానికి ప్రయత్నించడం చంద్రబాబుకు పుట్టుకతో వచ్చిన బుద్ధిఅన్నారు, చంద్రబాబు అసమర్ద, అవగాహనలేని తనం, అహంభావం కారణంగా కాపర్ డ్యామ్‌ల నిర్మాణం చేయకుండా డయాఫ్రం వాల్ నిర్మించారన్నారు.



## పోలవరం కాలువ తవ్వకాలపై స్టే

### గ్రావెల్ అక్రమ తరలింపు ఆరోపణలపై హైకోర్టు ఆదేశం

**విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం కాలువ తవ్వకాలపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్టే విధించింది. పోలవరం కాలువ అక్రమ మైనింగ్ జరుగుతుందంటూ పిల్లి సురేంద్రబాబు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. పోలవరం కాలువ తవ్వకాలతో సుమారు రూ.850కోట్లు విలువ చేసే గ్రావెల్ అక్రమంగా తరలించినట్లు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ప విచారణ చేపట్టిన హైకోర్టు పోలవరం కాలువ అక్రమ తవ్వకాలపై అసహనం వ్యక్తంచేసింది. పోలవరం కాలువ తవ్వకాలపై స్టే విధించింది. ఈ వ్యవ హారంలో కౌంటర్ దాఖలు చేయాలని ఎపి ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో తదుపరి విచారణను రెండు వారాలకువాయిదా వేసింది. పోలవరం కాల్వ తవ్వకాల సందర్భంలో భారీగా అక్రమమైనింగ్ జరిగిందనేది పిటిషనర్ ఆరోపణ, ఆయా పరిస్దితులను పిటిషనర్ తరపు న్యాయవాదులు హైకోర్టుకు వివరించారు. ఈ అంశాలపై ప్రభుత్వ న్యాయవాదులు తమ వాదనలు విన్పించారు. ఈ వాదనల తదుపరే కాలవ తవ్వకాలపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్టేను విధించింది. రెండు వారాల లోపు కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని (ఇరిగేషన్‌శాఖను) ఆదేశిం చింది. హైకోర్టు స్టేపై ఇరిగేషన్‌శాఖ రివిజన్ పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉంది.

## ముంబయిలో కిడ్నాపైన బాలుడు ఎపిలో..

### నిందితురాలిని ప్రశ్నించడంతో వెలుగు చూసిన ఉదంతం

**విజయవాడ, మార్చి 6:** ముంబయిలో యేడాది క్రితం అపహరణకు గురైన ఆరేళ్ల బాలుడిని ఆంధ్రప్రదేశ్‌లో గుర్తించారు. గతేడాది ఫిబ్రవరిలో ముంబయిలో ఆ బాలుడు కిడ్నాపయ్యాడు. ఆ బాలుడిని విజయవాడకు చెందిన ఓ మహిళ కిడ్నాప్‌చేసినట్లు ముంబయి పోలీసులు గుర్తించారు. అయితే, అప్పటికే ఆ మహిళ ఆ బాలుడిని జగ్గయ్యపేటకు చెందిన మరో మహిళకు రూ.2 లక్షలకు అమ్మేసింది.

బాలుడిని కొనుగోలు చేసిన మహిళ దేచుపాలెంలోని తన బంధువులకు రూ.3 లక్షలకు అమ్మేసింది. వారు ఆ బాలుడిని జగ్గయ్యపేటలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తున్నారు. ఆదివారం ఆ పాఠశాలలో వార్షికోత్సవం నిర్వహించారు. అదే రోజు (ఈ నెల 5న) ముంబయి పోలీసులు, స్థానిక జగ్గయ్యపేట పోలీసులతో కలిసి ఆ పాఠశాలకు చేరుకున్నారు.

కిడ్నాపైన విషయం, ఇతర ఆధారాలను పెంచుకుంటున్న కుటుంబానికి చూపిన పోలీసులు ఆ బాలుడిని తమతో తీసుకెళ్లారు. ఈ ఘటనపై ముంబయి పోలీసులు వివరణ ఇచ్చారు. బాలుడిని శ్రావణి అనే మహిళ కిడ్నాప్ చేసిందని, ఆమెను అరెస్ట్ చేసి ప్రశ్నించగా..చేతులు మారిన విషయం తెలిసిందని ముంబయి పోలీసులు తెలిపారు. యేడాదిగా పెంచుకుంటున్న కుటుంబం మాత్రం బాలుడిని పోలీసులు తీసుకుపోవడంతో విలపిస్తోంది.


సోమవారం పాదయాత్రలో అన్నమయ్య జిల్లాలోకి ప్రవేశించిన లోకేష్

# అన్నమయ్య జిల్లాలోకి లోకేష్ పాదయాత్ర

### ఘనంగా స్వాగతం పలికిన టిడిపి యువత, మహిళలు

**పీలేరు, మార్చి6 ప్రభాతవార్త:** యువగళం పాదయాత్రలో భాగంగా మొట్టమొదటిసారిగా చిత్తూరు జిల్లా నుంచి గత రెండు రోజులుగా అన్నమయ్య జిల్లాలోకి ప్రవేశించిన నారాలోకేష్‌కు అడుగడుగునా పూలవర్షంతో బ్యాండు వాయిద్యాల మధ్య నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి నీరాజనాలు పడుతున్న విషయం తెలిసిందే. అయితే రెండవరోజు సోమవారం పీలేరు నుంచి యువగళం పాదయాత్రలో భాగంగా పీలేరులో బిసిల సమావేశంతో పాటు అనేక రకాల ట్రేడ్ యూనియన్ల నాయకులతో సమావేశమై ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అరాచకపాలనను వివరిస్తూ యువత మహిళల మధ్య రెండవ రోజు నల్లారి సొంత మండలం కలికిరి మండలం చేరుకున్నారు.

అయితే మండల శివారులలో కలికిరి, వాల్మీకి పురం, కలకడ, మహిళలు యువత టిడిపి నాయకులు ఘన స్వాగతం పలకడమే కాకుండా పలువురు వైఎస్సార్సీ నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకోవడం పార్టీకి పూర్వ వైభవం పీలేరులో వస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. గతంలో నల్లారి సోదరులు ప్రజల కోసం అనేక రకాల అభివద్ది కార్యక్రమాలతో పాటు ఇంజినీరింగ్ కళాశాల, సైనిక్ స్కూల్, సీఆర్‌పీఎఫ్, ఐటీబీపీ వంటి దేశంలోని కళాశాలలు అతి ముఖ్యమైన మిలిటరీ ట్రైనింగ్ సెంటర్‌లను ప్రారంభించి పీలేరు ≫2

# పిల్లి పిల్లలు కాదు.. పులి పిల్లలే!


గదిలో పులి పిల్లలు

### తల్లి వస్తే ఏమవుతుందోనని గ్రామస్థుల ఆందోళన

### నంద్యాల జిల్లా పెద్దగుమ్మడాపురంలో ఘటన

**కొత్తపల్లి,మార్చి 6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దగుమ్మడాపురం గ్రామ సమీపంలో నాలుగు పులి పిల్లలు కనిపించడంతో పెద్ద కలకలం రేపింది. సోమవారం ఉదయం ఓ యువకుడు బహిర్భూమికి వెళుతుండగా సమీపంలో ముళ్ల పొదలలో పిల్లల శబ్దాలు రావడంతో వెళ్లి చూడగా నాలుగు పులి పిల్లలు ఉండడాన్ని చూసి భయంతో పరుగులు తీసి గ్రామస్తులకు సమాచారం ఇచ్చాడు. స్థానికులు అందరు వెంటనే అక్కడికి వెళ్లి తప్పి పోయిన పిల్లల కోసం తల్లి వస్తుందని కొంత సేపువేచి చూచి రాక పోవడంతో వెంటనే అటవిశాఖ అధికారులకు సమాచారం ఇచ్చి వెంటనే వాటిని ఒగదిలో వేశారు. ≫2

## జయరాం హత్యకేసు

# రాకేష్ నేరస్థుడే

### నాంపల్లి కోర్టు నిర్ధారణ

### తొమ్మిదో తేదీన శిక్ష ఖరారు

### ముగ్గురు పోలీసు అధికారులు సహా 11 మంది నిందితులపై అభియోగాలు కొట్టివేత

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలో సంచలనం రేపిన ఎన్‌ఆర్‌ఐ చిగురుపాటి జయరాం దారుణ హత్యోదంతంలో హైదరాబాద్‌కు చెందిన కరుడు గట్టిన నేరగాడు రాకేష్ రెడ్డి నేరం చేసినట్లు నాంపల్లి క్రిమినల్ కోర్టు నిర్ధారించింది. ఈ కేసులో మార్చి తొమ్మిదవ తేదీన రాకేష్ రెడ్డికి శిక్షను ఖరారు చేయనున్నట్లు సోమవారం సాయంత్రం నాంపల్లి క్రిమినల్ కోర్టు ప్రకటించింది. కాగా ఇదే కేసులో అభియోగాలు ఎదుర్కొన్న ముగ్గురు పోలీసు అధికారులతో పాటు 11 మంది సహ నిందితులను నిర్దోషులుగా కోర్టు ప్రకటించింది. కోర్టు తీర్పు వెలువడిన వెంటనే రాకేష్ రెడ్డిని భద్రత మధ్య చంచల్‌గూడ జైలుకు తరలించారు.

తెలుగు రాష్ట్రాల్లో ఎన్‌ఆర్‌ఐ చిగురుపాటి జయరాం హత్య ఎంత సంచలనం రేపిందో అందరికి తెలిసిందే. 2019 జనవరి 31వ తేదీన జయరాంను రాకేష్ రెడ్డితో పాటు మరో 11 మంది జూబ్లీహిల్స్‌లోని రాకేష్ రెడ్డి ఇంట్లో దారుణంగా హత్య చేయడం తెలిసిందే. ఇనుపరాడ్లతో కొట్టి, గొంతు నులమడం ద్వారా జయరాంను హత్య చేసిన దుండగులు ఆ తరువాత ఆయన శవాన్ని కారులో ఎపిలోని కృష్ణా జిల్లా నందిగామకు తీసుకువెళ్లి అక్కడ రోడ్డు పక్కన కారులో వుంచి, శవం ముఖంపై కొంత బీరు చల్లి, చేతిలో బీరు సీసాను వుంచి అక్కడి నుంచి పారిపోయారు. మరుసటి రోజున అంటే ఫిబ్రవరి ఒకటవ తేదీన జయరాం మృతదేహం కారులో రోడ్డు పక్కన వుండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. చూసేవారికి ఇది మద్యం మత్తులో జరిగిన ప్రమాదంగా కనిపించినా పోలీసులు తమదైన శైలిలో విచారణ చేబట్టి జయరాంది హత్యగా నిర్ధారించారు. అనంతరం దీనిపై మరింతగా ఆరా తీస్తే జయరాంను హైదరాబాద్‌లో హత్య చేసి ఆయన శవాన్ని నందిగామకు తరలించినట్లు తేలింది. దీంతో ఈ కేసును ఎపి నుంచి హైదరాబాద్‌కు బదిలీ చేశారు. ≫2




సోమవారం న్యూఢిల్లీలో ఎన్డీఎంఎ మెంబర్ సెక్రటరీ కమల్ కిషోర్ మీడియాతో మాట్లాడుతున్న దృశ్యం

# తెలంగాణలో ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు 8న సెలవు

హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణలో ఈ నెల 8న తేదీన మహిళా ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు ప్రకటిస్తూ రాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని మహిళా ఉద్యోగులందరికీ మహిళా దినోత్సవం నాడు సెలవు వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే ప్రైవేటు సంస్థల్లో పనిచేసే మహిళలందరికీ స్పెషల్ క్యాజువల్ లీవ్ ప్రకటిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో మహిళా ఉద్యోగులు అందరికీ తప్పనిసరిగా సెలవు ఇవ్వాలని వెల్లడించింది. కాగా ప్రతీ ఏటా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8వ తేదీన మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సెలవు ప్రకటిస్తోంది. అలాగే ఈ ఏడాది కూడా సెలవు దినంగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు మార్చి 8వ తేదీన హోలీ పండుగ కూడా ఉండటంతో విద్యా సంస్థలకు అదే రోజు సెలవు ప్రకటిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ బ్రిగేడియర్ బిడి మిశ్రాతో భేటీ అయిన కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్

# వినూత్నంగా 'ఫ్యామిలీ డాక్టర్'

≫ శస్త్ర చికిత్సలు నిర్వహించారు.ఫేజ్ మూడులో భాగంగా అవ్వతాతలకు కంటి వెలుగు కార్యక్రమాన్ని 60 ఏళ్ళ దాటిన 24,65,300మందికి అమలుచేసారు. వారిలో 8లక్షల మందికి కళ్ళద్దాలు అందించారు. మరో 4,70,034 మందికి కంటి శుక్లాలు తొలగించారు.ఇప్పుడు మిగిలిన వారికి కంటి వెలుగును అమలు చేస్తున్నారు.ఈ కార్యక్రమం ప్రారంభం అనంతరం సమీక్షా సమావేశంలో సిఎం జగన్ మాట్లాడుతూ .ఇప్పటి వరకు ఈ పైలెట్ ప్రాజెక్టుపరంగా సాధించిన ప్రగతి నివేదికను అడిగి తీసుకున్నారు. 26జిల్లాల్లో నెలరోజుల్లో వ్యవధిలో 7166 విలేజ్ క్లినిక్లలో రెండు సార్లు చొప్పున,2866 విలేజ్ క్లినిక్లలో ఒక సారి చొప్పున ఫ్యామిలీ డాక్టర్ 104 వాహనంతో పాటు వెళ్లారని సిఎం జగన్కు అధికారులు వివరించారు.నాడు,నేడు కార్యక్రమం కింద గ్రామీణ ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేస్తున్నారు. దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజ్/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు. అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు.24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యవసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు(పిహెచ్సి) వైద్యులునిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. 1,149 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు నియామకంగా పూర్తయిందని అధికారవర్గాల సమాచారమన్నారు. మార్చి15నుంచి 10,032 విలేజిక్లినిక్లు అమలులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.విలేజ్ క్లినిక్లోనే మందులు పెంచామన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్లో ప్రతిక్లినిక్ ఒక ఎఎన్ఎం. వారితో పాటు సీహెచ్వో,మూడు నుంచి నలుగురు ఆశావర్కర్లు అందుబాటులో ఉంటారన్నారు. విలేజ్ క్లినిక్లో ఇప్పటి వరకు 67 రకాల మందులను ఇస్తున్నామని,వాటి సంఖ్యను 104కు పెంచామని తెలిపారు. ఈ పథకంతో పాటుగా మార్చి నుంచే విద్యార్థులు గోరుముద్దలో భాగంగా రాగి మాల్ట్ను వారానికి మూడు సార్లు అందజేస్తామన్నారు. ఇప్పటికే ఉన్న టీచింగ్ ఆస్పత్రులతోపాటుగా కొత్తగా నిర్మిస్తున్న అన్ని బోధనాస్పత్రుల్లో క్యాన్సర్ నివారణ పరికరాలు,చికిత్సలతో పాటుగా క్యాథ్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తారు. మార్చి 15నుంచే ప్రతి ఆస్పత్రిని ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు అవుతుందన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా 45,90,086 మందికి ఆరోగ్యసేవలు అందించడమ జరిగిందన్నారు., గోరుముద్దలో రాగిమాల్ట్ ఇచ్చే అంశంపై ఎఎంఎ, ఎంఎల్సీ, ఇతర ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఉద్దానంలో మూత్రపిండాల వ్యాధుల నియంత్రణకు చర్యలు పూర్తయ్యాయన్నారు.ఇందుకు రూ.700కోట్లు ఖర్చుచేస్తున్నామన్నారు.ఫలాస నిర్మిస్తున్న కిడ్నీ రిసెర్చ్ సెంటర్,200 పడకల ఆస్పత్రికి అన్ని సదుపాయాలు ఉండాలన్నారు. పాలకొండ కుడా మరో కిడ్నీ సమస్యల పరిష్కారానికి రూ.265 కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.

విలేజ్ క్లినిక్ నుంచి క్యాన్సర్ను గుర్తించే చర్యలు చేపడతామన్నారు.విశాఖ,తిరుపతి,గుంటూరులో క్యాన్సర్ నివారణపై సెంటర్ ఆఫ్ ఎక్స్లెన్స్ పెట్టాలన్నారు. రాష్ట్రంలో ప్రతిఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని తమ ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.అందులో భాగంగానే దేశంలోనే ఎక్కడాలేని రీతిలో వైద్యఆరోగ్యంలో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చామన్నాం.ఈ నెలాఖరు నాటికి 104 సంచార వైద్యవాహనాలు మరో260 అందుబాటులోకి వస్తాయన్నారు.ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్లో 7,86,226 మందికి సేవలను అందించినట్లు అధికారులు సిఎం జగన్కు వెల్లడించారు. హైపర్టెన్షన్తో బాధపడుతున్న వారిని 1,78,387 మందిని గుర్తించామన్నారు.1,25,948 మంది మధుమేహంతో బాధపడుతున్న వారిని గుర్తించినట్లు వివరించారు.ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్టై సంబంధించిన పర్యవేక్షణ కోసం సమర్థయంత్రాంగం ఉండాలన్నారు. రాష్ట్ర, అసెంబ్లీ,జిల్లా స్థాయిలో ఈ అధికార యంత్రాంగానికి సంబంధించి అధికారులుండాలన్నారు. రాష్ట్ర,జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఉండాలన్నారు. ఆరోగ్యరంగంలో ఏలాంటి ఫిర్యాదైన 104 ద్వారా స్వీకరించాలన్నారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ కింద పూర్తి వివరాలు,అవగాహన ప్రజలకు అందించాలన్నారు. ఆరోగ్యశ్రీ నెట్వర్క్లు సంబంధించిన సమగ్ర సమాచారం ఎఎన్ఎం,ఆశా వర్కర్ల దగ్గర అందుబాటులో ఉండాలన్నారు. ఆరోగ్యశ్రీలో వైద్య చికిత్సలు మే 2019 ఆరోగ్యశ్రీ కింద వైద్యచికిత్స సంఖ్య 1059గా ఉండి. నవంబర్ 2020లో 2436కి వైద్యసేవలు పెంచారు. మే-జూన్ 2021లో 2446కు ఆరోగ్యశ్రీ చికిత్సలకు పెంచారు. వీటిల్లో 10 కోవిడ్ ప్రోసీజర్లు చేర్చారు.2022లో 3255కు పెంచుతూ సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు.తాజాగా 809 వైద్యసేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చారు.కొత్త ప్రోసీజరులతో కలిపి 3,255 ఆరోగ్యశ్రీ వైద్యసేవలు వెంటనే అందుబాటులోకి వస్తాయన్నారు.ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రుల ఆవరణలో అక్కడ అందే ఆరోగ్యశ్రీ వైద్య సేవల వివరాలను అందరికి కనిపించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

సహజ కాన్పులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, కాన్పులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. కాబట్టి ప్రభుత్వ వైద్యశాలలకు ఇది ఎంతగానో దోహదం అవుతుందని తెలిపారు.కొత్తగా 809 వైద్యచికిత్సలను ఆరోగ్యశ్రీలో చేర్చామన్నారు.ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా కార్యక్రమాలతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి ముంగిటికి వైద్యసేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ఆరోగ్యశ్రీ కింద ప్రతి నెలా రూ.270 కోట్లు వరకు వ్యయం చేస్తున్నామన్నారు.ఆరోగ్య ఆసరా కింద నెలకు కనీసంగా రూ.37కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు,ఆరోగ్యశ్రీ పరిధిలో ఆరోగ్యమిత్రలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. నెట్వర్క్ ఆస్పత్రుల్లో వారికికేటాయించిన శిబిరాల్లో కచ్చితంగాఉండి పథకం పరిధిలో నమోదులు సరిగ్గా చేయాలన్నారు. సేవల అందుతున్న తీరు పరిశీలన చేయాలన్నారు.ఆస్పత్రుల్లో జరిగే ఈ ఏ ప్రసవానికైనా తల్లికి రూ.5వేలు ఆరోగ్య ఆసరా కింద ఇస్తామన్నారు.సహజ ప్రసవమైనా,సిజెరియనైనా తల్లి సంరక్షణ కోసం ఈ మొత్తం ఇస్తామన్నారు.రక్తహీనత సమస్య ఉన్న యువతులు.బాలింతలకు బి-12 సబ్ లింగ్యువల్ ట్యాబ్లెట్లు ఇస్తామన్నారు.ఇక విలేజీ క్లినిక్లో 14రకాల డయాగ్నోస్టిక్ కిట్లను అందుబాటులోకి తీసుకుని వచ్చామని అధికారులు తెలిపారు.ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలుకోసం అందుబాటులో ఉన్న 607 సంచార వైద్యవాహనాలకు తోడుగా 234 వాహనాలను అందుబాటులోకి తెచ్చామన్నారు.910 మొత్తం సంచార వైద్యవాహనాలు కుటుంబ ఆరోగ్య వ్యవస్థకోసం అందుబాటులో ఉంటాయన్నారు.ఈ సమీక్షా సమావేశానికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్రెడ్డి, వైద్యఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టీ.కృష్ణబాబు, ఆరోగ్యకుటుంబ సంక్షేమశాఖ సంచాలకులు జె.నివాస్,ఏపీఎంఎస్ఐడీసీ అండ్ ఎండీ డి,మురళీధర్రెడ్డి, ఆరోగ్యశ్రీ సీఈవో ఎంఎన్ హరీంద్ర ప్రసాద్,ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్ వైద్య ఆరోగ్య శాఖ డ్రగ్స్కంట్రోల్ డైరెక్టర్ జనరల్ రవిశంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాకేష్ నేరస్థుడే

≫ దీని తరువాత జయరాం కేసును జూబ్లీహిల్స్ పోలీసులు విచారణ చేబట్టి అన్ని కోణాల్లో విచారించగా ఈ కేసులో మొదటి నిందితుడుగా కరుడు గట్టిన నేరగాడు రాకేష్ రెడ్డి వున్నట్లు తేలింది. అనంతరం అతన్ని అరెస్టు చేసి విచారించగా మరో 11 మంది పేర్లు కూడా వెలుగులోకి వచ్చాయి. వీరందరిని వరుసగా నెల రోజుల వ్యవధిలో అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఇదే సమయంలో ఈ కేసులో జ యరాం మేనకోడలు త్రిషా చౌదరి పాత్రపైనా ఆరోపణలు రావడంతో ఆమెను కూడా విచారించారు. అయితే ఆమె పాత్ర ఏమీలేదని తేలడంతో ఆమెను కేవలం సాక్షిగానే పరిగణించారు. కాగా ఈ కేసులో నిందితుల్లో జయరాం మినహా మిగతానిందితులు కొన్నినెలల తరువాత బెయిలుపై విడుదలయ్యారు. జయరాం మాత్రం అప్ప టి నుంచి జైల్లోనే వున్నాడు. ఇదే సమయంలో ఈ కేసులో అప్పటి ఇబ్రహీంపట్నం ఎసిపి మల్లారెడ్డి, రాయదుర్గం ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, నల్లకుంట ఇన్స్పెక్టర్ రాంబాబులపైనా అభియోగాలు వచ్చాయి. జయరాంను హత్య చేసిన తరువాత శవాన్ని రాకేష్ రెడ్డి కారులో వుంచుకుని నేరుగా నల్లకుంట పోలీసు స్టేషన్కు వెళ్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్తో మంతనాలు జరిపినట్లు తేలింది. ఇదే సమయంలో జయరాం శవాన్ని ఏం చేయాలనే దానిపై రాకేష్ రెడ్డి ఎసిపి మల్లారెడ్డి, రాయదుర్గం ఇన్స్పెక్టర్ రాం బాబులతో మంతనాలు సాగించినట్లు విచారణలో తేలింది. దీంతో ఈ ముగ్గురు పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేశారు. ఈ కేసులో వారిపై శాఖాపరమైన వి చారణకు ఆదేశించారు. ఇదే సమయంలో ఈ కేసులో రాకేష్ రెడ్డి సహా నిందితులందరికి కఠిన శిక్షలు పడేలా చేసేందుకు జూబ్లీహిల్స్ పోలీసులు పగడ్బందీగా కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసులో వాదించేందుకుగానూ ముగ్గురు పబ్లిక్ ప్రాసిక్యూటర్లను రంగంలో దించారు. మరోవైపు ఈ కేసులో తనకు బెయిలు మంజూరు చేయాలని జయరాం సుప్రీం కోర్టునుఆశ్రయించాడు. ఇందులో ప్రతివాదులుగా అప్పటి పశ్చిమ మండల డిసిపి ఏ.ఆర్ శ్రీనివాస్ సహా పలువురు పోలీసులను అతను చేర్చాడు. ఈ కేసుకు సంబంధించి నాంపల్లి క్రిమినల్ కోర్టు సోమవారం సాయంత్రం తీర్పును వెలువరించింది. ఈ కేసులో రాకేష్ రెడ్డిని దోషిగా నిర్ధారించింది. ఇతనికి ఈ నెల తొమ్మిదవ తేదీన శిక్ష ఖరారు చేస్తామని కోర్టు ప్రకటించింది. ఇదే సమయంలో ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొన్న ముగ్గురు పోలీసు అధికారులను నిర్దోషులుగా కోర్టు ప్రకటించింది. దీంతో పాటు 11 మంది నిందితులపై మోపిన అభియోగాలకు రుజువు లేనందున వారిని కూడా నిర్దోషులుగా ప్రకటించింది. ఇదిలా వుండగా జయరాం హత్య కేసులో తీర్పు కాపీ ఇంకా తమకు అందలేదని, ఇది అందిన తరువాత దీనిపై హైకోర్టులో అప్పీలు చేస్తామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. ఈ కేసులో రాకేష్ రెడ్డి అసలు హంతకుడని, ఇదే సమయంలో మిగతా 11 మంది కూడా దోషులేనని ఆయన తెలిపారు. నాంపల్లి కోర్టు తీర్పుపై హైకోర్టులో అప్పీలు చేస్తామని ఆయన తెలిపారు.

# పోలింగ్

≫ భవనంలో నామినేషన్లు పరిశీలన జరుగుతుందని రిటర్నింగ్ అధికారి సుబ్బారెడ్డి పేర్కొన్నారు.ఈ నెల 16వ తేది మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణ గడువు ఉంటుందన్నారు.ఆ గడువులోగా ఎవరైనా అభ్యర్థులు వారి నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చునన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈ నెల23వ తేది 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు.పోలింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు జరుగుతుందని సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:06/03/23

DAY - SINGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 628841
2nd Prize Rs.7000/- 65094
3rd Prize Rs.3500/-
12448 34806 36061 45749 48256
57064 66170 66920 70229 73067
4th Prize Rs.200/-
0693 1263 2136 3812 4032 5177 5676
6302 7318 7364
5th Prize Rs.100/-
2203 2989 3769 4317 4723 5939 6267
6620 7055 8410
6th Prize Rs.50/-
0253 1369 3143 4660 6412 7988 9043
0265 1596 3218 4705 6503 8073 9199
0412 1650 3246 4706 6515 8086 9344
0422 1845 3328 4789 6656 8155 9362
0592 1994 3443 4801 6661 8174 9527
0686 2054 3742 4854 6741 8191 9563
0697 2238 3923 4898 6758 8219 9569
0710 2383 3980 5046 6876 8252 9625
0716 2468 4077 5298 6936 8272 9633
0763 2620 4187 5373 7029 8667 9670
0797 2677 4293 5477 7482 8673
0894 2821 4344 5711 7610 8771
0897 2918 4542 5758 7775 8789
1019 3055 4556 6238 7866 8790
1199 3084 4621 6320 7959 8969

DAY - KUIL SERIES Dr No:177
1st Prize Rs.100000/- 782965
2nd Prize Rs.7000/- 23973
3rd Prize Rs.3500/-
08197 38405 41215 53451 62249
66995 81856 89950 90014 91465
4th Prize Rs.200/-
1141 1928 2246 4103 5099 5565 5604
5846 6360 8600
5th Prize Rs.100/-
1078 1600 3090 3852 4575 4750 6081
6587 8652 9511
6th Prize Rs.50/-
0030 1716 3754 5130 6321 8159 9252
0085 1751 3770 5150 6378 8165 9313
0110 2042 4000 5302 6387 8184 9507
0241 2068 4151 5453 6727 8309 9568
0325 2081 4339 5515 6820 8327 9601
0603 2214 4519 5558 6884 8554 9648
0698 2489 4572 5590 6897 8564 9812
0701 2670 4654 5625 7180 8587 9898
0782 2882 4830 5677 7216 8611 9932
0966 2961 4867 5790 7429 8669 9988
1037 2992 4873 5804 7508 8778
1406 3195 4894 5844 7731 8837
1522 3512 5003 6093 7734 8922
1593 3596 5058 6107 7803 9036
1662 3702 5090 6113 8118 9129

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:06/03/23

DAY - ROSA SERIES Dr No:177
1st Prize Rs.100000/- 194357
2nd Prize Rs.7000/- 59556
3rd Prize Rs.3500/-
01659 17485 25547 29026 41457
64222 64455 71482 75009 92643
4th Prize Rs.200/-
0935 1395 1785 2069 2456 3541 4738
4895 6029 8378
5th Prize Rs.100/-
0177 1931 2872 2895 3354 5684 7432
7966 8923 8971
6th Prize Rs.50/-
0115 1196 2672 4462 5658 7213 8682
0130 1253 2713 4538 5732 7649 8726
0182 1266 2747 4568 5886 7656 9174
0433 1608 2966 4624 5913 7726 9195
0463 1795 2997 4808 6075 7734 9452
0668 1821 3059 4914 6115 8323 9603
0688 1867 3120 4954 6194 8403 9913
0843 1879 3357 4984 6214 8425 9971
0881 1883 3563 4996 6261 8435 9982
0894 2070 3695 5061 6387 8539 9991
0975 2124 3714 5254 6568 8569
0984 2155 3926 5273 6795 8575
1039 2235 3927 5450 7045 8581
1084 2309 4031 5520 7123 8620
1150 2484 4070 5591 7132 8681

DAY - DEAR SERIES Dr No:177
1st Prize Rs.100000/- 236389
2nd Prize Rs.7000/- 68581
3rd Prize Rs.3500/-
07621 10790 10860 15887 20409
50130 60075 79185 84219 97082
4th Prize Rs.200/-
0192 4100 4300 5191 6922 7109 7414
8072 9699 9735
5th Prize Rs.100/-
0762 1511 3755 3849 3851 4434 6732
8108 8708 9737
6th Prize Rs.50/-
0041 1741 3435 4478 5950 7070 8767
0536 1811 3544 4562 6009 7119 8797
0609 1831 3587 4594 6053 7360 9011
0671 1929 3594 4595 6078 7378 9149
0681 2049 3642 4903 6082 7568 9325
0685 2105 3812 4925 6243 7661 9754
0748 2242 3942 4929 6511 7681 9829
0992 2413 4004 5000 6521 7748 9944
1025 2497 4108 5070 6607 7898 9982
1116 2712 4186 5075 6664 8003 9990
1279 2774 4299 5221 6811 8161
1299 2830 4355 5400 6876 8324
1339 2893 4372 5478 7016 8391
1355 2969 4396 5538 7040 8541
1389 3016 4467 5668 7047 8572

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:06/03/23

DAY - THANGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 425438
2nd Prize Rs.7000/- 65714
3rd Prize Rs.3500/-
02761 07253 08316 08609 54010
54299 54519 81360 84695 91316
4th Prize Rs.200/-
1172 1631 1676 3822 4645 5835 6249
8066 8459 9867
5th Prize Rs.100/-
1016 1967 1986 3110 3138 3358 4059
4642 4985 8423
6th Prize Rs.50/-
0068 1759 3736 5452 7059 7970 9071
0114 1909 3783 5641 7096 8013 9205
0527 1955 3900 5664 7135 8034 9434
0714 1989 4115 5899 7249 8077 9599
0844 2261 4415 6082 7361 8111 9672
0882 2337 4535 6142 7602 8262 9766
0903 2380 4557 6195 7658 8381 9808
1047 2431 4710 6373 7717 8481 9946
1075 2599 4749 6463 7739 8507 9956
1167 2603 5018 6501 7753 8532 9963
1182 2688 5122 6628 7799 8543
1203 2737 5207 6660 7826 8790
1275 2780 5296 6696 7831 8793
1672 3128 5343 6939 7832 8837
1681 3661 5424 7050 7915 8902

DAY - VAIRAM SERIES Dr No:36
1st Prize Rs.50000/- 521372
2nd Prize Rs.7000/- 52104
3rd Prize Rs.3500/-
15229 18080 21580 24721 27536
33845 35385 56915 77090 90710
4th Prize Rs.200/-
0845 1646 2208 2351 2548 2907 4507
6648 9157 9960
5th Prize Rs.100/-
0326 3269 5269 5699 6854 6863 7511
8184 8396 9901
6th Prize Rs.50/-
0083 1156 2696 4391 6118 7518 9258
0312 1194 2710 4399 6136 7650 9316
0454 1450 2734 4662 6230 7771 9365
0533 1537 2974 4699 6241 7938 9412
0551 1648 3051 4800 6314 8002 9590
0593 1716 3426 4944 6325 8015 9658
0645 1904 3588 5059 6486 8292 9786
0662 1945 3616 5144 6530 8339 9814
0790 1971 3855 5191 6554 8596 9900
0801 2080 3950 5367 6663 8614 9969
0818 2315 3954 5539 7070 8636
0819 2359 4002 5689 7134 8661
0823 2448 4010 5811 7260 9035
0895 2451 4028 6007 7339 9071
1036 2690 4322 6095 7440 9155

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:06/03/23

DAY - NALLANERAM SERIES Dr No:177
1st Prize Rs.50000/- 419868
2nd Prize Rs.7000/- 55431
3rd Prize Rs.3500/-
12857 23368 24963 48605 50630
63184 68981 72534 80006 92616
4th Prize Rs.200/-
0815 1123 1459 2138 2352 2578 3746
4150 7189 9879
5th Prize Rs.100/-
0215 1564 2015 4524 4806 5057 6842
7615 7741 9896
6th Prize Rs.50/-
0364 2178 3763 4857 6403 7900 9154
0377 2300 3826 5072 6482 7971 9175
0432 2423 3886 5205 6566 8024 9219
0564 2475 3900 5452 6569 8030 9321
0568 2507 4004 5530 6664 8074 9486
0715 2550 4024 5536 6675 8098 9496
1131 2631 4166 5748 6772 8213 9497
1155 2676 4207 5756 6996 8374 9860
1496 2795 4260 5951 7028 8412 9915
1533 2972 4280 5957 7047 8616 9934
1607 3327 4345 6065 7291 8772
1766 3506 4439 6211 7410 8807
1856 3531 4555 6285 7766 8845
1912 3628 4777 6289 7839 8931
2089 3713 4840 6299 7878 9101

DAY - MANI SERIES Dr No:36
1st Prize Rs.50000/- 135890
2nd Prize Rs.7000/- 52682
3rd Prize Rs.3500/-
18080 20548 29523 67923 71513
80657 81994 83399 90320 92132
4th Prize Rs.200/-
0248 1234 1449 2688 4549 5209 5573
5773 6405 9577
5th Prize Rs.100/-
0807 1033 1488 4172 4614 4709 4846
6017 6328 8842
6th Prize Rs.50/-
0000 0857 1900 3767 4787 6557 8271
0023 0862 1954 3820 4799 6708 8423
0073 0987 2013 3843 4804 6756 9055
0235 0992 2273 3868 5015 6813 9143
0309 1020 2349 4044 5092 6976 9424
0417 1094 2434 4110 5171 6980 9443
0418 1198 2765 4131 5482 7203 9469
0572 1203 2797 4311 5515 7281 9534
0621 1305 2851 4404 5738 7421 9701
0622 1436 2990 4453 5987 7516 9748
0648 1480 3101 4460 6064 7748
0655 1581 3273 4466 6137 7815
0708 1599 3279 4469 6176 8126
0796 1696 3368 4619 6228 8160
0856 1759 3538 4708 6277 8224

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:06/03/23

DAY - KUMARAN SERIES Dr No:177
1st Prize Rs.50000/- 364319
2nd Prize Rs.7000/- 54153
3rd Prize Rs.3500/-
00842 02311 17252 21869 54102
56277 66491 73243 87216 99613
4th Prize Rs.200/-
0153 0935 3133 3898 4020 5572 6537
7008 7241 9474
5th Prize Rs.100/-
0799 1862 3649 4044 4149 4635 5478
7691 9643 9660
6th Prize Rs.50/-
0081 1406 2917 4366 5944 6845 9000
0103 1614 2948 4382 5998 6918 9029
0116 1890 3112 4412 6058 6973 9073
0148 1921 3191 4463 6107 7149 9123
0231 1953 3192 4755 6169 8038 9534
0348 2028 3195 4989 6173 8042 9655
0415 2232 3196 5112 6227 8077 9688
0468 2389 3249 5260 6309 8164 9698
0811 2400 3452 5266 6313 8200 9951
0928 2484 3609 5335 6317 8214 9955
0942 2501 3780 5506 6328 8241
1077 2546 3999 5512 6361 8332
1180 2593 4217 5628 6435 8417
1359 2716 4285 5778 6797 8722
1383 2771 4359 5853 6837 8817

DAY - VISHNU SERIES Dr No:177
1st Prize Rs.50000/- 754889
2nd Prize Rs.7000/- 42406
3rd Prize Rs.3500/-
00706 06713 15459 30470 40686
46148 73425 88441 89382 94486
4th Prize Rs.200/-
0303 0531 5266 5406 6163 6472 6671
6866 8694 9582
5th Prize Rs.100/-
0313 0664 1164 2287 4466 5995 7054
7391 9880 9980
6th Prize Rs.50/-
0168 1523 3624 4815 6309 7404 9062
0217 1636 3665 4872 6538 7555 9145
0309 1707 3697 5006 6543 7840 9194
0401 1831 3733 5084 6613 7905 9371
0462 1988 3783 5131 6753 7931 9568
0522 1996 3821 5155 6934 8060 9601
0602 2270 3836 5383 6936 8331 9687
0751 2449 3961 5403 7220 8387 9712
0834 2607 3997 5408 7242 8401 9946
1019 2717 4044 5521 7253 8643 9951
1203 2807 4085 5523 7275 8784
1241 2865 4233 5641 7287 8790
1290 3146 4503 5701 7319 8823
1335 3445 4580 5832 7377 8987
1471 3611 4746 5996 7400 9001

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:06/03/23

DAY - SWARNALAXMI SERIES Dr No:177
1st Prize Rs.50000/- 468245
2nd Prize Rs.7000/- 79812
3rd Prize Rs.3500/-
13206 13976 24312 35506 46819
57442 68702 79132 81513 92631
4th Prize Rs.200/-
0369 1562 1567 4022 4689 4988 7900
8576 8684 9880
5th Prize Rs.100/-
0373 1636 1774 3188 4905 5366 5957
6193 6834 8433
6th Prize Rs.50/-
0047 2191 4231 5399 6479 8223 9645
0130 2237 4297 5410 6484 8269 9652
0160 2249 4311 5533 6502 8337 9669
0245 2284 4485 5827 6684 8353 9739
0368 2394 4726 6051 6697 8409 9842
0852 2581 4737 6069 6931 8639 9849
0868 2601 4928 6071 6939 8647 9856
0947 2648 4952 6081 6982 8821 9863
1018 3195 5023 6164 7123 8846 9893
1377 3384 5087 6169 7311 8859 9907
1381 3422 5208 6208 7371 8945
1441 3619 5231 6330 7452 9092
1478 3671 5285 6336 7646 9136
1664 3770 5307 6341 7705 9251
2117 4146 5312 6380 8112 9473

DAY - LION SERIES Dr No:36
1st Prize Rs.50000/- 745880
2nd Prize Rs.7000/- 67148
3rd Prize Rs.3500/-
12263 12767 23577 34504 45783
56353 67413 78571 89773 91394
4th Prize Rs.200/-
0019 0139 2320 2885 3302 4522 4630
4973 7766 8298
5th Prize Rs.100/-
0841 1569 1858 2001 2468 3204 5623
6431 6897 9260
6th Prize Rs.50/-
0056 2337 3472 5072 6691 7882 9256
0089 2419 3639 5305 6833 7984 9304
0530 2650 3906 5428 6889 8023 9379
0692 2785 4201 5514 6959 8049 9441
0817 2791 4370 5570 6965 8159 9512
0825 2902 4416 5577 7070 8281 9514
1259 2923 4653 5826 7191 8315 9582
1283 2930 4698 6037 7222 8365 9691
1335 2977 4769 6178 7355 8371 9717
1345 3247 4782 6397 7416 8490 9893
1353 3274 4797 6478 7602 8572
1588 3276 4851 6534 7611 8776
2015 3297 4873 6546 7626 9051
2134 3359 4922 6606 7639 9098
2255 3425 4992 6636 7671 9246

# లింక్‌కు ఓకే!

≫ చేశారు. సాంకేతిక అంశాలను పరిశీలించి ఇచ్చంపల్లికి అటూ ఇటుగా ఆనకట్ట నిర్మిస్తామని చెప్పారు. తమ వాటాకు ఇబ్బంది ఉండరాదని ఎపి పేర్కొన్నట్లు చెప్పారు. ఎపి,తెలంగాణ కేటాయింపులు కాకుండా మిగిలిన జలాలనే తరలిస్తామని వెల్లడించారు. దీనిపై ఛత్తీస్‌గఢ్ ఆమోదం తీసుకున్న తర్వాతే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. తమకు వాటా పెంచాలని తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాలు కోరాయని తెలిపారు. 90:10 నిష్పత్తిలో నిధుల ఖర్చు జరిగిందన్నారు. అన్ని రాష్ట్రాలు ఒప్పించే ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. రెండు,మూడు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని భావిస్తున్నట్లు అభిప్రాయపడ్డారు. చత్తీస్‌గఢ్‌లో విడిగా చర్చలు జరుపుతామన్న ఆయన... వాళ్ల మిగులు నీటి వినియోగం, పరిహారం అంశాలపై చర్చిస్తామని వివరించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, కేంద్ర మంత్రి స్థాయిలో చత్తీస్‌గఢ్‌తో చర్చ జరుగుతోందని, ఆరు నెలల్లో గోదావరి-కావేరి లింక్‌పై రాష్ట్రాలు ఏకాభిప్రాయం సాధిస్తామని తెలిపారు. జాతీయ నదుల అనుసంధాన సంస్థ-నీరా త్వరలో ఏర్పాటవుతుందని పేర్కొన్నారు. నదుల అనుసంధానంపై అన్ని రాష్ట్రాలు సానుకూలంగా స్పందించాయని తెలిపారు. గోదావరి-కావేరీ అనుసంధానంలో మొదటి దశలో 141 టిఎంసీల నీటిని తరలించాలని ప్రతిపాదన ఉందన్నారు. 43వేల కోట్లు వ్యయం అవుతుందని అంచనా ఉందని, గోదావరిలో మిగులు జలాలు లేవని కేంద్ర జల సంఘం ఇప్పటికే తేల్చిందని,కానీ వరదల సమయంలో వేల టిఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని పేర్కొన్నారు.

ఇక ఎక్కువ భూమి పోతున్నందున గోదావరి-కావేరీ అనుసంధాన ప్రక్రియలో తరలించే నీటిలో సగం తెలంగాణకు ఇవ్వాలని కోరారని తెలిపారు. ఈ విజ్ఞప్తిని పరిశీలిస్తామని చెప్పారు. పోలవరం కాల్వలను ఉపయోగించుకోవాలని ఎపి ప్రతిపాదించిందని తెలిపారు. ఎన్‌డబ్ల్యూడిఏ సంస్థ ఛైర్మన్ భోపాల్ సింగ్ మాట్లాడుతూ... నదుల అనుసంధానంపై మంచి చర్చ జరిగిందని తెలిపారు. ఆయా రాష్ట్రాలు తమ అభిప్రాయాలు తెలిపాయని, ఏకాభిప్రాయంపై కసరత్తు కొనసాగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఈఎన్సీ మురళీధర్ మాట్లాడుతూ...చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగాయని తెలి పారు. రాష్ట్రాల అభ్యంతరాలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని ఆనకట్ట నిర్మించే ప్రాంతాన్ని ఖరారు చేస్తామన్నారు. అందరి అవసరాల కోసం సమ్మక్క ఆనకట్టను వినియోగించుకుంటే బాగుండేదని పేర్కొన్నారు.

# పిల్లి పిల్లలు కాదు.. పులి పిల్లలే!

≫ విషయం తెలుసుకున్న అటవిశాఖ అధికారులు అక్కడికి చేరుకొని పశు వైద్యుల పర్యవేక్షణలో ఆపిల్లల ఆరోగ్య పరిస్థితిని పరీక్షించి ఆరోగ్యంగా ఉండడంతో వెంటనే వాటిని తల్లి కోసం లభ్యమైన ప్రాంతంలో వదిలి కొంత సేపు వేచి చూచారు. అయితే ఎండ తీవ్రత పెరుగుతుండడంతో వాటి ఆరోగ్యాన్ని దష్టిలో పెట్టుకొని చల్లని ప్రదేశంలో ఉంచేందుకు వైద్యశాలకు తరలించినట్లుగా శ్రీశైలం ఆర్ఆర్ఓ మోయాద్ హాయాద్ తెలిపారు. అవి ఆదివారం రాత్రి ప్రాంతానికి వచ్చి వుంటాయని ఇక్కడ కుక్కల అరుపులకు, జనాల శబ్దాలకు విని తల్లి పిల్లలు వేరు అయ్యాయన్నారు. వీలు అయినంత తొందరలో తల్లి వద్దకు పిల్లలను చేరుస్తామన్నారు.ఇంతకు తల్లి ఏమైందనే, ఎక్కడ ఆనారోగ్యంతో ఉందా మరి ఏదైనా జరిగిందా అనే చర్చలు జోరుగా సాగుతున్నాయి. నెలలోపు ఉన్న తన కూనలను వదిలి పులి ఉండలేదని కొన్ని గంటలు గడిచినా అది రాకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుఉతున్నాయి. పులి పిల్లల కోసం ఎప్పుడు వస్తుందో వస్తే మా పరిస్థితి ఎలా ఉంటుందని అత్యంత సమీప గ్రామాలైన చిన్నగుమ్మడాపురం, ముసలిమడుగు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తు అప్పుడు పరిస్థితి ఎలా ఉంటుందోనని పులి పిల్లలను చూచిన స్థానికులు బిక్కుబిక్కుమంటు గడుపుతున్నారు. వన్య ప్రాణులను సంరక్షించాల్సిన అటవిశాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని ఆత్మకూరు సి.ఐ.సుబ్రమణ్యం పరిశీలించారు.

# లోకేష్ పాదయాత్ర

≫నియోజకవర్గ ప్రజల మనస్సులు దోచుకున్న విషయం అందరికి తెలిసిందే, అదేవిధంగా మహిళలు సైతం డ్వాక్రా రుణాలతో ఉపాధిహామీ కల్పించడంలో నల్లారి ఫ్యామిలీ ముందు ఉంది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. పీలేరు నియోజకవర్గంలో రూ.లక్షల కోట్లు వెచ్చించి అభివద్ధి కార్యక్రమాలను నల్లారి కుటుంబం ప్రారంభించడంతో ప్రజలు సైతం నల్లారి కుటుంబానికి విధేయులుగా ఉంటున్నారు. ఏది ఏమైనప్పటికి రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా పీలేరు నియోజకవర్గంలో అధికార పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీటీసీలు, మాజీ సర్పంచిలు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌లతో పాటు అత్యధికంగా టిడిపి తీర్థం పుచ్చుకోవడం శుభసూచకం అని, ఇప్పటికే వైఎస్సార్సీ నాయకులకు పీలేరు నియోజకవర్గంలో ఓటమి భయం పుట్టుకుందని టిడిపి పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి తెలియజేశారు.

జిల్లాలోనే మొట్టమొదటిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపికి వలసలు వస్తుండటంతో పీలేరు నియోజకవర్గంలో టిడిపి జెండా రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయం అని పలువురు జోష్యం తెలిపారు.

## వారం - వర్జ్యం

**7-3-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాభాద్ర
పూర్ణిమ సా.05-40; పుబ్బ రా.02-06
వర్జ్యం ఉ.08-39 ల 10-23
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. సన్మాన యోగం.ఆరోగ్యం బాగుంటుంది.

**వృషభం:** విద్యార్థులకు విజయం. సంతానాభివృద్ధి సంతృప్తికరం.

**మిథునం:** శుభ కార్యాలకు అనుకూలం. ప్రయత్నాలు ఫలిస్తాయి. ధన లాభం.

**కర్కాటకం:** వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్యంగా ఉంటుంది.

**సింహం:** ప్రయాణం లాభిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కన్య:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**తుల:** ధన ప్రాప్తి సూచనలున్నాయి. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**వృశ్చికం:** శుభ కార్యాలకు అనుకూలం. మిత్రులతో ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనుస్సు:** రుణాలు తీరుస్తారు. మానసిక ప్రశాంతత చేకూరుతుంది.

**మకరం:** ఆచి తూచి మాట్లాడటం మంచిది. సహనంతో వ్యవహరించండి.

**కుంభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**మీనం:** ప్రయాణం లాభిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నకిలీ నేతి దీపాల అమ్మకాలపై మళ్లీ నిఘా!

## భక్తుల మనోభావాలు దెబ్బతీయవద్దు!


శ్రీకాళహస్తీశ్వరాలయం సమీపంలో నేతిదీపాల విక్రయాల దృశ్యం

**శ్రీకాళహస్తి,మార్చి 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో దేశ విదేశాల నుంచి వస్తున్న భక్తుల మనోభావాలను ఆలయ పరిసరాల్లోని కొందరు వ్యాపారులు దెబ్బతీస్తున్నారు. ఈ నేపథ్యంలో మళ్లీ శ్రీకాళహస్తి అర్బన్ సిఐ అంజూ యాదవ్ నిఘా వేసారు. మూడు రోజులుగా పరిసరాల్లో నకిలి నేతీ దీపాలు విక్రయించరాదని నిబంధనలు విధించారు. అతిక్రమిస్తున్న వ్యాపారులపై నిఘా పెట్టారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి రోజుకు కనీసం 20వేల మంది వస్తున్నారు. బిక్షాలగాలిగోపురం, శివయ్య గోపురాల ద్వారా ప్రతి రోజూ కనీసం ఈ మార్గం గుండా 15వేలమంది ప్రవేశిస్తున్నారు. బిక్షాల గాలిగోపురం, శివయ్య గోపురం, మోక్షగోపురం నుంచి ప్రవేశించే భక్తులకు వ్యాపారులు దీపాలను అంటకట్టడం ఆనవాయితిగా మారింది,

**భక్తుల నిలువుదోపిడి:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి భావంతో వచ్చే భక్తులకు నకిలి నేతి దీపాలను అంటకట్టి దోచుకుంటున్నారు. పది రూపాయల విలువ లేని నకిలి (నూనె) దీపాలను భక్తులకు అంటకట్టి రూ.300 నుంచి 500లు వసూలు చేసుకుంటున్నారు.గత ఏడాది ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఈ దోపిడిపై దృష్టిపెట్టారు. దీపాల వెలిగింపును నిషేధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే అక్రమ వ్యాపారాలతో భక్తులను దోచుకుంటున్న వ్యాపారులు సుమారు రెండు నెలల పాటు గిలగిలలాడారు. వ్యాపారులు అందరూ కలసికట్టుగా వెళ్లి భోళాశంకరుడు, కోరిన వారికి కోరకనే వరాలిచ్చే శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి వద్దకు వెళ్లి మొరబెట్టుకున్నారు.ఆయన ధర్మకర్తల మండలి చైర్మెన్‌ను బుజ్జగించి చివరకు 'స్వచ్ఛమైన నేతి దీపాలను రూ.100లకుమాత్రమే విక్రయించేటట్లు' అవకాశం కల్పించారు. ఈ మేరకు నా రూటే సపరేటు అన్నట్లు విధులు నిర్వహిస్తున్న సిఐ అంజూ యాదవ్‌కు ఒప్పించారు. సమాచారం అందించారు. ఇక నియోజకవర్గ శాసనసభ్యుడు ఆదేశించిన తరువాత ఇష్టం ఉన్నా లేకున్నా ధర్మకర్తల మండలి,అధికారులు సర్దుకున్నారు.

**నెల రోజుల తరువాత . . . కార్తీక మాసంలో . . .**
శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వరంతో స్వచ్ఛమైన నేతి దీపాలను అమ్ముకొనుటకు అవకాశం కల్పిస్తే సరిగ్గా ఒక్క నెల మాత్రం వ్యాపారులు బ్రాండెడ్ నేతి దీపాలను విక్రయించారు. మళ్లీ మొదలెట్టారు. మాకు గిట్టు బాటు కాదని తరువాత ధరను రూ.150లకు పెంచుకొనుటకు ధర్మకర్తల మండలిని ఒప్పించారు. అయితేవెంటనే కార్తీక మాసం వచ్చింది. ఇక వ్యాపారులు ఎవరికి వారే అన్నట్లు మారారు. ఎంఎల్‌ఏ వరం ముసుగు కప్పుకున్న వారు వెంటనే మళ్లీ ఆరు రూపాలయల నేతి (నూనె) బాటిల్‌తో పూజా సామగ్రి అందిస్తూ తమ పబ్బం గడుపుకున్నారు. కార్తీక మాసం కాబట్టి వ్యాపారుల జోలికి పోలేదు.అయితే మళ్లీ కొందరు వ్యాపారులు రెచ్చిపోయి అక్రమ వ్యాపారాలకు తెరతీసారు. ఈ దోపిడి మళ్లీ చర్చనీయాంశంగా మారింది. దాంతో పోలీసు అధికారులు దృష్టి పెట్టారు. రెండు రోజులుగా బిక్షాల గాలిగోపురం నుంచి ఉన్న దుకాణాలను తొలగించారు.నేతి బీరకాయలో నెయ్యి ఎంత అన్నట్లు నేతి దీపాల్లో నెయ్యి ఎంత? అన్నట్లు మారింది.

స్వచ్ఛమైన నేతిని మాత్రమే వాడాలనే ధర్మకర్తల మండలి ఆదేశాలను అమలు చేయాల్సిన వ్యాపారులు బేఖాతరు చేయటంతో పరిస్థితి గందరగోళంగా మారింది.ఇక తేరువీధిలో ఓ వ్యాపారి నకిలి నెయ్యి (నూనె) పేరుతో సాగిస్తున్న వ్యాపారంపై దృష్టి సారించలేకపోయారు. ఆతని చర్యలతో దేవాలయం పరిసరాల్లో రూ.6లు విలువ చేసే ఓ ఆయిల్‌ను అందించటంతో ధర్మకర్తల మండలి నిర్ణయం నీరు గారింది. ఆ వ్యాపారిపై చర్యలు తీసుకోవటంలో దేవస్థానం ఎందుకు స్పందించలేకపోయిందనేది ముక్కంశునికే ఎరుక. అయితే ఏదీ ఏమైతే నేమి ప్రస్తుతం మళ్లీ నకిలి నేతి దీపాలపై దృష్టి సారించిన సిఐ అంజూయాదవ్‌ను జనం ప్రశంసిస్తున్నారు.



## వేడుకగా నాల్గవరోజు మలయప్ప జలవిహారం

**తిరుమల,మార్చి 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలకొండపై కోనేటిరాయుడికి వేడుకగా జరుగుతున్న సాలకట్ల తెప్పోత్సవాల్లో నాల్గవ రోజు సోమవారం రాత్రి శ్రీదేవిభూదేవి సమేతుడై శ్రీమలయప్పస్వామివారు తెప్పపై విహరించి భక్తులను కటాక్షించారు. సాలకట్ల తెప్పోత్సవాలు ఐదురోజులు జరుగుతాయి. మూడవరోజు నుంచి చివరి రోజు వరకు మలయప్పస్వామి ఉత్సవ మూర్తులు తెప్పపై విహరిస్తారు. సోమవారం సాయంత్రం ఆలయం లోపల నుంచి వెలుపలకు తీసుకువచ్చిన మలయప్ప ఉభయదేవేరులను భక్తితో వాహనసేవకులు తమ భుజాలపై మోసుకుని ఆలయ మాఢవీధుల్లో విహరిస్తూ పుష్కరిణి వద్దకు తీసుకువచ్చారు. ఇక్కడ స్వామివారిని తెప్పపై వేంచేపు చేసిన అర్చకులు కర్పూర హారతులిచ్చి ముందుకు కదిలించారు. భక్తుల గోవింద నామ స్మరణల మధ్య దేవదేవుడు అధిరోహించిన తెప్ప పుష్కరిణిలో ప్రదక్షిణలు చేసిన తరువాత స్వామి వారిని ఆలయానికిచేర్చారు. ఈ తెప్పోత్సవంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఎస్ఇ 2 జగదీశ్వరరెడ్డి, పాల్గొన్నారు.

# మౌనిక రాజకీయాల్లోకి రావాలనుకుంటే మద్దతిస్తా!

### 12 యేళ్లుగా తనకు పరిచయం

### త్వరలోనే 'వాట్ ద ఫిష్' చిత్రం షూటింగ్

### తిరుమలలో నూతన దంపతులు మనోజ్, మౌనిక



**తిరుమల,మార్చి 6ప్రభాతవార్తప్రతినిధి:**మౌనిక రాజకీయాల్లోకి రావాలనుకుంటే తన సహకారం, ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని సినీ నటుడు మంచు మనోజ్ వెల్లడించారు. ఇద్దరి అభిప్రాయాలు ఒక్కటేనన్నారు. 12ఏళ్ళుగా మౌనికతో తనకు పరిచయం ఉందని, నాలుగేళ్లుగా ఇద్దరం చాలా బాధలు పడ్డామని, ఎన్నో వ్యతిరేకతలు ఎదుర్కొన్నామని అన్నారు. తాము గట్టిగా నిలబడి నాలుగేళ్ళుగా అందరి దీవెనల కోసం ఎదురుచూశా మని, శివుడి ఆశీస్సులతో ఇద్దరం ఒక్కటయ్యామని తెలిపారు. కలసి వచ్చే కాలం వస్తే నడిచివచ్చే కొడుకు వస్తాడంటారు అనేది శివుడి ఆజ్ఞతోనే జరిగిందని మనోజ్ ఉద్వేగంతో తెలిపారు. జీవితంలో ఏది ఓడిపోయినా ప్రేమ ఓడిపోకూడదని, తమ ప్రేమ గెలిచిందని అన్నారు.తన తల్లిదండ్రుల ఆశీస్సులు, తన అక్క సపోర్టు,ఆశీర్వాదం, పైనుంచి మౌనిక తల్లిదండ్రుల ఆశీస్సులు ఉన్నంతవరకు తమకు ఏమీ కాదని చెప్పారు. త్వరలోనే తన చిత్రం 'వాట్ ద ఫిష్' షూటింగ్ ప్రారంభమవుతుందని మనోజ్ అభిమానులకు శుభవార్త తెలిపారు. ఎక్కడైతే ఆగిపోయిందో అక్కడ నుంచే మొదలు పెడుతున్నానని, తనకు ప్రజలకు సేవ చేయాలని ఉందని, అయితే రాజకీయాల్లోకి రానని స్పష్టం చేశారు.

ఇటీవల మంచుమనోజ్, భూమా మౌనికరెడ్డి వివాహ బంధంతో ఒక్కటయ్యారు. సోమవారం ఉదయం మనోజ్ నూతన దంపతులు, మంచు లక్ష్మి దంపతులు తిరుమలకు చేరుకున్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జాతీయ మైనార్టీ కమిషన్ సలహాదారుల మండలి సభ్యుడిగా అర్షద్ అయున్‌ఖాన్

**విజయవాడ,మార్చి 6,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ మైనార్టీ కమిషన్ సలహదారుల మండలి సభ్యుడిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఎం. అర్షద్ అయున్‌ఖాన్‌ను నియమితులయ్యారు. ఆ మేరకు కేంద్రమైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి షరిక్ సయిూద్ ఉత్తర్వులు జారీ చేసారు.కేంద్ర మైనార్టీ సంక్షేమశాఖ జాతీయ మైనార్టీ కమిషన్ అన్ని రాష్ట్రాలకు సలహదారులను ఎంపిక చేసారు. ఇందులో ఎపి తరపున చిత్తూరు జిల్లాకు చెందిన ఎం,అర్షద్ అయున్‌ఖాన్ ఉన్నారు.ఎం,అర్షద్ అయున్‌ఖాన్ గతంలో ప్రాత్రికేయునిగాను,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, (మైనార్టీ సంక్షేమ శాఖ)కు పీఆర్వోగా వ్యవహరించారు. తనకు బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి,కేంద్ర మైనార్టీ సంక్షేమ శాఖా స్మృతి ఇరానీకి,జాతీయ మైనార్టీ కమిషన్ చైర్మన్ ఈక్బల్ సింగ్ లాలాపురాకు,సభ్యురాలు సయ్యద్ షహజాదికి ఎం,అర్షద్ అయున్‌ఖాన్‌ను కృతజ్ఞతులు తెలిపారు. మైనార్టీల అభ్యుదయం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి: నటుడు వేణు



**తిరుమల,మార్చి 6ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు నటుడు వేణు తెలిపారు. సోమవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తిరుమలలో గంజాయి మాట వినపడకూడదు

## పవిత్రతను కాపాడేలా విధులు



**తిరుపతి,మార్చి 6ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల ఆరాధ్యదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడేలా విధులు నిర్వహించాలని, గంజా అనే మాట వినపడకుండా చూసే బాధ్యత అందరిపై ఉందని తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి ఉద్ఘాటించారు. ఇందుకోసం పోలీసుశాఖ నుంచి ఎంత సహకారం కావాలన్నా, ఎంతమంది సిబ్బంది, అధికారులను అయినా ఇస్తానని స్పష్టం చేశారు. గంజా అనే మాట వినపడకుండా, గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ప్రధమకర్తవ్యమన్నారు. ఇటీవల టిడిపి ఎమ్మెల్సీ, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ గంజాయిపై చేసిన వ్యాఖ్యలపై , కేంద్రానికి లేఖలు రాయడంపై పోలీసుశాఖ కూడా అందే రీతిలో తీవ్రంగా పరిగణించింది.

తిరుపతి, తిరుమలతో బాటు తిరుపతి జిల్లాలో గంజాయి అనే పదం రాకుండా, వినపడకుండా చేయాలని అన్నారు. సోమవారం తిరుపతి జిల్లా ఎస్ఇబి అధికారులు జెడి రాజేంద్ర, ఎక్సైజ్ సూపరింటెండెంట్ డాక్టర్ స్వాతి,డిఎస్పీలు, సిఐలతో కలసి సమీక్షాసమావేశం నిర్వహించారు. తిరుమలపుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడటంలో అందరూ భాగస్వాములు కావాలని, సమన్వయంతో వ్యవహరించాలన్నారు. కేసులు నమోదు చేయడం కాదని, సమూలంగా మూలాలను కనుక్కొని నాశనం చేయాలన్నారు. గంజా పూర్తిగా నిషేధించడంలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమాచార వ్యవస్థను మెరుగుపరచుకుని దానికనుగుణంగా కార్యాచరణతో ముందుకు వెళ్ళాలని, ముఖ్యంగా విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాల వద్ద అనుమానంగా తిరిగే వారిని, జులాయిగా తిరిగే వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. గంజా రహిత జిల్లాగా తిరుపతి జిల్లాను తీర్చిదిద్దే ప్రక్రియలో తనవంతు సహాయసహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎస్పీ పరమేశ్వరరెడ్డి స్పష్టం చేశారు.

## 'అమరావతి జెఎసి కార్యాచరణలో విఆర్వో సంఘం పాల్గొనదు'


మీడియా సమావేశంలో విఆర్వో అధ్యక్షుడు రవీంద్రరాజు

**విజయవాడ, మార్చి 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యలపై తొమ్మిదవ తేదీన ఏపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఇచ్చిన కార్యాచరణలో రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం పాల్గొనడం లేదని రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, ప్రధాన కార్యదర్శి ఎం అప్పల నాయుడు తెలియచేశారు. రాష్ట్రంలో ఏ ఉద్యోగి, ఉద్యోగ సంఘ నాయకుల మీద నమ్మకం లేక చాలా అసంతృప్తిగా ఉన్నారన్నారు. ఉద్యోగ కార్యాచరణ వల్ల ఉద్యోగులు ఎంతవరకు న్యాయం జరుగుతుందో ఆలోచిస్తున్నారన్నారు. గతంలో పిఆర్‌సి ఉద్యమంలో విజయవాడలోని ప్రతి ఉద్యోగి పాల్గొనడం జరిగింది కానీ ఉద్యోగ సంఘాల పేరుతో ఏ ఉద్యోగికి న్యాయం జరగలేదన్నారు. ఎన్నడూ లేని విధంగా 27% ఐఆర్ తీసుకుంటూ ఉంటే రివర్స్‌లో 23% ఫిట్‌మెంట్ ప్రభుత్వము ఇస్తే, అప్పుడు ప్రశ్నించకపోవడం ఎంతవరకు న్యాయం. ఉద్యోగులకు రావాల్సి బకాయిలు ఇవ్వకపోయినా సొంత ప్రయోజనాల కోసం కొన్ని ఉద్యోగ సంఘాలు ఉద్యోగులకు మోసం చేయడానికి ప్రయత్నిస్తూ, వీరిపై ఉన్న ఆరోపణలను మాఫీ చేసుకోడానికి పైకి ఉద్యమాల పేరుతో మీడియాలోను, పేపర్లలోను హడావుడి చేయడం, ఏపిజెఎసి అమరావతి ఇచ్చిన పిలుపులో లోపాయికారిగా ఉద్యమమే మొదలుపెట్టకుండా ప్రభుత్వ పెద్దలు లిఖితపూర్వక హామీ ఇస్తే ఉద్యమాన్ని ఆపేస్తాననడం ఎంతవరకు సమంజసమైన నమ్మకాన్ని కల్గిస్తోందన్నారు.

ఎన్నోసార్లు సిఎస్ సమక్షంలోను, మంత్రివర్గ ఉప సంఘంతోను చర్చలు జరిపినా, సమస్యలు ఏమైనా పరిష్కారం జరిగినాయా అని ప్రశ్నించారు. ఇప్పుడు మళ్లీ లిఖితపూర్వక హామీ అంటున్నారని, ఎవరు హామీలివ్వాలి.. ఎవరిస్తే హామీలు అమలవుతాయి? ఇప్పటికైనా ఉద్యోగుల ప్రయోజనాలు కాపాడాలంటే, మళ్లీ ఉద్యోగ సంఘాలన్నీ ఒకే తాటిపైకి వచ్చి గతంలో జరిగిన పరిస్థితులకు భిన్నంగా అన్ని ఉద్యోగ సంఘాలు కలిపి విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ వారి సమక్షంలో అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యోగుల పక్షాన ఉంటామని, అప్పటి వరకు అవసరమైతే అన్ని జెఏసిల నాయకులు ఆమరణ నిరాహార దీక్షకైనా వెనుకాడమని ఉద్యోగుల సమస్యలే ముఖ్య ప్రయోజనంగా అమ్మవారి మీద ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు.

ఇటీవల కర్ణాటకలో ఉద్యోగులందరూ సమ్మెచేసి సమస్యలు పరిష్కరించుకోవడం జరిగిందని, ఆ రకమైన కార్యచరణతో ముందుకు వెళ్తేనే గాని ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావన్నారు. దీనిపై అందరూ దృష్టి పెట్టితేనే ప్రతి సామాన్య ఉద్యోగికి న్యాయం జరుగుతుందని ఆశిస్తూ, అలా కార్యచరణ ప్రకటించిన వారికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం మద్దతు ఇవ్వడం జరుగుతుందని, అంతవరకు ఏపి జెఏసి అమరావతి ఇచ్చిన కార్యాచరణలో మా గ్రామ రెవెన్యూ అధికారులెవరూ పాల్గొనడం లేదన్నారు.

## వేటగాళ్ల ఉచ్చులో పడి వన్యప్రాణికి ప్రాణాపాయం

### వైద్యసేవలను అందించిన అటవీ సిబ్బంది

**రాజవొమ్మంగి, మార్చి 6, ప్రభాతవార్త:** వేటగాళ్ల వైర్లు ఉచ్చులో పడి నడుమ ప్రాంతంలో తీవ్రంగా కోసుకుని పోయి నడవలేని స్థితిలో ఉన్న వన్యప్రాణి (దుప్పి)ని జెడ్డంగి పశువైద్యశాలకు అటవీసిబ్బంది తరలించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాల ఎదురుగా 516 ఈ జాతీయ రహదారి ప్రక్కన తీవ్రగాయాలుతో నడవలేని స్థితిలో ఉన్న దుప్పిని సోమవారం మధ్యాహ్నం స్థానికులు గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారని రాజవొమ్మంగి రేంజర్ అబ్బాయిదొర తెలిపారు. సెక్షన్ ఆఫీసరు బాలాజీ, ప్రొడక్షన్ సిబ్బంది జెడ్డంగి పశువైద్యశాలకు తరలించారు. జెడ్డంగి, చెరుకుంపాలెం సచివాలయాల వెటర్నరీ సహాయకులు జి. రమణ, పి.సుబ్బరాజు, సిబ్బంది చిన్న వైద్యసేవలను చేసి కట్టును వేసారు. నడుమ ప్రాంతంలో తీవ్రంగా వైరు కోసుకుని పోవడంతో దుర్వాసన వచ్చి వన్యప్రాణి విలవిలాడుతుంది.



వైద్యసేవలు అనంతరం అటవీ అధికారులు సంరక్షణలో ఉంచినట్లు రేంజర్ మడకం అబ్బాయి దొర తెలిపారు. వన్యప్రాణి దొరికిన ప్రాంతంలో పంచనామాను కూడా సెక్షన్ ఆఫీసరు బాలాజీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సెక్షన్ ఆఫీసరు బాలాజీ, ప్రొడక్షన్ సిబ్బంది చిట్టిబోయిన కుమార్, వీరంరెడ్డి కాశీ, మిరియాల శ్రీను, బోనెం కృష్ణ సహాయ సేవలను అందించారు.

# శివయ్య సన్నిధిలో పౌర్ణమి రద్దీ

## ఏర్పాట్లలో ఇఒ తలమునకలు

## కూలైన్లను పరిశీలించిన చైర్మన్


ఆలయంలో భక్తుల రద్దీ క్యూలైన్లను పరిశీలిస్తున్న ఇఒ

**శ్రీకాళహస్తి,మార్చి 6 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం పౌర్ణమి సందర్భంగా భక్తులు పొటెత్తారు. సాధారణంగానే శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం రద్దీ అధికంగా ఉంటుంది. అయితే సోమవారం పౌర్ణమి కూడా రావటంతో ఇక చెప్పక్కర్లేదన్నట్లు మారింది.ఆదివారం రాత్రి నుంచి తరంగాల్లా జనం కదలి వచ్చారు.ఇక ముందుగానే అంచనా వేసిన ఇఓ వికె సాగర్‌బాబు వేకువ జామునుంచి ఆలయంలో తిష్టవేసారు. పలుమార్లు రాహుకేతుదోష నివారణ పూజల టిక్కెట్లు లైన్లవద్ద అలాగే రాహుకేతు మండపాల్లో పరిశీలనలు జరిపారు.చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వచ్చిన భక్తులు క్యూలైన్లలో తిప్పలు పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నారా లేదా అని పరిశీలించారు. ఇక సోమవారం సాయంత్రం పౌర్ణమి సందర్భంగా కోట మండపంలో స్వామి అమ్మవార్లకు ఊంజల్‌సేవను నిర్వహించారు.

**పోటెత్తిన భక్త జనం: సామన్య భక్తుల తిప్పలు**
శ్రీకాళహస్తీశ్వరాయానికి భక్తులు పోటెత్తారు. సోమవారం పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు కదలి వచ్చారు. సోమవారం పౌర్ణమి కావటంతో ఆదివారం రాత్రి నుంచి పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు.అయితే దర్శనాలకువచ్చిన సామాన్య జనం తిప్పలు వర్ణనాతీతంగా మారింది. పట్టణంలోని నాలుగుమాడ వీధుల్లోని అతిధి గృహాలునిండాయి. బస అవకాశం లేక ఇబ్బందులు పడ్డారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొని బాధల నుంచి విముక్తి పొందటానికి ప్రయత్నిస్తున్నారు. ఆదివారం ఈ పూజలు జరిపించుకున్న భక్తులు దర్శనాలకు తిప్పలు పడ్డారు.

**ఇఓ వచ్చినపుడు పారదర్శకత:**
ఆలయంలో పని చేస్తున్న సిబ్బందికి లాడ్జిల్లో పని చేసే వారికి అవగాహన కుదుర్చుకొని ప్యాకేజిలు అమలు చేస్తున్నారు. శనివారం రాత్రి వచ్చే భక్తులకు గదులు ఇప్పించినపుడే ఒప్పందం కుదుర్చుకుంటారు. లాడ్జి రేటుతోపాటు ఆలయంలో ప్రత్యేక, సత్వర దర్శనాలకు ప్యాకేజిలు ఖరారు చేసుకుంటారు. ఉదయం దళారి నుంచి ఫోన్ దర్శనాలకు రాచబాటగా మారింది. అయితే తమ ఒప్పందాలు బయట పడకుండా పరిశీలనకు అధికారులు వచ్చే సమయంలో మాత్రం ఎక్కడ లేని నిబంధనలంటూ అమలు చేస్తున్నారు. ఎంత కట్టుబాటు అంటే ఇఓ ఆలయంలో పర్యవేక్షించే సమయంలో మాత్రం తన సిబ్బంది ఇంత పారదర్శకతతో పని చేస్తున్నారా? అని ఆశ్చర్యపోయలా నటిస్తున్నారు.ప్రకటనల్లో మాత్రం సామాన్యభక్తుల దర్శనాలకు పెద్ద పీట. ఆచరణలో అంతా పలుకుబడి మయం చేస్తున్నారు.

**30వేల మంది దర్శనం**
శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి సుమారు 30వేల మందిభక్తులు దర్శించుకున్నట్లు సాయంత్రం విడుదల చేసిన సమాచారంలో ఆలయాధికారులు పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు 4051 మంది జరిపించుకున్నట్లు ప్రకటించారు. ఇక అభిషేకాలు రికార్డు స్థాయిలో జరిగాయి. అధికారులు అందించిన సమాచారం మేరకు 190 జరిగాయి.అలాగే సోమవారం సాయంత్రం నిర్వహించే మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 51 జరిగాయి ఉదయం నుంచి 30వేల మంది దర్శించుకున్నట్లు ప్రకటించారు.

## కేంద్రమంత్రి షెకావత్ అధ్యక్షతన విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి

**విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త:** భారత ప్రభుత్వ జలశక్తి, తాగునీరు పారిశుధ్య మంత్రిత్వ శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన విడియో కాన్ఫరెన్స్ సమావేశంలో దేశంలోని సంబంధిత అన్ని రాష్ట్రాల మంత్రుల ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి బూడి ముత్యాలనాయుడు తారువలోని క్యాంప్ కార్యాలయం నుంచి ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముత్యాలనాయుడు మాట్లాడుతూ సుస్థిర సమర్ధవంతమైన ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ పరిశు భ్రత ఏర్పాటుకై 4,729 గ్రామాలను ప్రకటించామని చెత్త నుంచి సంపద కేంద్రాలలో భాగంగా గ్రామాల్లో 10,499 షెడ్లు నుంచి 81.1 శాతం ఘనవ్యర్థాల నిర్వహణ చెత్త సేకరణ వాహనాల ద్వారా జరుగుతుందని అదేవిధంగా మరుగు నీటి శుద్ధికోసం తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారాలను అవలంభించడానికి గ్రామాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని 607 ప్రాంతాల్లో మురుగు నీటి శుద్ధి యూనిట్లు ఏర్పాటుకు ప్రభుత్వం 83.62 కోట్లు మంజూరు చేయగా త్వరలోనే వావటి పనులు ప్రారంభించడం జరుగుతుందని మంత్రి అన్నారు. ఏప్రిల్ 2022 నుంచి ఇప్పటివరకు ఎస్ఎన్ఏ ఖధాతా నుంచి 123.99 కోట్ల రూపాయలు ఖర్చు చేయగా 83.34 కోట్లు బ్యాలెన్స్ అందుబాటులో ఉందని వెల్లడి చేశారు. గ్రామీణ పారిశుధ్యం కోసం 15వ ఆర్థిక సంఘం మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సమన్వయంతో కేంద్ర ప్రభుత్వం 116.40 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయగా అందులో 80శాతం నిధులు వినియోగించామని స్పష్టం చేశారు. జిల్లా మండల పరిషత్, గ్రామపంచాయితీలకు ప్రత్యేక బ్యాంక్ ఖాతాలు తెరిచి వాటిని పిఎఫ్ఎమ్మెస్ విధానం ద్వారా నిధులు చెల్లింపులు జరిగేలా చూస్తున్నామని అన్నారు.

చెప్పవలసింది అంతా చెప్పడంలోనూ, అవసరానికి మించి ఏమీ చెప్పకుండా ఉండడంలోనే వాగ్ధాటి ఉంది.

-రోష్ ఫోకాల్డ్

# అవినీతే అసలు సమస్య!

పెరిగిపోతున్న అవినీతికారణంగా సమన్యాయ హామీ తీరనికలగా మిగిలిపోతున్నదని దేశ అత్యున్నత న్యాయస్థానం ఆవేదన వ్యక్తం చేసింది. అధిక సంపాదన మీద ఉన్న దురాశే అవినీతి పెరగడానికి కారణమవుతున్నది. అదొక కేన్సర్‌లా వృద్ధిచెందుతున్నదని ఆందోళన వ్యక్తం చేసింది. అవినీతిని న్యాయస్థానాలు ఏమాత్రం సహించ కూడదని, దేశ పౌరుల తరపున బాధ్యతగా ఉంటూ అవినీతికి పాల్పడే వారికి న్యాయస్థానాలు అత్యంత కఠినంగా వ్యవహరించాలని స్పష్టంచేసింది. ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై ఛత్తీస్‌గఢ్ మాజీ ప్రధాన కార్యదర్శి అమన్‌సింగ్, ఆయన సతీమణి యాస్మిన్‌సింగ్‌పై 2020లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను ఆ రాష్ట్ర హైకోర్టు కొట్టివేసింది. దీనిపై సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌కు గత శుక్రవారం జస్టిస్ ఎస్ రవీంద్రభట్, జస్టిస్ దీపాంకర్‌దత్తలతో కూడిన ధర్మాసనం హైకోర్టు తీర్పును పక్కన పెడుతూ కొన్ని కీలకవ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగం ప్రకారం సంపద అందరికి సమానంగా పంచాలని, దీనికి అవినీతే ప్రధాన అవరోధంగా మారుతున్నందున కలగానే మిగిలిపోతున్నదని అభిప్రాయపడింది. అవినీతిపరులు కోర్టుల నుంచి కూడా తప్పించుకుంటే ఇక తప్పుచేస్తున్నామనే భయం కూడా వారికి ఉండదని, ప్రజాసేవలో ఉన్నవారిలో కొంతమంది వ్యక్తిగత ప్రయోజనాలకోసం వెంపర్లాడడం పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. వాస్తవంగా అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అవినీతి పెరిగేకొద్దీ అభివృద్ధికి తూట్లు పడక తప్పదు. అభివృద్ధి ముందుకు నడిచే కొద్దీ అవినీతి వెనక్కి గుంజుతూ ఉంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అక్కడే అవినీతి కూడా ఏదోఒక రూపంలో ఉంటుంది. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నిధులు వెచ్చించకపోతే అవినీతి అసలు తలెత్తే ప్రసక్తే ఉండదు. అలాగని సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలు అభివృద్ధికి సోపానాలని, రహదారులు, పరిశ్రమలు, సాగునీటి, మంచినీటి ప్రాజెక్టులు తదితర విషయాల్లో చొరవ తీసుకొని నిధులు కేటాయించకపోతే అసలు ప్రజాస్వామ్యానికే అర్థం ఉండదు. అయితే ఇందులో ప్రజాధనం ఏమాత్రం పక్కదారిపట్టకుండా, దుర్వినియోగం కాకుండా కాపాడాల్సిన గురుతర బాధ్యత ఇటు పాలకులపైన, అటు అధికారగణంపైన ఉన్నది. కానీ ఇందులో అటు పాలకులు, ఇటు అధికారగణం విఫలమవుతున్నారని చెప్పకతప్పదు. చట్టాలు లేవని, అధికారాలు లేవని, చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. కేసుల మీద కేసులు పెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు. ఇవేమీ అవినీతిని అడ్డుకోలేకపోతున్నాయి. అన్నిటికంటే ముఖ్యంగా రాజకీయ అవినీతిని నియంత్రించలేకపోతున్నారు. 'పసరంబు దొంగదైనా పసరి కాపరి తప్పు, అధికారులు అవినీతిపరులైతే పాలకుల తప్పు అనే వాదనను తోసిపుచ్చలేం. కంచె చేను మేసినట్లు ప్రజాధనానికి కాపలా ఉండాల్సిన కొందరుపాలకులే అవినీతి బకాసురుల అవతారం ఎత్తుతున్నారు. చిన్నస్థాయి నుండే కొందరు రాజకీయ నాయకులు అవినీతి విషయంలో బరితెగించిపోతున్నారు. మొన్న ఆ మధ్య తెలంగాణలో ఒక సర్పంచ్ వెంచర్‌కు అనుమతించేందుకు ఏకంగా పదమూడు లక్షల రూపాయల లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఉన్నతస్థాయిలో కొందరి రాజకీయనాయకులపై ఆరోపణలు వస్తున్నా నిర్దిష్టమైన, పటిష్టమైన విచారణ జరగడంలేదనే చెప్పొచ్చు. ఉన్నతస్థాయిలో వేలాది కోట్ల రూపాయలు స్వాహా చేసిన అనేక కుంభకోణాలు బయటపడ్డాయి, పడుతున్నాయి. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు సంబంధించిన ఆదాయానికి మించి ఆస్తులు, అక్రమ కేసులు ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె నెచ్చెలి శశికళ నాలుగేళ్లపాటు జైలుశిక్ష అనుభవించింది. వాస్తవంగా జయలలితకు సంబంధించిన కేసులో ఆమె మరణాంతరం తీర్పు రావడంతో ఆమె పేరును తొలగించి శశికళతోపాటు మరో ఇద్దరిని చేర్చారు. ఒక్క తమిళనాడులోనే కాదు ముఖ్యమంత్రులుగా, కేంద్రమంత్రులుగా పనిచేసినవారు ఎందరో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారు. గడ్డి కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొని ముఖ్యమంత్రి పదవితోపాటు రాజకీయ ప్రాబల్యం, ప్రజాభిమానాన్ని కోల్పోయిన బీహార్ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ ఇప్పటికీ ఆరోపణల నుంచి బయటపడలేకపోతున్నారు. హర్యానాలో రెండువేల ప్రాంతంలో ఉపాధ్యాయ నియామకాల్లో అవినీతి జరిగిందని ఆరోపణలు ఎదుర్కొన్న అప్పటి ముఖ్యమంత్రి ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ పార్టీ అధినేత ఓంప్రకాశ్ చౌతాలా విచారణ ఎదుర్కోవలసి వచ్చింది. రాజకీయ అవినీతిని కట్టడి చేయకుండా ఈ జాడ్యాన్ని పారద్రోలడం సాధ్యం కాకపోవచ్చు. అమెరికా, జర్మనీ లాంటి దేశాల్లో లంచాల కేసులపై పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. హంగేరి, ఇటలీ, దక్షిణకొరియా లాంటి దేశాల్లో లంచగొండితనం నిరోధక చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారు. చైనాలో లంచగొండి నేతలకు, అధికారులకు భారీ జరిమానాలతోపాటు కొన్ని సందర్భాల్లో మరణశిక్ష కూడా విధిస్తున్నారు. బ్రిటన్‌లో 2010 నుంచి అమలులోకి వచ్చిన చట్టం అవినీతిని నిరోధించేందుకు ప్రభుత్వానికి ఎంతో ఉపకరిస్తున్నది. మనదేశానికి సంబంధించి చట్టాలున్నా అమలులో జరుగుతున్న అవకతవకలు, లొసుగులతో అవినీతిపరుల్లో భయభక్తులు సన్నగిల్లుతున్నాయి. ఎంత అభివృద్ధి చేసినా, ఎన్ని పథకాలు ప్రకటించినా, ఎన్నివేల లక్షల కోట్లు వెచ్చించినా అవినీతిని అదుపు చేయకపోతే వ్యర్థమనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి.

ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వర్తిస్తేచాలు. దేశం ఆర్థికంగా ప్రగతిపథాన ఉంటుంది.



అరిస్టాటిల్

ప్రశంసా ఫలాన్ని పొందాలంటే మృదువైన మాటలు, ఉపయోగకరమైన చేతల విత్తులను తప్పక నాటాలి.



ఫ్రాంక్లిన్

## ప్రజావాక్కు



### ప్రజాస్వామ్యం పరిపుష్టం

ప్రజాస్వామ్యానికి ఎన్నికలు పునాది. అటువంటి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించే ఎన్నికల సంఘాన్ని ప్రక్షాళించే దిశగా సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయనుంది. ఇప్పటిదాకా కేంద్రప్రధాన ఎన్నికల అధికారి, కమిషనర్ల నియామకం అధికారంలో ఉన్నప్రభుత్వం కనుసన్నల్లో జరిగేది. ఈ సంప్రదాయానికి స్వస్తి చెప్పి ప్రధాని, లోక్‌సభ విపక్ష నేత, ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోని కమిటీ ఎంపిక మేరకు ఈ నియామకాలు ఉండాలని ఐదుగురు సభ్యుల సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరించింది. నియామకం నుంచి నిర్వహణదాకా ప్రస్తుతవిధానం కార్యనిర్వాహక వర్గంలో చేతుల్లోనే ఉన్నందున కమిషనర్లు స్వతంత్రంగా వ్యవహరించ లేని పరిస్థితులుంటున్నాయని ప్రజాస్వామ్యవాదుల అభిప్రాయం.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ర్యాగింగ్ భూతం

సరస్వతీ నిలయాలుగా పేరొందిన మనవిద్యాసంస్థల్లో ర్యాగింగ్ భూతం తిరిగి జడలు విప్పి విజృంభించడం దురదృష్టకరం. కొద్దిపాటి వినోదం కోసం ప్రారంభమై ఒక సాంప్రదాయంగా మారిన ర్యాగింగ్ వినోదపు హద్దుల్ని దాటి ప్రమాదకరస్థాయికి చేరడమే కాకుండా, ఇందులో కులం, మతం, వర్ణం, ప్రాంతీయ బేధాలు కూడా చొరబడడం అత్యంత దురదృష్టకరం. అడ్మిషన్ సమయంలోర్యాగింగుకు పాల్పడబోమంటూ విద్యార్థుల నుంచి తీసుకుంటున్న ప్రమాణ పత్రాలు, ర్యాగింగ్ నిరోధక కమిటీలు, నిఘా బృందాలు ఎందుకూ పనికిరావడం లేదన్న విషయం ఇటీవల పెచ్చుపెరుగుతున్న షూటింగ్ ఉదంతాలను బట్టి తెలుస్తోంది. ప్రపంచీకరణ నేపథ్యంలో కార్పొరేట్ విద్యావిధానం, పెరుగుతున్న సరదాలు, విద్యాసంస్థల యాజమాన్య నిర్లక్ష్యం, సినిమాలు, క్లబ్బు, పబ్బు సంస్కృతి కలిసి ఎంతో విశాలంగా ఆలోచించాల్సిన యువతను చెడువైపునకు నెట్టేస్తున్నాయి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### ఉచితాలు ఎందుకు?

ఇటీవల కాలంలో మనదేశంలో కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ప్రజలకు అన్ని ఉచితంగా ఇస్తామంటున్నారు. ఇస్తున్నారు. ఇందువలన కొన్నిరోజులకు దేశ ఆర్థిక వ్యవస్థ చితికిపోతుంది. తాగునీరు, సాగునీరు ఇస్తేసరిపోతుంది. ప్రజలకు అన్నవస్త్రాలకు లోటులేకుండా చేస్తే సరిపోతుంది. కాని అన్ని రకాల ఉచితాలు వద్దు. ఇందువలన శ్రీలంక పరిస్థితి మనకు వచ్చే అవకాశం ఉంది. జనాభాకు తగ్గట్టు వనరులు పెంపొందింపచేయాలి.

-ఎస్. రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### మౌలిక సదుపాయాలు ఏవి?

రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి అపారమైన వనరులు ఉన్నాయి. ఇందులో రెండు అభిప్రాయాలకు తావులేదు. అయితే పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తున్నాయని ప్రభుత్వం చెబుతున్నా వాస్తవానికి కనీస మౌలిక సదుపాయాలు లేకుండా చేసుకునే ఒప్పందాలు కార్యరూపం దాల్చడం అసాధ్యం. జిల్లాకో విమానాశ్రయం అని గత మూడుసంవత్సరాల నుంచి ఊరదగొడుతున్నారు. ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. రహదారుల పరిస్థితిదయనీయం. విద్యుత్‌కోతలు ఇప్పటికే మొదలయ్యాయి. ఇప్పటికే ఉత్పత్తిలో ఉన్న అనేక పరిశ్రమల యాజమాన్యాలకు పాలకులువెన్నుదన్నుతో రాజకీయదళారుల బెదిరింపులు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. గతప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాల ద్వారా మన రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు గత నాలుగు సంవత్సరాలుగా పక్క రాష్ట్రాలకు తరలిపోయాయి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### కోర్టు ఖర్చు మరింత భారం?

విశాఖ నుంచే పాలన అంటూ ముఖ్యమంత్రి విశాఖ వచ్చిన ప్రతి సందర్భంలోనూ ప్రకటిస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా ఇదే మాట చెబుతున్నారు. మరోవైపు కోర్టు కేసులు, కోర్టు ధిక్కరణ కేసులు అనూహ్యంగా పెరిగిపోతున్నాయి. పలు శాఖల అధికారులు తరుచూ కోర్టుకు రావాల్సిన పరిస్థితి. లోపభూయిష్ట పాలనతో ప్రతి ఒక్కరూ కోర్టుకు పోవాల్సిన దుస్థితి నెలకొంది. చివరకు కానిస్టేబుల్ రాత పరీక్షలో జరిగిన తప్పులకు కూడా కోర్టుకు పోయారంటే పాలన తీరు అర్థం చేసుకోవచ్చు. ఇకవిశాఖ నుంచి అధికారులు అమరావతి హైకోర్టుకు రావడానికి, పోవడానికి రాష్ట్ర బడ్జెట్ సరిపోతుందా లేక అందుకు కూడా బ్యాంకుల నుంచి రుణం తీసుకుంటారా?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### బస్ షెల్టర్లు నిర్మించాలి

హైదరాబాద్ నగరం దినదినాభివృద్ధి చెందుతూ విశ్వనగరంగా ప్రపంచ పటంలో పేరుగాంచుతుంది. అలాగే ప్రజలకు జనాభా తగ్గట్టుగా రవాణాసౌకర్యాలు మెరుగుపర్చేందుకుబస్, సబర్బన్ రైళ్లు, మెట్రో సౌకర్యాలు మెరుగుపడు తున్నవి. రహదారులను కూడావిస్తరించడంలో భాగంగా బస్ ప్రయాణీకుల బస్ షెల్టర్లు తొలగించి తరువాత రహదారులు వెడల్పు చేసిన తరువాత మరలషెల్టర్లు నిర్మించడంలో అధికారులు విస్మరిస్తున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, స్త్రీలు, రోడ్డుపై నిలబడి బస్సుల కొరకు ఎదురుచూడవలసిన పరిస్థితి నెలకొని ఉంది.

-ఎ. వేణు మాధవ్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న 'గుండెపోటు'!

సంవత్సరానికి 20 శాతంపైనే యువతలో గుండెపోటు మరణాల రేటు పెరుగుతూపోతుంటే దేశంలో పరిస్థితులు ఇలాగే కొనసాగితే మరో పదేళ్లలో మనదేశ పరిస్థితి ఏమిటి? ఈ విషయాల గురించి ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే మన పాలకులకు తెలియదా? లేక తెలిసి కూడా మిన్నకుంటున్నారా? అనేది ప్రశ్నార్థకం. గుండెపోటు మూలంగా మనదేశ యువతను గణనీయంగా తగ్గించుకొని దేశ భవిష్యత్‌ను అంధకారంలోకి వెళ్లిపోయే పరిస్థితులు తలెత్తకముందే ఇకనైనా మన పాలకులు మొద్దునిద్రను వీడి గుండెపోటుకు గురై చనిపోకుండా మనదేశ యువతను కాపాడుకోవడానికి పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. లేదంటే భవిష్యత్ భారతదేశం రోగపీడితదేశంగా మారిపోయి ప్రపంచ దేశాల నడుమ చతికిల పడే అవకాశాలను కొట్టిపారేయలేమేమో.



శ్రీనివాస్ గుండోజు

గుండెపోటు గతంలో 70 యేళ్లకు పైబడిన వృద్ధులు అత్యధికంగా ఈ వ్యాధిబారిన పడి క్షణాల్లో ప్రాణాలు వదిలేవారు. అంతటి వృద్ధులకు ఇలాంటి క్షణ కాలంలో చనిపోయే వ్యాధి రావడం అదృష్టంగానే భావించాలి. ఎందుకంటే 70 ఏళ్ల వయసులో తమ కాలకృత్యాలు సైతం తాము తీర్చుకోలేని స్థితి ఎదురయ్యే అవకాశాలు ఉంటాయి. కుటుంబ సభ్యుల ఆదరణ, సేవలు సైతం దొరకని స్థితిలో కృశించిపోయి ఏళ్లతరబడి మంచానపడి చనిపోయే బదులు ఒక్క క్షణంలో చనిపోయే వ్యాధి వస్తే బాగుండు అని వృద్ధులు సైతం కోరుకుంటారు కాబట్టి. కానీ అదే వ్యాధి జీవితంపై ఎన్నో ఆశలు, ఆశయాలు పెట్టుకొని జీవించే 25 నుండి 45 ఏళ్ల మధ్య వయసుగలవారిని పొట్టనపెట్టుకుంటే పరిస్థితి మరోవిధంగా ఉంటుంది. 25 నుండి 45 ఏళ్ల మధ్య వయసుగల వ్యక్తులపైనే ప్రతి దేశ భవిష్యత్, అభివృద్ధి ఆధారపడి ఉంది. ఎందుకంటే క్షణకాలం తీరిక లేకుండా గంటల తరబడి శ్రమించగలిగే శక్తియుక్తులు ఆ వయసుగల వ్యక్తులేకాబట్టి. మరి అలాంటి శక్తివంతమైన వ్యక్తుల సంఖ్యను దేశంలో తగ్గిస్తూ వెళ్లే పరిస్థితులు ఎదురైతే ఆ దేశ పరిస్థితి ఏంటి? భారతదేశంలో గత నాలుగేళ్లలో గుండెపోటు కారణంగా మరణించిన వారి సంఖ్య స్థిరంగా 25వేల వరకు ఉందని, అలాగే గత మూడేళ్లలో 28 వేలకు పైగా ఉందని, గత సెప్టెంబర్ 29న జరిగిన వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఇండియాలో గుండెపోటుకు సంబంధించిన గణాంకాలు వెల్లడించడం జరిగింది. ముఖ్యంగా భారతదేశంలో యువకులు వీధుల్లో తిరుగుతూ జిమ్‌లో పనిచేస్తూ లేదా పెళ్లి వేదికపై సైతం గుండె ఆగిపోవడం వల్ల హఠాత్తుగా చనిపోయే సంఘటనలు జరుగుతున్నాయి. 2021లో గుండెపోటుల సంఖ్య 2019 కంటే 1.6 శాతం పెరిగిందని, 2017 నుండి 2021 వరకు, గుండెపోటు కారణంగా మరణించిన వారి సంఖ్య 22 శాతం పెరగగా, గత 10 సంవత్సరాలలో 2012 నుండి 2021 వరకు గుండెపోటు మరణాలు 54 శాతం పెరిగాయని వైద్యరంగ నిపుణులు గణాంకాల ద్వారా తెలియపరచడం జరిగింది. 2021 సంవత్సరంలో 70శాతం మంది గుండెపోటు మరణాలు 30-60 ఏళ్ల మధ్య వయస్కులేనని గణాంకాలు తెలుపుతున్నాయి. ఈ గణాంకాల కొనసాగింపును 2022-23 సంవత్సరానికి ఎంత శాతం పెరగవచ్చునని ఊహిస్తేనే గుండెపోటు వచ్చేలా ఉంది. దేశంలో ప్రస్తుత పరిస్థితులను పోల్చిచూస్తే మరో పదేళ్లలో దేశంలోని 25-45 ఏళ్లమధ్య వయసుగల యువత సంఖ్య ఈ గుండెపోటు మరణాల మూలంగా ఎంత శాతానికి పడిపోనుందో? అనే విషయం గురించి ఆలోచిస్తే దేశ మనుగడ ఎలా ఉండబోతోందో ఒక్కసారి ఊహించుకోవచ్చు. కొవిడ్ 19 గండెపోటు ప్రమాదాన్ని పెంచుతుందని, ఈ వ్యాధి మొదటి సంవత్సరంలోనే ప్రాణాంతక



గుండెపోటులో 14 శాతం పెరుగుదలను నమోదు చేసిందని, రక్తం గడ్డకట్టడం సంబంధిత మరణాల్లో వేగంగా పెరుగుదల ద్వారా కొవిడ్ మహమ్మారి తన ప్రతాపాన్ని కొనసాగించిందని, ఒమిక్రాన్ వేవ్, తేలికపాటిగా పరిగణించబడినప్పటికీ దీనికి గుండెపోటు ప్రమాదాలు మినహాయింపు కాదని, అలాగే కొవిడ్ మహమ్మారి రెండవ సంవత్సరం నాటికి25-44 సంవత్సరాల మధ్య వయసు గలవారికి 29.9 శాతం ఎక్కువ ప్రాణాంతక గుండెపోటు వచ్చే అవకాశం ఉన్నట్లు, 65ఏళ్ల పైబడిన వారికి 13.7 శాతం గుండెపోటు వచ్చే అవకాశం ఉన్నట్లు, 25-44 వయస్సు గలవారు రక్తం గడ్డకట్టడం సంబంధిత మరణాలకు ఎక్కువగా లోనయ్యే అవకాశాలున్నట్లు సెడర్స్‌సినాయ్‌లోని స్మిడ్త్ హార్ట్ ఇన్స్టిట్యూట్ వారు వారి పరిశోధనల ద్వారా ఇటీవలే తెలుపడం జరిగింది. కొవిడ్ అనంతర రోగులలో గుండెపోటులు పెరుగుతున్నట్లు, ఈ ముప్పు కొవిడ్ ఇన్ఫెక్షన్ ఉన్నసమయంలో మాత్రమే కాకుండా కొవిడ్ తర్వాత ఒక సంవత్సరానికి కూడా ఉంటుందని, కోవిడ్ అనంతర టీకా ప్రారంభ దశలో సైతం గుండెపోటు సంభవం పెరుగుతోందని సాకేత్‌లోని మ్యాక్స్ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్స్ క్యాథ్‌లాబ్స్ ప్రిన్సిపల్ డైరెక్టర్ కం చీఫ్ డాక్టర్ ఒకరు ఓ ప్రముఖ భారతదేశ ఆంగ్ల పత్రిక ఇంటెలిజెన్స్ యూనిట్‌కు తెలిపారని సమాచారం. ఎమర్జెన్సీ మెడిసిన్ జర్నల్ ఎడిటర్ ఇన్ చీఫ్ ఒక ప్రముఖ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కొవిడ్ తర్వాత ఒక సంవత్సరం వరకు గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందనడానికి చాలా నిరూపణలు ఉన్నాయని, యుఎస్‌వెటరన్స్ అడ్మినిస్ట్రేషన్ నుండి ఒక సంవత్సరం కొవిడ్ ఉన్న, లేని వారిని పోల్చిన ఒక అధ్యయనాన్ని నిర్వహించగా కొవిడ్ తర్వాత ఒక సంవత్సరం తర్వాత గుండెపోటు ప్రమాదం మరింత పెరిగిందని తెలిపారు. ఆహారంలో ఉపయోగించే సహజసిద్ధమైన మసాలా దినుసులు, సుగంధ ద్రవ్యాలు గుండెపోటును నియంత్రించగలిగేవే అయినప్పటికీ మన సంప్రదాయ ఆహారపు అలవాట్లలో వచ్చిన పెనుమార్పులు రీత్యా యువత జంక్ ఫుడ్స్‌కు, ఇతర వెస్ట్రన్ ఫుడ్ హాబీస్‌కు అలవాటుపడి లేని జబ్బులను కొని తెచ్చుకోవడం జరుగుతోందని భావించవచ్చు. ఏదిఏమైనా గుండెపోటు వ్యాధితో యువత మరణాలను కొవిడ్‌కు ముందు తర్వాత పోల్చి చూసినట్లయితే కొవిడ్ తరువాత ఈ మరణాలు యువతలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయని పలువురు వైద్యరంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మరి కొవిడ్ మూలంగా యువతలో పెరిగిన గుండెపోటు మరణాలను కట్టడి చేసేందుకు మన ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నట్లు? సంవత్సరానికి 20 శాతంపైనే యువతలో గుండెపోటు మరణాల రేటు పెరుగుతూ పోతుంటే దేశంలో పరిస్థితులు ఇలాగే కొనసాగితే మరో పదేళ్లలో మనదేశ పరిస్థితి ఏమిటి? ఈ విషయాల గురించి ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే మన పాలకులకు తెలియదా? లేక తెలిసి కూడా మిన్నకుంటున్నారా? అనేది ప్రశ్నార్థకం. గుండెపోటు మూలంగా మనదేశ యువతను గణనీయంగా తగ్గించుకొని దేశ భవిష్యత్‌ను అంధకారంలోకి వెళ్లిపోయే పరిస్థితులు తలెత్తకముందే ఇకనైనా మన పాలకులు మొద్దునిద్రను వీడి గుండెపోటుకు గురై చనిపోకుండా మనదేశ యువతను కాపాడుకోవడానికి పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. లేదంటే భవిష్యత్ భారతదేశం రోగపీడితదేశంగా మారిపోయి ప్రపంచ దేశాల నడుమ చతికిల పడే అవకాశాలను కొట్టిపారేయలేమేమో. ●

# దేశంలో ఆకలికేకలను నియంత్రించలేరా?

మధుపాళీ

ప్రపంచ దేశాలన్నింటిలో ఆహార ఉత్పత్తిలో మన భారతదేశం రెండవస్థానంలో ఉండడం ఒకవైపు సంతోషాన్ని కలిగిస్తున్నప్పటికీ, పోషకాహారలోపం సూచీల్లో అగ్రస్థానంలో ఉంటూనే ఆకలికేకల్లో భారత్‌తొలి స్థానంలో నిలవడం ఆశ్చర్యంతోపాటు విచారాన్ని కలిగిస్తున్నది. పాలు, పప్పుధాన్యాల ఉత్పత్తిలో ఇండియా ప్రథమస్థానంలో ఉండగా బియ్యం, గోధుమలు, చక్కెర, పల్లికాయ, కూరగాయలు, పండ్లు, చేపల ఉత్పత్తిలో ద్వితీయస్థానంలో ఉన్నది. ఆహార ధాన్యాల ఉత్పత్తి క్రమేనా పెరిగినా, అదే క్రమంలో ఆకలికేకలు కూడా పెరగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. గత అంచనాల ప్రకారం ప్రపంచ జనాభాలో 10శాతం పోషకాహార లోపంతో, 30శాతం జనాభాకు తగిన ఆహారం దొరక్కపోవడం గమనించారు. కరోనా వైరస్ విజృంభణతో అదనంగా 11.8 కోట్ల ప్రజలు ఆకలి కోరలలో చిక్కుకున్నారు. 2022-2023లో 326 మిలియన్ టన్నులు, 2021-22లో 316 మిలియన్ టన్నుల రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగి (2020-21లో 311 మిలియన్ టన్నులు, 2019-20లో 298 మిలియన్ టన్నులు, 2018-19లో 285 మిలియన్ టన్నులు) భారతదేశం ఆహారధాన్యాల్లో స్వయం సమృద్ధి స్థాయికి చేరినా, పోషకాహారలోపం 2018లో 13.8 శాతం ఉండగా 2020లో 15.3 శాతం వరకు క్రమంగా పెరుగుతూనే ఉన్నది. దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి అధికమై, మిగులుస్థాయికి చేరినప్పటికీ నిరుద్యోగం, పేదరికంతో కొనుగోలు సామర్థ్యం కొరవడిన కారణంగా పోషకాహారలోపం, ఆకలిచావులు పెరుగుతూనే ఉన్నాయి. ఇండియాలో దాదాపు 14శాతం (అనగా 190 మిలియన్లు) ప్రజలు పోషకాహారలోపంతో, 20శాతం ఐదేళ్లలోపు పిల్లలు తక్కువ బరువుతో, 35శాతంపిల్లలు స్టంటెడ్ గ్రోత్‌తో, 52 శాతం 15-49 ఏళ్లలోపు మహిళలు రక్తహీనతతో సతమతం అవుతున్నారు. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2023 వివరాల ప్రకారం 121దేశాల్లో ఆకలి సూచికలో భారతదేశ స్థానం అట్టడుగున 107వస్థానంలో ఉండడం విస్మయాన్ని కలిగిస్తు



న్నది. 2020లో ఇండియా స్థానం 94 ఉండగా, 2021లో 101 వరకుమరింత దిగజారడం గమనార్హం. 2022 వివరాల ప్రకారం దక్షిణ ఆసియాలోని పొరుగు దేశాలైన శ్రీలంక (64) బంగ్లాదేశ్(84), నేపాల్ (81), పాకిస్థాన్ (99) హంగర్‌సూచికల స్థానాలతో పోల్చితే భారత్ వెనుకబడి ఉండడం విచారకరంగా ఉంది. ఐరాస ఆహార వ్యవసాయ సంస్థ (ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్, యఫ్ఏఒ) నిర్వచనం ప్రకారం ఆకలి సూచికలను గణించడానికి పోషకాహారలోపం (అండర్‌నురిష్‌మెంట్), చైల్డ్ వేస్టింగ్ (ఎత్తు కన్న తక్కువ బరువు ఉండడం), చైల్డ్ స్టంటింగ్ (వయసు కన్న తక్కువ ఎత్తు ఉండడం) చైల్డ్ మోర్టాలిటీ (పిల్లల మరణాల రేటు) అనబడే నాలుగు అంశాలు పరిగణనలోకి తీసుకొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార భద్రత కార్యక్రమం 1975లో ఇండియా సమగ్ర బాలల అభివృద్ధి సేవలను ప్రారంభించింది. భారతప్రభుత్వం చేపట్టిన పోషన్ అభియాన్, ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, మధ్యాహ్నభోజన పథకం లాంటి పథకాలతో స్టంటింగ్, వేస్టింగ్, రక్తహీనత, తక్కువ బరువుగల శిశు జననాలను తగ్గించడానికి కృషి జరుగుతోంది. ఆహార భద్రత పథకంలో భాగంగా గర్భిణులు, పిల్లల తల్లులు, బాలలకు పోషకాహారం అందించే ప్రయత్నాలు ముమ్మరంగా చేపడుతున్నారు. పేదల కనీసఅవసరాలు తీర్చడానికి ఆయుష్మాన్ భారత్, అంత్యోదయ, పియం కిసాన్, స్వచ్ఛభారత్, ఉజ్వల 100 రోజుల పనికి ఆహార పథకం లాంటివి కూడా ప్రజారోగ్య కల్పనకు దోహదపడుతున్నాయి. ఆహార ధాన్యాల ఉత్పత్తి గరిష్ట స్థాయికి చేరినప్పటికీ, మిగులు నిల్వలు ఉన్నాయని సగర్వంగా చెప్పుకున్నప్పటికీ, పేదల కడుపుల్లో ఆకలి కేకలు వినపడడం ఆశ్చర్యాన్ని ఆవేదనని కలిగిస్తున్నది. ఆహార నిల్వలు గోదాముల్లో పందికొక్కుల పాలుకావడంతోపాటు మురికివాడల్లో గ్రామీణ నిరుపేదల కుటుంబాల కడుపుల్లో ఎలుకలు పరుగెడుతున్నాయి. మనదేశం స్థూలకాయం ఓవైపు, బక్కచిక్కిన అస్థిపంజర అభాగ్య భారతీయ పేదలు మరోవైపు పెద్ద సమస్యగా నిలుస్తున్నారు. ప్రజల్లో కొనుగోలు సామర్థ్యం పెంచడానికి ఉద్యోగ, ఉపాధుల కల్పన, ప్రజారోగ్య పరిరోణ చర్యలు, విద్యావసతుల కల్పన, లింగ సమానత్వ చర్యలు, జనాభా నియంత్రణ లాంటివి జరిగినప్పుడు అసమానతలు తొలగిపోయి అందరికీ పోషకాహారం అందుబాటులోకి వస్తుంది. ●

# ఇది కదా.. మహిళా సాధికారత!



డా.సంగని మల్లేశ్వర్

డెబ్బైఐదేళ్ల అమృత మహోత్సవ కాలంలో పరంపరాభివృద్ధికి పురుషుడే కారకుడని, హెన్రి మెయిన్, డ్యూగిట్ అనే తత్వవేత్తలు చెప్పి నట్లు కుటుంబంలోని పెద్దవాడైన తండ్రియే నిరంకుశుడుగా అధికారం నిర్వహిస్తాడని చెబుతుంది. సమానత్వంకోసం పోరాడుతున్న మహిళా సమస్యల గురించి ప్రతి ఇంటిలోనూ, అందరిలోనూ ప్రపంచ వ్యాప్తంగా ఆలోచనలు మొదలయ్యాయి. మహిళలకు కావాల్సిన ఎజెండా కూడా మగవారు తయారు చేస్తారు. కానీ కుటుంబంలో సంబంధ బాంధవ్యాలు తండ్రిపరంగా కాక తల్లిపరంగాగుర్తించడం జరిగిందని అభిప్రాయపడ్డారు. కానీ స్త్రీల కలలు సాకారం అవుతున్నాయా? అంటే ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి. స్త్రీలపై అఘాయిత్యాల పరంపర రోజురోజుకీ పేట్రేగిపోతున్నాయి. మహిళలను అందమైన ఆటబొమ్మలుగా మాత్రమే చూస్తున్నారు. దౌర్భాగ్యం ఏమిటంటే రాజకీయాలలో మహిళా రిజర్వేషన్ ఉన్నప్పటికీ కూడా వారు అనుభవించడం లేదంటే అతిశయోక్తికాదేమో? సమాజం ఆలోచించాల్సిన అవసరం ఉంది. 1913లో రష్యన్ మహిళలు వారి మొదటి మహిళా దినోత్సవాన్ని ఫిబ్రవరి చివరి ఆదివారం జరుపుకున్నారు. మహిళా సమస్యల గురించి ఎన్నో ఆందోళనలు జరిగాయి. మార్చి 8, 1914 నుండే అన్నీ దేశాల్లోనూ మార్చి 8నే మహిళా దినోత్సవంగా తీర్మానించారు. ఆ రోజు ఆదివారం కావడం వలన అలా ప్రకటించినప్పటికీ గ్రెగేరియన్ కాలెండరు ప్రకారం ఆ తారీఖు మార్చి 8న మహిళా దినోత్సవం జరుపుకోవడంతో మొదలయింది. భారత రాజ్యాంగం స్త్రీ, పురుషులకు సమాన హక్కులు ప్రసాదించింది. కానీ రిజర్వేషన్లు అయితే లేవు. మహిళలకు ప్రత్యేక సీట్లు అంతకు లేవు. విధాన నిర్ణయాలలో మహిళలు ఎక్కడా కనిపించరు. సాంప్రదాయాలు, కుల ఆచారాలు మూఢనమ్మకాలకు మాత్రం ఎంతో మంది స్త్రీలు బలైపోయిన సంగతి కూడా తెలుసు. సామాజిక సాంస్కృతిక అంశాలకు, మానవ విలువలకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా చేశారు. మహిళల నుండి వచ్చిన తీవ్రమైన నిరసనలకు కారణంగా 1974లో వీణ మజుందార్ కమిటీ వేశారు. 32మంది సభ్యులతో కూడిన ఈ కమిటీ 1975లో ఒక నివేదిక పార్లమెంటుకు సమర్పించిన సందర్భంలో దేశంలోని మహిళలు ఎటువంటి గుర్తింపు పొందడం లేదు. మహిళలు తృతీయ, ద్వితీయ శ్రేణి పౌరులుగానే గుర్తింపబడుతున్నారు. ప్రధానకారణం మహిళలంటే చిన్నచూపు, నిరక్షరాస్యత కారణమయితే కుటుంబంలోని తల్లిదండ్రులు, కుటుంబ పెద్దల ప్రోత్సాహం లేక మగ బిడ్డ, ఆడ బిడ్డని విడదీసే ధోరణి, పద్ధతులకు చేయూతనిస్తూ రావడం జరుగుతుంది. రాజకీయాల విషయంలోకి వస్తే మహిళల్ని చిన్నచూపుతో, ఏమీ తెలియదు అన్న అహంభావంతో మహిళల పట్ల వివక్షఉందనే అభి



ప్రాయం కూడా లేకపోలేదు. రాజకీయాల్లో మహిళా నాయకురాళ్లు కూడా అరకొరగానే కనిపిస్తుంటారు. పాతిక సంవత్సరాలు రాజకీయ అనుభవం ఉన్న వారు సైతం వివిధ చట్టసభలలో గెలిచినప్పటికీ పురుషాధిక్యత సమాజంలో నిర్లక్ష్య ధోరణితో ఇంటా బయట గుర్తింపుకోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి దాపురించింది. సమాజంలో మహిళ అనగానే ఆటవస్తువుగా ఉపయోగపడుతుందనే చులకనభావం ఉంది. రాజకీయాల్ని ఒక వృత్తిగా స్వీకరించి సేవా దృక్పథంతో వస్తే గౌరవం దొరకడం లేదు. రాజకీయాల్లో కొన్ని దశాబ్దాల కాలం నుండి నిలబడిన మహిళల శాతం ఎంతమంది ఉన్నారు? నిత్యం విమర్శలతో, ఒడిదుడుకులను మింగి, తిమింగలాలను తట్టుకొని నిలబడిన వారు కూడా అతి కొద్ది మంది మాత్రమే. నామినేటెడ్ పదవుల్లో ఆయా రాజకీయ పార్టీల హోదాలలో సైతం మహిళలు కానరావడం లేదు. సమాజంలో మేము సగం మాకు సగం అని గొంతు చించుకుని గోడు చెప్పుకుంటున్నా పాలక పక్షాలు పట్టించుకోవడం లేదు. పార్లమెంటులో బిల్లు పెట్టుతున్నా బిల్లు పాస్ అయిన దాఖలాలు లేవు. ఈ ప్రయత్నంలో ఏ విధమైన కుట్ర ఉందో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఆర్థిక, రాజకీయ స్వావలంబన కల్పించేలా అడుగులు వేస్తోంది. కెసిఆర్ సర్కార్ మహిళల చేయూతకోసం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, వితంతు పింఛన్, మానవీయకోణంలో జీవనభృతిగా ఒంటరి మహిళకు పెన్షన్ లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా బంధువుగా పేరొందింది. తల్లి బాగుంటే ఇల్లు బాగుంటుంది. పిల్లలు బాగుంటే భావిభారతం బాగుంటుందన్న ఆకాంక్షతో తల్లీబిడ్డ సంరక్షణ కోసం సిఎం కెసిఆర్ దేశంలో ఎక్కడ లేనివిధంగా మనరాష్ట్రంలో పథకాలు ప్రారంభించి విజయవంతంగా అమలు చేస్తున్నారు. బిడ్డ సంరక్షణ కోసం కెసిఆర్ కిట్, తల్లిసంరక్షణ కోసం న్యూట్రిషన్ కిట్ అందిస్తున్నారు. షీటీమ్స్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి మహిళకు రక్షణ కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, రాష్ట్రప్రభుత్వం వేతనాలను కూడా ప్రభుత్వం పెంచింది. మహిళా ఆధారిత అనేక పథకాలు, కార్యక్రమాలతో, తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం పురుషులు, మహిళల నిష్పత్తిని సమతుల్యం చేయడంతో మంచిఫలితాలను పొందింది. స్థానిక సంస్థల్లో యాభైశాతం రిజర్వేషన్లు కల్పించింది. స్వయంశక్తితో ఎదగాలని మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి సర్కార్ విహబ్‌ను ఏర్పాటు చేసింది. వ్యాపార అభివృద్ధికి ఎలాంటి తనఖాలు లేకుండా స్త్రీనిధి ద్వారా ఒక లక్షకుపైగా రుణాలు ఇచ్చి ఆర్థిక స్వావలంబనతోపాటు మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి భావించారు. స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు, వారి హక్కులను పరిరక్షించేందుకు గడచిన దశాబ్ద కాలంగా భారీ సంఖ్యలో చట్టాలు రూపుదిద్దుకున్నాయి. అయితే ఈ చట్టాలు సక్రమంగా అమలుకు నోచుకుని ఉన్నట్లయితే భారతదేశంలో మహిళల పట్ల వివక్ష, అత్యాచారాలు ఇప్పటికే ముగిసిపోయి ఉండేవి. కానీ పురుషాధ్యికత విశృంఖలమైన పరిస్థితులు ఈ అద్భుతం ఆవిష్కరణకు అడ్డుపడుతున్నాయి. అయితే ప్రస్తుతం పూర్తిస్థాయిలో కాకపోయినా కొంత మేరకు ఈ చట్టాలు అమలుకు నోచుకుంటున్నాయి. భారతీయ సంవిధానంలో ప్రతి అంశం కూడా మహిళలకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ రూపుదిద్దుకుంది. ఈ విషయమై మహిళలు సంపూర్ణమైన అవగాహనను కలిగి ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది. ●





సోమవారం గుంటూరు సిటీకి విచ్చేసిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసిపుష్పగుచ్చాలు అందజేస్తున్న కలెక్టర్‌ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరీష్ హఫీజ్



న్యాయమూర్తులతో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజీ పార్థసారధి, కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎస్పీ ఆరిఫ్ హఫీజ్

**గుంటూరు, మార్చి 6, ప్రభాతవార్త ప్రతినిధి:**

సోమవారం సాయంత్రం గుంటూరునగరానికి విచ్చేసిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తులు జసిటస్ డివీవీఎస్ సోమయాజులు, జస్టిస్ వి.సుజాత, జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాపలకు రహదారులు మరియు భవనాల శాఖ అతిథిగృహం వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజీ పార్థసారధి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి,జిల్లా ఎసీ ్ప ఆరిఫ్ హఫీజ్, నాల్గవ అదనపు కోర్టు, ఎసీ ్స,ఎస్టీ కోర్టున్యాయమూర్తి రామగోపాల్, రెండవ అదనపు కోర్టున్యాయమూర్తి సత్యవతి, మూడవ అదనపు కోర్టు న్యాయమూర్తి అర్చన, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ రత్నకుమార్, మొదటి అదనపు ముని ్సఫ్ కోర్టు న్యాయమూర్తి మరియు ప్రొటోకాల్ జడ్జి జియావుద్దీన్,



గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రభాకర్‌రెడ్డి, గుంటూరుపశ్చిమ మండలం తహశీల్దార్ సాంబశివరావు పుష్పగుచ్చాలు అందించి సాదరంగా స్వాగతం పలికారు.

# విజయవాడ వార్త



# స్పందన...కు 24 అర్జీలు

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్న కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 6,ప్రభాతవార్త**ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందనలో బాగంగా నేడు మేయర్ రాయన భాగ్య లక్ష్మి, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లు ప్రజల నుండి 24 అర్జీలను స్వీకరించారు. వీటిలో పట్టణ ప్రణాళిక-9 ,ఇంజనీరింగ్-3,




యుసిడి-3,పబ్లిక్ హెల్త్-6,రెవిన్యూ-2,జాయింట్ డైరెక్టర్(అమృత్)-1 అర్జీలను వారు అందుకున్నారు.వీటిని సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్(జనరల్) యం.శ్యామల,అదనపు కమీషనర్(ప్రాజెక్ట్స్)కెవి సత్యవతి,చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు,చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి,ప్రాజెక్ట్ ఆఫీసర్(యుసిడి) శకుంతల,డిప్యూటీ కమీషనర్ (రెవిన్యూ) డి.వెంకటలక్ష్మి,జాయింట్ డైరెక్టర్(అమృత్) డాక్టర్ కెబిఎన్ఎస్ లత,సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్,ఏడిహెచ్ శ్రీనివాస్,మేనేజర్ బి.శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్-30పై ప్రమాదాల నివారణకు స్ప్రింగ్ రోల్స్..

**ఎ కొండూరు, మార్చి 5,** ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం - జగదల్‌పూర్ జాతీయ రహదారి-30పై ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు, చీమలపాడు, ఎ కొండూరు క్రాస్ రోడ్డు వద్ద ఎ కొండూరు ఎస్సై రాజులపాటి అంకారావు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు సోమవారం స్ప్రింగ్ రోల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ జాతీయ రహదారిపై




ట్రాఫిక్ సమస్య మరియు ప్రమాదాల నివారణకు ఈ స్ప్రింగ్ రోల్స్ ఏర్పాటు చేయడం ద్వారా ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఎదురెదురుగా వెళ్లే వాహనాలు ఢీకొనకుండా ఈ స్ప్రింగ్ రోల్స్ ఎంతో ఉపయోగపడతాయని ఎస్సై అంకారావు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్-30 ఎఐ అమిత్, పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్స్ ఆకాష్, బాషా పాల్గొన్నారు.

# ప్లేట్లు,గ్లాసులు వితరణ

**ఆరుగొలనుపేట(చాట్రాయి)మార్చి6,ప్రభాతవార్త**

మండలంలోని ఆరుగొలనుపేట మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న విద్యార్దినీ విద్యార్దులకు ఆ గ్రామానికి చెందిన నందూరి గోపాళకృష్ణ విఠల్‌రావు ప్లేట్లు,గ్లాసులు వితరణగా అందచేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న మండల విద్యా శాఖాదికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు



కావాలంటే దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద పిల్లలకు మద్యాహ్న బోజనం కోసం ప్లేట్లు ,గ్లాసులు షుమారు 15వేలు విలువ చేసేవి అందించటం హర్షణీయమన్నారు. గ్రామాలలో ఇదే పాఠశాలలో చదువుకొని ఉన్నత శిఖిరాలు అధిరోహించిన ప్రతి వ్యక్తి ఆయా పాఠశాలకు తనవంతు సహయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుచ్చకాయల అప్పిరెడ్డి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ పి.శ్రీదేవి, ప్రధానోపాద్యాయులు కె.నాగరాజు, సి.హెచ్,చక్రపాణి, ఉపాద్యాయులు వెల్లంకి రాధామాధవి,డి.విప్లవ్‌కుమార్,టి.రామారావు, జి.శ్రీలక్ష్మి,బి.మౌనిక, డి.వెంకట్రామయ్య,వి.పెద్ద రమేష్, కె.స్వర్ణకుమారి,దాత నందూరి గోపాళకృష్ణ విఠల్‌రావు పాల్గొన్నారు.

# సిటీలో 'సైకిల్ ఫర్ హెల్త్' ర్యాలీ

**గుంటూరు, మార్చి6, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఆరోగ్యకుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం గుంటూరులో సైకిల్ ఫర్ హెల్త్ ర్యాలీని నిర్వహించారు. ఇక్కడి గుండరావుపేట పరిధిలో జరిగిన కార్యక్రమంలో స్థానిక




సోమవారం గుంటూరులో సైకిల్‌ఫర్ హెల్త్ ర్యాలీలో డిఎంహెచ్ఒ డాక్టర్ శ్రవణ్‌బాబు

కార్పొరేటర్ ఏ.పద్మావతి ఈ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ప్రజలు,సిబ్బంది,స్థానిక పాఠశాలల విద్యార్థులుసైకిల్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం షేక్ నబీష అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిఎంహెచ్ఒ డాక్టర్ ఏ.శ్రవణ్‌బాబు మాట్లాడారు.. సైకిల్‌వ్యాయామంతో కేన్సర్ వ్యాధిని అరికట్టవచచన్నారు. అదేవిధంగా అధిక బరువు, అధికరక్తపోటు,మానసిక ఒత్తిడిని అధిగమించటానికి మంచి నిద్ర, ఆనందంగా ఉల్లాసంగా ఉండటానికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాస్, పట్టణ వైద్యాధికారి డాక్టర్ ఎస్‌కె హమీద, జిల్లా మాస్ మీడియా అధికారి ఏ.జయప్రసాద్,స్థానిక ఎఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్యసిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# వాగు పోరంబోకు కబ్జాపై చర్యలు తీసుకోవాలని వినతి

**ప్రత్తిపాడు, మార్చి 6, ప్రభాతవార్త:**

ప్రతి ్తపాడులో గత వేసవిలో జగనన్నకాలనీలకు మెరకల కోసం చెరువు మట్టిని తొలగించటం జరిగిందని, ఇదేఅదనుగా అక్రమార్కులు జగనన్నకాలనీకి ఆనుకుని ఉనన పొలానిన కౌలుకు తీసుకుని ఆ పొలంలో జగనన్నకాలనీకి మట్టి తోలుతున్నచూపి చెరువు మట్టిని భారీగా డంపుచేయటం జరిగిందని అర్జీదారుడు కమ్మ ప్రసాద్ పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఆయన ఫిర్యాదు చేవారు.. కాగా మట్టిని అక్రమంగా డంప్ చేయటాన్ని గ్రామస్తులు ప్రశ్నించారని, అక్రమార్కులు వానాకాలం వస్తున్న కారణంగా ముందుగాచెరువు నుంచి మట్టిని



జగనన్న కాలనీ ఆనుకుని ఉన్న పొలంలో డంప్ చేస్తామని ఈ మట్టిని అవసరానిన బట్టి కాలనీకే తరుగులు ఉన్నచోట తరలిస్తామని చెప్పటంతో ప్రజలు సద్దుమణిగారని పేర్కొన్నారు. ఇది జరిగి 6 నెలల తర్వాత గుట్టుచప్పుడు కాకుండా గ్రామ శివారులో వాగుపోరంబోకు ఆక్రమించి గతంలో చెరువు నుంచి జగనన్నకాలనీకి పొలంలో డంప్‌చేసిన మట్టిని వారు పోరంబోకును పూడ్చి దాన్ని అక్రమార్కులు వాగుపోరంబోకును కబ్జా చేశారని పేర్కొన్నారు. ఈ విధంగా వాగు పోరంబోకు కబ్జాను ఆపాలంటే స్పందన కార్యక్రమలో ప్రసాద్ ఫిర్యాదు చేశారు. దీపిపై స్పందించిన తహశీల్దార్ వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని,వాగు పోరంబోకును స్వాధీనం చేసుకుంటామని తెలిపినట్టు ఆయన పేర్కొన్నారు.

# సహజ వనరుల సద్వినియోగంతోనే అభివృద్ధి

## - పర్యావరణశాస్త్రంలో జాతీయ సదస్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి6, ప్రభాతవార్త:** సహజ వనరుల సద్వినియోగంతోనే సమాజాభివృద్ధి సాధ్యపడుతుందని ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని పర్యావరణ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'సోషియో ఎన్విరాన్‌మెంటల్ ఇష్యూస్ అండ్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు సోమవారం ప్రారంభమైంది. సదస్సుకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి రాజశేఖర్ మాట్లాడుతూ పర్యావరణ సమన్యాయమే సామాజిక న్యాయం అని అన్నారు. సహజ వనరులు అన్నింటిని ఎక్కువగా ఉపయోగించుకోవడం ద్వారానే అభివృద్ధిని సాధించవచ్చుని అభివృద్ధి మానవ




జీవన ప్రమాణాలపై దుష్ప్రభావాలు లేకుండా చేయడం వలన సుస్థిర అభివృద్ధి సాధించవచ్చునని తెలిపారు. అభివృద్ధి చెందిన సాంకేతికతతో వనరుల వినియోగం గరిష్టంగా పెంచడం ద్వారా అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల మధ్య పర్యావరణ సమన్యాయం చేయవచ్చుని ఈదిశగా సదస్సులో పాల్గొని పరిశోధకులు చర్చించాలని తెలియజేశారు. సదస్సు డైరెక్టర్ డా॥పి.బ్రహ్మాజీరావు మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పర్యావరణంలో వచ్చే మార్పులను ముందుగా తెలుసుకుని మానవాళి ఆరోగ్యంపై దుష్ప్రభావాలు చూపకుండా అప్రమత్తం చేయడానికి పర్యావరణ శాస్త్ర రంగంలో జరుగుతున్న పరిశోధనలు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ప్రయోజనకరమని తెలిపారు. మానవుని జీవన ప్రమాణాలు ఎప్పుడూ పర్యావరణ సమతుల్యతతో సరి చూసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య గ ంగాధరరావు మాట్లాడుతూ కార్బన్‌డైఆక్సైడ్, ఓజోన్‌పొర మొదలైన పర్యావరన సమస్యలపై యువ శాస్త్రవేత్తలందరూ ప్రణాళికా బద్ధంగా చర్చించాలని సూచించారు. సదస్సు కార్యనిర్వాహక కార్యదర్శి డా॥ వి.వి.ఎస్.స్వామి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, కీలకోపన్యాసకులుగా హైదరాబాద్ యూనివర్సిటీకి చెందిన ఆచార్య పురేంద్రప్రసాద్ పాల్గొన్న సదస్సు అంశాలను విపులీకరించారు. ఈసదస్సులో ఆచార్య వెంకటేశ్వర్లు, ఆచార్య త్రిమూర్తిరావు, డా॥సుభాషిణీ, డా॥ సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎం లో మహిళా వికాస వారోత్సవాలు

## --నేటి నుంచి గ్రామాల్లో ఉచిత వైద్యఆరోగ్య శిబిరాలు

**మంగళగిరి, మార్చి6,ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల సంక్షేమం,వికాసమే లక్ష్యంగా ఏపి ఎస్ఆర్ఎం యూనివరి ్సటీ వారోత్సవాలను నిర్వహిస్తుంది.ఇందులో భాగంగా 7నుంచి 13వ తేది వరకు గ్రామీణ మహిళల కోసం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది.ఏపి



ఎస్ఆర్ఎం,మంగళగిరి ఎయిమ్స్,కలా ్పకంలోని ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ ఆటమిక్ రీసెర్చ్ (ఐజికార్ )లు సంయుక్తంగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలను నిర్వహించనున్నాయి.ఆయా వివరాలను సోమవారం ఆర ్గనైజింగ్ కమిటీ వెల్లడించింది.మంగళవారం మధ్యాహ్నం జరిగే వారోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా విజయవాడ క్రైమ్స్ అడిషనల్ డిప్యూటీ కమీషనర్ వెంకటరత్నం,ఐజీకార్ రామ్స్ హెడ్ మేనకలు హాజరవుతున్నారు.ఈనెల 8న కురగల్లు హైస్కూల్ ఆవరణలో 9న నీరుకొండ శివాలయం దగ్గర,10న వర్సిటీ ఆవరణలో,11న నిడమర్రు అర్బన్‌లోనూ శిబిరాలు నిర్వహించనున్నాయి.హెల్త్ సెంటర్ బ్రెస్ట్ క్యాన్సర్,గొంతు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలతోపాటు ఈసీజి,బిపి, బ్లడ్ షుగర్ పరీక్షలను ఉచితంగా అందించనున్నార.13న యూనివర్సిటీలో జరిగే ముగింపు వేడుకలకు రాష్ట్ర యూత్ సర్వీసెస్ ప్రిన్సిపాల్ సెక్రటరీ డాక్టర్ జి.వాణిమోహన్,ఐజీకార్ ప్లానింగ్ హెడ్ డాక్టర్ విద్యలు ముఖ్యఅతిధులుగా హాజరవుతున్నారు.గ్రామీణ మహిళలు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలకు హాజరై ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని ఆర్గనైజింగ్ కమిటీ కోరింది.

# వైభవంగా నృసింహుని ఆశ్వవాహనసేవ

**మంగళగిరి, మార్చి 6,ప్రభాతవార్త :**

నగరంలో వేంచేసి యున్న శ్రీ లక్ష్మీనారసింహుని సన్నిధిలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామివారు అశ్వవాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉత్సవానికి కైంకర్యపరులుగా నిడమర్రు గ్రామానికి చెందిన మండేపూడి పానకాలరావు, రూపకళ వ్యవహించారు.ఈ సందర్భంగా ఉత్సవ విశిష్టతను అర్చకులు వివరిస్తూ అశ్వం పాలసముద్రం నందు ఉద్భవించిందని,అశ్వం అంటే



వేగంగా పరుగిడిందని అర్థమని దీనికి ఉచే ్చశ్రవము అని పేరు ఉన్నట్లు చెప్పారు.ఇది దేవలోకపు అశ్వమని,శ్రీనారసింహుని యొక్క అష్టముఖాల్లో అశ్వముఖము కూడా ఉన్నట్లు తెలిపారు.అశ్వము సర్వవిద్యా ప్రధాయిని అని అశ్వవాహనంపై వేంచేసి స్వామివారిని దర్శించిన వారికి జ్ఞానవృద్ధి,విద్యాభివృద్ధి కలుగుతుందన్నారు.అలానే ఇంద్రియాలు,మనస్సు, నిగ్రహించబడి పరమాత ్మ ధా ్యనము పెంపొందించబడుతుందని తెలిపారు.ఆలయ ఈవో రామకోటిరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. సోమవారం రాత్రి 12గంటలకు అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం జరుగుతుంది.

# నృసింహుని ఉత్సవ ఏర్పాట్ల పరిశీలన

**మంగళగిరి, మార్చి 6,ప్రభాతవార్త :** స్థానికంగా జరుగుతున్న నరసింహుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అర్ధరాత్రి జరిగే



స్వామివారి కళ్యాణోత్సవం మంగళవారం జరిగే దివ్య రథోత్సవం బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాపిజ్ ఇతర పోలీస్ అధికారులతో పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో ఆలయ ఈవో రామకోటిరెడ్డి,డిఎస్పీ రాంబాబు,సిఐ అంకమ్మరావు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన బిసి వర్గాలు అన్నిరంగాల్లో ఎదగాలి

## ఏపి రాష్ట్ర బిసి సంక్షేమ సంఘ అభివృద్ధి కార్పోరేట్ చైర్మన్ వీరన్న వెల్లడి

**నూజివీడు, మార్చి 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన బిసి వర్గాల ప్రజలు అన్ని రంగాల్లో ఎదగాలని ఎపి రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న అన్నారు. నూజివీడు పట్టణంలో ఒక వివాహం కార్యక్రమానికి విచ్చేసిన వీరన్న సోమవారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ చాలా మంది కులవృత్తులు, ఇతర సాంప్రదాయ పనుల్లో ఆదాయం ఉన్నా, లేకున్నా కుటుంబాలను పోషించుకుంటున్నారని, అంతేకాకుండా వారి పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్ది మంచి ఉద్యోగ, వ్యాపార రాజకీయ రంగాల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దాలని కోరారు. విద్య ద్వారానే అది సాధ్యం పడుతుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బిసిలు ఇతర అట్టడుగు వర్గాల వారికోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వాటి ఫలితాలను అందరూ అనుభవించాలని కోరారు. ప్రధానంగా పిల్లల చదువుల కోసం కోట్లాది రూపాయలు ప్రభుత్వం ఖర్చుపెడుతుందని, అలాగే బాగా చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందచేసి, ఇతర దేశాల్లో ఉన్న ఉన్నత స్థాయి యూనివర్శిటీల్లో కూడా చదివించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అన్ని వృత్తుల వారికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తూ చేసే పనుల్లో మెరుగైన ఫలితాలు పొందటానికి ప్రభుత్వం కృషి చేస్తుందని వీరన్న తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాదం, వాకిలయ్య, ఎపి హక్కుల పరిరక్షణ సమైక్య వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కూతాడి శ్రీనివాసరావు, భీమవరం యూత్ నాయకులు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్సో కేసులో నిందితునికి ఐదేళ్ళ జైలు,జరిమానా

## 11 మంది సాక్షులను విచారించిన ఎపిపి నాగిరెడ్డి

**విజయవాడ క్రైం,మార్చి 6,ప్రభాతవార్త** మైనరు బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లుగా కంకిపాడు పోలీసులు నమోదు చేసిన కేసులో నిందితుడైన కోలవెన్నుకు చెందిన ధయాన కోటేశ్వరరావు(60)పై నేరం రుజువుకాండంతో ఫోక్సో కోర్టు న్యాయమూర్తి అతనికి ఐదేళ్ళ జైలు శిక్షతో పాటు రూ.5వేల జరిమానాను విధిస్తూ సోమవారం తీర్పు చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోలవెన్ను గ్రామానికి చెందిన 8 సంవత్సరాల మైనరు బాలికను 2015 అక్టోబరు 15న అదే గ్రామానికి చెందిన దయాన కోటేశ్వరరావు బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు.ఫిర్యాదు మేరకు కంకిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం కోటేశ్వరరావుపై కోర్టులో ఛార్జిషీటును దాఖలు చేశారు.ప్రాసిక్యూషన్ తరపున సిఎంఎస్ సిబ్బంది 11 మంది సాక్షులను ప్రవేశపెట్టగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.నాగిరెడ్డి వారిని విచారించారు. విచారణ అనంతరం నేరం రుజువుకావడంతో పై విధంగా జైలు శిక్ష,జరిమానాను విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

# నేడు ఘనంగా షబే బరాత్ పర్వదినం

**ఎ కొండూరు, మార్చి 6, ప్రభాతవార్త :**ఎ కొండూరు మండలంలో ముస్లీం సోదరులు మంగళవారం షాబాన్ పర్వదినం సందర్భంగా షబేబరాత్ రాత్రిని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడానికి ఆయా మస్జీద్ కమిటీల అధ్యక్షులు, ముతవల్లి, మతపెద్దలు ఏరా ్పట్లు చేస్తున్నారు. ఈ షాబాన్ పండుగను ముస్లీంలు పెద్దల పండుగగా భావించి పితృదేవతలకు వారి పేత ఆత్మలకు శాంతి చేకూరాలని, ఆ రాత్రి ఖబర్‌స్థాన్ (గోరీలదొడ్డి)కి వెళ్లి ప్రత్యేక దువా (వేడుకోలు) నిర్వహిస్తారు. గోరీల దొడ్లను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి జన్నతుల్ బఖీగా భావిస్తారు.

# ఫారెస్ట్‌లో అక్రమ మట్టి రవాణా

**ఎ కొండూరు, మార్చి 6, ప్రభాతవార్త :**ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు ఫారెస్ట్ బ్లాక్, కంపార్ట్‌మెంట్ నెంబర్ 150లో జెసిబి'తో ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా మట్టి తోలకాలు చేస్తున్న ప్రాంతాన్ని మైలవరం ఫారెస్ట్ రేంజర్ ఎం.కళ్యాణి, ఎ కొండూరు ఇన్‌చార్జ్ ఫారెస్టర్ బి.నాగజ్యోతి, వినగడ, ఎ కొండూరు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ యాకూబ్ బేగ్, చీమలపాడు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జె.నరసింహారావు'లు మెరుపుదాడి చేసి జెసిబి, 4 ట్రాక్టర్లను సీజ్ చేసి మైలవరం రేంజ్ ఆఫీస్ వద్ద ఉంచినట్లు రేంజర్ కళ్యాణి సోమవారం ప్రెస్‌మీట్‌లో తెలిపారు. జెసిబి యజమానిపై ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు మైలవరం ఫారెస్ట్ రేంజర్ ఎ కళ్యాణి తెలిపారు.

# అంగనవాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

**ఆరుగొలనుపేట(చాట్రాయి)మార్చి6,ప్రభాతవార్త**

ఆరుగొలనుపేటలోని ప్రధాన అంగనవాడీ కేంద్రాన్ని తహిశిల్దారు విశ్వనాధరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లల హాజరుతోపాటు పరిసరాలు పరిశుభ్రతను, పిల్లలకు పెట్టే ఆహరాన్ని కూడా స్వయంగా పరిశీలించారు. నూరుశాతం విద్యార్దులు హాజరు కావటంపై ఆయన అభినందించారు. విద్యార్దులు మంచి పౌషికాహరాన్ని అందిస్తున్నారని అన్ని సెంటర్లు దీనిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన చెప్పారు. పిల్లలు కూడా



క్రమశిక్షణ కలిగి ఉండటం హర్షనీయమన్నారు. పిల్లలకు ఏ రోజు ఎటువంటి ఆహారం అందిస్తున్నారో మెనో కార్డును పరిశీలించి బేషుగ్గా ఉన్నట్లు కితాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూకార్యదర్శి ఆనందరావు, అంగనవాడీ టీచరు జమలమ్మ, ఆయా పి.లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

**పోతనపల్లిలో** మండలంలో పోతనపల్లిలోని అంగనవాడీ సెంటరును మండల పరిషత్ అభివృద్ధి అదికారి మురళీమోహన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సెంటర్లులో మొత్తం 20మంది పిల్లలకు గాను 17మంది హాజరు అయినట్లు ఆయన వివరించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంతోపాటు మెనో ప్రకారం పిల్లలకు ఆహారాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అయితే ఇక్కడ ఒక టీచరు, ఆయా ఉండగా స్వంత భవనం కావల్సి ఉందని దీనిపై ఉన్నతాదికారులకు నివేదిక పంపుతున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా పోతనపల్లి సచివాలయంలో కూడా సిబ్బంది కొరత ఉందని 11మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా కేవలం ఇద్దరు మాత్రమే ఉన్నట్లు ఆయన తెలియచేస్తూ ఉన్నతాదికారులకు నివేదిక సమర్పిస్తున్నట్లు ఆయన వివరించారు.

# ఏఎన్‌యులో 15 నుంచి అకడమిక్ ఎగ్జిబిషన్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి6, ప్రభాతవార్త:** వర్సిటీలో ఈనెల 15 నుంచి 17 వరకు అకడమిక్ ఎగ్జిబిషన్ (విద్యావిషయక ప్రదర్శన) నిర్వహిస్తున్నట్లు కన్వీనర్, సిడిసి డీన్ ఆచార్య కె.మధుబాబు తెలిపారు. అకడమిక్ ఎగ్జిబిషన్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సోమవారం వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. వర్సిటీలోని కళాశాలలు, విభాగాలు, అనుబంధ కళాశాలలు ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొని నూతన ఆవిష్కరణలకు అవకాశాలు పొందాలని, వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి ఎగ్జిబిషన్ అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ప్రిన్సిపాల్స్ ఆచార్య సిద్దయ్య, ఆచార్య స్వరూపరాణి, ఆచార్య సరస్వతీ రాజుఅయ్యర్, డా॥అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సగర నరసింహ భక్తుల పావుకోళ్ళ ఉత్సవం



**మంగళగిరి, మార్చి 6,ప్రభాతవార్త :** మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వామివారి బ్రహోత్సవాల్లో సోమవారం రాత్రి స్వామివారి కళ్యాణం సందర్భంగా దేవాలయం ఆవరణలో సగరుల పావుకోళ్ళ ఉత్సవం ఘనంగా జరిగింది.ఇనుప మేకులు ఉన్న పావుకోళ్ళపై సగర నరసింహభక్తులు భక్తులకు ఆశీర్వచనాలు ఇస్తూ కాగడాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.కృష్ణా,గుంటూరు జిల్లాలకు చెందిన పది బృందాలు ఉత్సవంలో పాల్గొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని తిలకించారు.ఈ కార్యక్రమంలో స్థానిక గంగా భగీరథ సగర సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు,సంఘం నాయకులు జుట్రు ఏడుకొండలు,కటారి విష్ణుమూర్తి,కర్నాటి శివ సత్యనారాయణ,కగ్గా రాజు,దుంపల సోములు,గండికోట అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనంతవరం శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీదేవి



**తుళ్లూరు, మార్చి6, ప్రభాతవార్త:** అనంతవరం కొండపై ఉన్న వెంకటేశ్వరస్వామిని సోమవారం తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పలు ప్రత్యేక పూజలు ఆమె నిర్వహించారు. ఆలయ సిబ్బంది ఎమ్మెల్యే శ్రీదేవికి ఘన స్వాగతం పలికారు. దర్శనాంతరం అర్చకులు ఆశ్వీరచనం అందించగా అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్టు ఎమ్మెల్యే శ్రీదేవి తెలిపారు. ఎమ్మెల్యే శ్రీదేవి వెంట వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

## తుళ్లూరు తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ

**తుళ్లూరు, మార్చి6, ప్రభాతవార్త:** తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి సోమవారం తుళ్లూరు మండల కేంద్రంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.



సోమవారం స్పందన కార్యక్రమం జరుగుతుండడంతో ఎమ్మెల్యే శ్రీదేవి స్వయంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను అక్కడే ఉన్న అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. హరిశ్చంద్రపురం గ్రామంలోని నీటి సమస్యను సోమవారం సాయంత్రం 6 గంటలకల్లా పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఐనవోలు గ్రామంలో ఫిల్టర్ బెడ్ల నిర్మాణం టెండర్ ప్రక్రియ పూర్తయిన పనులు ఇంకా ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. సదరు పనులను త్వరగా చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. రాయపూడి గ్రామంలోని వివిధ రోడ్ల నిర్మాణాలకు మండల పరిషత్ నిధులతో అంచనాలు తయారు చేసి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. తుళ్లూరు గ్రామంలోని 1, 2,3 వార్డులలో మిగిలిపోయిన రోడ్లన త్వరగా పూర్తిచేయాలన్నారు.

## లోకేష్ యువగళం పాదయాత్రకు నిమ్మల సంఘీభావం



**గుంటూరు, మార్చి 6,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు,తెదేపా సీనియర్ నేత డాక్టర్ నిమ్మల శేషయ్య పాల్గొన్నారు.లోకేష్ పాదయాత్ర పీలేరు నుండి కలిపిరి వరకు జరిగిన యువగళం పాదయాత్రలో నారాలోకేష్‌తో నిమ్మల కలసి నడచి పాదయాత్రకు మద్దతు పలికారు.ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ అధికార వైకాపా ప్రభుత్వం లోకేష్ పాదయాత్రకు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు.ప్రజల్లో వైసీపీ ప్రభుత్వం పట్ల వస్తున్న వ్యతిరేకతను గుర్తించిన సీఎం జగన్ ప్రజల్ని చైతన్య పరుస్తున్న తమ యువనేత లోకేష్ పాదయాత్రను అడ్డుకునే కుటిల యత్నాలు చేస్తూనే ఉన్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు.రానున ఎన్నికల్లో వైసీపీని గద్దె దింపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారని స్పష్టంచేశారు.


## కనుల పండువగా విద్యాలక్ష్మీ నారాయణుల కళ్యాణం

**గుంటూరు కల్చరల్, మార్చి 6,ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేటలోని శ్రీఅష్టలక్ష్మీ సమేత లక్ష్మీ నారాయణస్వామి దేవస్థానంలో(అష్టావింశతి) వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం నుండి గురువారం వరకు నిర్వహిస్తున్న క్రమంలో సోమవారం ఉదయం ఆలయ ప్రధానాచార్యులు మర్రిపాటి ప్రసాద్ బృందం ఆధ్వర్యంలో శ్రీచక్రాభిషేకాలు,నిత్యపూజలు అనంతరం భక్తిశ్రద్ధలతో వేదమంత్రాల నడుమ విద్యాలక్ష్మీ,నారాయణుల కళ్యాణం కనులపండువగా జరిగింది.తొలుత కళ్యాణంలో గణపతి పూజ,పుణ్యాహవచనం,కలశస్థపన,రక్షాధారణ,నవగ్రహారాధన,మాంగల్య పూజ వంటి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్న దంపతులచే ఆచార్యులు మంత్రార్థాలను వివరిస్తూ కనుల పండువగా కళ్యాణాన్ని నిర్వహించారు.విద్యాలక్ష్మీ నారాయణుల కళ్యాణమూర్తులకు పుష్పాభిషేకం నిర్వహించారు.మహాహారతి,మంత్రపుష్పం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది.కళ్యాణంలో పాల్గొన దంపతులకు,పేదలకు అన్నప్రసాద వితరణ జరిగింది.ఈ సందర్భంగా మర్రిపాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిరోజు కళ్యాణ అమ్మవార్లకు కుంకుమపూజ సువాసినులచే నిర్వహిస్తున్నామన్నారు.అమ్మవార్ల కళ్యాణాల్లో భాగంగా మంగళవారం ధనలక్ష్మీ నారాయణుల కళ్యాణం వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రత్యేకంగా మంగళవారం సాయంత్రం 1200బంగారు పుష్పాలతో ప్రత్యేకపూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతిరోజు రాత్రి 8గంటలకు ప్రత్యేకంగా విశేష నక్షత్ర హారతి ఉంటుందని,భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి,స్వామివార్ల కృపకు పాత్రులు కావాలని కోరుతున్నామన్నారు.

## ఇల్లాల్ని సత్కరించి...మహిళాదినోత్సవం జరపండి

**గుంటూరు కల్చరల్, మార్చి 6,ప్రభాతవార్త :** అంతర్జాతయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న ప్రతిఇంట్లో తమ భార్యలను అభినందించి ఇంతకాలంగా వారు తమకు,తమ పిల్లలకు అందిస్తున్న సేవలకు కృతజ్ఞత తెలియజేస్తూ వారికి ఒక శాలువాకప్పి సత్కరించాలని అవగాహన సంస్థ పిలుపునిస్తుంది.ఇంట్లో ఉండి ఎన్నోకష్టనష్టాల కోర్చి జీవితాంతం తమకోసం తమ పిల్లల కోసం పాటుపడుతున్న భార్యను ఒక ఉత్తమోత్తమ మహిళామణిగా గుర్తించి సత్కరిస్తే మహిళాదినోత్సవం ఉద్దేశ్యం నేరవేరుతుందని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.అవగాహన సంస్థ ఆధ్వర్యంలో మార్చి 8న ఉదయం 11గంటలకు సంస్థ సీనియర్ సభ్యులు తమ భార్యలతో అవగాహన కార్యాలయానికి వచ్చి సభ్యులందరి సమక్షంలో వారిని సత్కరిస్తారని సంస్థ తెలియజేస్తుంది.సంస్థ సభ్యులు పాటలు,పద్యాలతో అందర్ని అలరిస్తారని సంస్థ తెలియజేస్తుంది.

## అంబేడ్కర్ భవన్‌కు నిధులు కేటాయించండి



**గుంటూరు కలెక్టరేట్, మార్చి 6,ప్రభాతవార్త :** నగరంలో ఉన్న అంబేడ్కర్ భవన్ పునఃప్రారంభించుటకు నిధులు విడుదల చేయించి పనులు ప్రారంభించి అభివృద్ధి చేయాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్,ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు బత్తుల దేవానంద్ విజ్ఞప్తిచేశారు.సోమవారం దళిత సంఘాల నాయకులతో మంత్రి మెరుగ నాగార్జున,ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి కలసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంటనే స్పందించిన మంత్రి మెరుగ నాగార్జున,లేళ్ళ అప్పిరెడ్డి అభివృద్ధి పనులు అతిత్వరలో నిధులు మంజూరుకు కృషిచేసి పునఃప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాగాళ్ళ ప్రకాష్,నల్లపు నీలాంబరం,తాటికొండ నరసింహారావు,బత్తుల వీరాస్వామి,విద్యాసాగర్, స్టాలిన్,కలకవల్లి వినయ్,జొన్నలగడ్డ శ్రీకాంత్,మంచాల జోసఫ్,కట్ట దీనరాజు,తిప్పాబత్తిన గోవిందు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## శివన్న మాటకు జగనన్న నిధులు కేటాయించడం పట్ల ఎస్సీల హర్షం



**తెనాలి, మార్చి 6, ప్రభాత వార్త :** నియోజకవర్గంలో ఎస్సీల స్మశాన వాటికల అభివృద్ధి నిమిత్తం శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ కోరిన వెంటనే రూ. 9కోట్ల మేరా నిధులు కేటాయించడం పట్ల వైఎస్ఆర్‌సిపి ఎస్సీ వర్గీయులు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పలువురు నాయకులు జగనన్నకు జైజైలు పలుకుతూ మంత్రి మేరుగ నాగార్జున, స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్‌లకు పూలదండలతో, దుశ్శాలువాలతో సత్కరించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అక్కిదాసు కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీలోని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గాంధీ ఆశ్రమంలో ఎస్వి యోగా నిర్వాహకుల అన్నదాన సేవలు



**తెనాలి, మార్చి 6, ప్రభాత వార్త :** స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని మహాత్మసేవా శాంతి ఆశ్రమంలో ఎస్వి యోగా సభ్యులు వేపూరి శ్రీనివాసరావు, సరస్వతిలు తమ కుమార్తె శ్రీమోక్ష జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఆశ్రమ వృద్దులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్వి యోగా కన్వీనర్ ఎం.రమణయ్య మాట్లాడుతూ ఎస్వి యోగా సభ్యులు పండుగుల సందర్భంగా, తమ కుటుంబాల్లో జరిగే పంక్షన్‌ల నేపధ్యంలోను వృద్దుల సేవకు ప్రాధాన్యం కల్పించడం ఓ నియమంగా పాటిస్తున్నారని ఇది శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో వేపూరి గోపాలరావు, వై.కోటేశ్వరరావు, పలువురు యోగా సభ్యులు పాల్గొన్నారు.

## పౌరాణిక నటులు ఎం.ఆంజనేయులకు ఎన్టీఆర్ పురస్కారం



**తెనాలి, మార్చి 6, ప్రభాత వార్త :** శకపురుషుని శత జయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక పెమ్మసాని థియేటర్‌లో ఎన్టీఆర్ నటించిన ఆడబ్రతుకు చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. శతజయంతి సత్కారాల పండుగలో భాగంగా ప్రముఖ పౌరాణిక రంగస్థల కళాకారుడు ముతకామి ఆంజనేయులను ఎన్టీఆర్ పురస్కారంతో థియేటర్ కమిటీ ఆధ్వర్యంలో సత్కరించారు. తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు మద్ది మల్లిఖార్జునరావు, పిట్టు విజయ్‌రెడ్డి, అప్పల కిషోర్, తిన్నలూరి కొండయ్య, బొంతా వీరాంజనేయులు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించగా డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, సోమవరపు సాంబశివరావు, గుమ్మడి ప్రసాద్, ఎన్టీఆర్ జగన్, ఎం.రాఘవరావు, కాకుమాను ఉపేంద్ర, ముళ్ళపూడి వెంకట్, ఎస్.రంగారావు, నల్లూరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో ఇంటి స్థలం కోసం సబ్ కలెక్టర్‌కు వినతులు



**తెనాలి, మార్చి 6, ప్రభాత వార్త :** డివిజన్‌లోని ప్రజల సమస్యల సత్వర పరిష్కారం దిశగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమంలో సోమవారం చేబ్రోలు మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన దళిత మహిళ తనకు జగనన్న కాలనీలో ఇంటి స్థలం కేటాయించాలని సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తమకు ఎటువంటి ఆసరా లేదని, ఇద్దరు చిన్న పిల్లలతో రోజువారి పనులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నామని, ఇంటి స్థలం కోసం ఎన్నిసార్లు సచివాయలం చుట్టూ తిరిగినా వారు పట్టించుకోవడం లేదని తమకు స్పందనలోనైనా న్యాయం జరుగుతుందన్న ఆశతో అర్జీ పెట్టుకున్నట్లు ఆ మహిళ తమ సమస్యలను సబ్ కలెక్టర్‌కు వివరించారు. ఈ క్రమంలో సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ విచారణ జరిపి తగు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## పేదలను మరింత పేదలుగా చేస్తున్న ప్రధాని మోదీ

**తెనాలి, మార్చి 6, ప్రభాత వార్త :** దేశ ప్రజల్లోని అభద్రతా బావాన్ని తొలగించి అందరూ సమైఖ్యంగా ఉండాలనే సంకల్పంతో చేపట్టిందే భారత్‌జోడోయాత్ర అని నేటి కేంద్ర పాలకుల ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను నిరశిస్తూ దేశ ప్రజలను ఐక్యం చేసే దిశగా రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్ర ప్రజాక్షేత్రంలో ప్రశంసలు అందుకుందని, నేటి ప్రధాని మోదీ పెత్తందార్లకు దోచిపెడుతూ పేదలను మరింత పేదలుగా మారుస్తున్నారని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి ఆరోపించారు. సోమవారం పట్టణంలోని ముత్తెంశెట్టిపాలెం ప్రాంతంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త డాక్టర్ చందు సాంబశివుడు ఆధ్వర్యంలో నిర్వహించిన జోడోయాత్రలో మస్తాన్‌వలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తేనే అన్ని సామాజిక వర్గాల మధ్య సమైఖ్యత వనగూరుతుందన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రాధాన్యతను ఇచ్చే భారతదేశంలో బిజెపి పాలన వర్గాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఉందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నూరు శశి, దారా రామకృష్ణ, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అష్టలక్ష్మీ ఆలయ రజోత్సవ వేడుకలు

**తెనాలి, మార్చి 6, ప్రభాత వార్త :** స్థానిక కొత్తపేటలో వేంచేసియున్న అష్టలక్ష్మీ అమ్మవారి దేవాలయ రజోత్సవ వేడుకలు సోమవారం అమ్మవారి శోభాయాత్రతో ఘనంగా ప్రారంభమయ్యాయి. అష్టలక్ష్మీ పీఠం సంస్థాపకులు దండి స్వాముల వారి ఆధ్వర్యంలో ఈనెల 8వ తేది వరకు నిర్వహించే ఈ ఉత్సవాల్లో ప్రధానంగా మంగళవారం నిర్వహించే శ్రీషోడసీ యతిపూజ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పీఠాధిపతులు, మాతాజీలు వేంచేయనున్నారని కార్యక్రమ నిర్వాహకులు కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రమణ్యం మీడియాకు తెలిపారు. ప్రధానంగా కాళహస్తిలోని శ్రీసుఖబ్రహ్మ ఆశ్రమం ఉత్తరాధికారి, విద్యావారధి సంపూర్ణానందగిరి స్వామి, నంబూరు కాళీవనాశ్రమం పీఠాధిపతులు శ్రీ చంద్రకాళీ ప్రసాదమాతాజీ, అదే విధంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 25మంది మాతాజీలు, పీఠాధిపతులు ఆలయం నుండి రామకృష్ణ కవి కళాక్షేత్రం వరకు శోభాయాత్రలో పాల్గొంటారని తెలిపారు. బుధవారం అష్టలక్ష్మీ అమ్మవారికి సహస్ర నామార్చన, మహాకుంభాభిషేక పూజలు, అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం విశేషంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగా ప్రారంభ సందర్భంగా ఏర్పాటు చేసిన అష్టలక్ష్మీ అమ్మవారి శోభాయాత్ర పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.

## కొడాలి నాని నోరు అదుపులో పెట్టుకో

**: మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి**

**బెల్లంకొండ, మార్చి 6 ప్రభాతవార్త :** కొడాలి నాని నోరు అదుపులో పెట్టుకోవాలని లేకుంటే తగిన గుణపాఠం చెప్తామని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు వారసుల పేరు చెప్పుకొని గెలుస్తూ వస్తున్న నువ్వు అదే నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీని, ఆ పార్టీని నడించే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును విమర్శించడం తల్లి పాలు తాగి రొమ్ములు మీద గుద్దే సామెత లాగా కోడలి నాని వ్యాఖ్యలు ఉన్నాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నందమూరి కుటుంబం పేరు చెప్పే హక్కు నీకు లేదని ఏనాడో అది కోల్పోయావన్నారు. నీ మీద చంద్రబాబు, లోకేష్ బాబు అవసరం లేదని జరగబోయే 2024 ఎన్నికల్లో నీ మీద తెలుగుదేశం పార్టీ సామాన్య కార్యకర్తను నిలబెట్టి గెలిపించుకుంటామని సవాల్ విసిరారు. నీకు దమ్ము ధైర్యం ఉంటే ఎన్టీఆర్ కుటుంబం పేరు తలుసుకోకుండా బరిలో దిగాలని హెచ్చరించారు. ఓట్ల కోసం ఎన్టీఆర్ కుటుంబం పేరు వాడుకొని ఆ కుటుంబం పేరుతో గెలిచి నువ్వు జగన్‌మోహన్‌రెడ్డి క్రింద కుక్కలా వ్యవహరిస్తున్నావన్నారు. ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత మొదలవుతున్న సందర్భంలో అదే ప్రజలను మైండ్ గేమ్‌తో కొంతమంది వైకాపా నాయకులు టాపిక్ ని డైవర్ట్ చేసేందుకు ఏది పడితే అది నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఇది ప్రతి ఒక్కరూ గమనించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వైకాపా మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్పే మాయమాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని గుర్తుంచుకోవాలన్నారు. రేపు జరగబోయే ఉపాధ్యాయుల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విజయమే జగన్‌మోహన్‌రెడ్డికి గుణపాఠంలా మారనుందని సూచించారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, హత్యలు అధికార అహంకారంతో వైకాపా చేస్తున్న విధ్వాంశాలపై ప్రతి ఒక్కరూ విశ్లేషించుకొని గమనించి మార్పు రావాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ కోరారు.

## మురికిపూడి సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ప్రపంచ దంతవైద్యుల దినోత్సవం

**చిలకలూరిపేట, మార్చి6,ప్రభాతవార్త:** మండలంలోని మురికిపూడి సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో సోమవారం జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి ఆధ్వర్యంలో ప్రపంచ దంతవైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా ప్రముఖ దంతవైద్యుడు పేర్ని కృష్ణమోహన్ పాల్గొని విద్యార్థులకు దంతాల పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు పేస్టులు, బ్రష్‌లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా చిలకలూరిపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు దేవినేని శంకరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి అధ్యక్షురాలు దాసరి ధనలక్ష్మి, గ్రామ సర్పంచ్ రాంబాబు, వైసిపి నాయకులు ఆరుమళ్ల శివ, మురళి, గేరా యాకోబు, సొసైటి ఉపాధ్యక్షులు పొనుగుబాటి బుల్లిబాబు, సభ్యులు బెజ్జంరవి, ఉదయ్, మాజీ ఎజిపి దాసరి చిట్టిబాబు పాల్గొన్నారు.





## నేడు పట్టణంలో పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేత

**చిలకలూరిపేట,మార్చి6,ప్రభాతవార్త:** పట్టణంలో మంగళవారం విద్యుత్ లైన్లు మరమ్మత్తుల కారణంగా టౌన్1 పరిధిలోని రూరల్ పోలీస్‌స్టేషన్ రోడ్, వేలూరి డొంక, తూర్పు దళితవాడ, శారదా హైస్కూల్ రోడ్, కావమ్మగుడి, కొమరవల్లిపాడు, పాటిమీద ప్రాంతాలలో ఉదయం 9గంటలనుంచి మద్యాహ్నం 1.30నిమిషాలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ సోమవారం తెలిపారు. కావున వినియోగదారులందరూ సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## భారీగా తరలి వచ్చిన భక్తజనం..మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు



**చెంఘీస్కాన్‌పేట (యడ్లపాడు) మార్చి 6 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెంఘీస్కాన్‌పేట గ్రామంలోని కొండవీడు కొండలలో వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి 39 తిరుణాలకు భక్తులు విశేషంగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. తిరుణాల సందర్భంగా ఉదయం నుండే స్వామివారికి ప్రత్యేక అకు పూజలు, అభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరించారు. పరిసర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు తమ మొక్కులు నెరవేరిన వారు పొంగళ్ళు పొంగించి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. పరిసర గ్రామాల నుండి చిన్న చిన్న ప్రభలతో చిన్నారులు దేవాలయం వద్దకు చేరుకున్నారు. పలువురు భక్తులు విచ్చేసిన వారికి పులిహోర, మజ్జిగ, లడ్డూ ప్రసాదంగా భక్తులకు పంపిణీ చేసారు. అలయ కమిటి సభ్యులు, పంచాయితీ అధికారులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. రాత్రికి జరిగే భారీ తిరుణాలకు సర్వంసిద్ధంచేస్తున్నారు.

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయంలో విడదల గోపి ప్రత్యేక పూజలు



**యడ్లపాడు, మార్చి 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెంఘీస్కాన్‌పేట పంచాయితీ పరిధిలోని కొండవీడు కొండలలో వెలసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారి దేవాలయంలో స్థానిక పట్టణ వైఎస్అర్‌సీపి నాయకులు విడదల గోపీనాథ్ తదితర నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి 39వ తిరుణాల మహోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలయ అర్చకులు అలయ మర్యాదలతో నాయకులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసారు. అనంతరం దేవాలయ సమీపంలో ఏర్పాటుచేసిన ప్రభలను పరిశీలించారు. అయనతోపాటు మండల, గ్రామ వైఎస్అర్‌సీపి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## శంకర్ కంటి ఆస్పత్రి సేవలు వినియోగించుకోండి

**-పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ లంకా సురేష్‌కుమార్**



**గుంటూరు కల్చరల్, మార్చి 6,ప్రభాతవార్త :** కోస్తా ఆంధ్రప్రదేశ్ లోనే కంటి వైద్య సేవలకు మారుపేరుగా ఉన్న పెద్దకాకాని శంకర్ కంటి ఆస్పత్రిని మరింతగా పేద,మధ్యతరగతి ప్రజలు వినియోగించుకోవాలని ఆస్పత్రి పబ్లిక్ రిలేషన్ అధికారి లంకా సురేష్‌కుమార్ పేర్కొన్నారు.స్థానిక అరండల్‌పేట లోని అవగాహన కార్యాలయంలో జరిగిన సీనియర్ సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న సురేష్‌కుమార్ మాట్లాడుతూ శ్రీకంచి కామకోటి మెడికల్ ట్రస్టు ఆధ్వర్యంలో జన చైతన్న హౌసింగ్ వారు ఉదారంగా ఇచ్చిన నాలుగున్నర ఎకరాల్లో ప్రారంభించబడ్డ ఆస్పత్రి గత 19సంవత్సరాల్లో ఔట్ పేషంటు విభాగంతో పాటు జిల్లా అంధత్వ నివారణ సంస్థ,ఆరోగ్యశ్రీ దాతల సహకారంతో 14లక్షలకు పైగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద మధ్యతరగతి ప్రజలకు కంటి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించి చూపులు అందించిందని తెలియ జేశారు.ఆస్పత్రిని విస్తరీకరణచేసే క్రమంలో మరొక ఒకటిన్నర ఎకరాల స్థలంలో నూతన భవన నిర్మాణాలు జరపబోతున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా ఆస్పత్రి సేవకులు సురేష్‌కుమార్,కాళీప్రసాద్ లను అవగాహన సంస్థ సభ్యులు సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.కార్యక్రమంలో సంగం డైరీ మాజీ అధ్యక్షులు కిలారి రాజన్‌బాబు,ప్రొఫెసర్ రత్నారావు,అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి,అచ్యుత ఇందుశేఖర్,అడ్డగాళ్ళ వెంకట రామారావు,చందు హనుమాయమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీలో కారుణ్య నియామకం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి6, ప్రభాతవార్త:** వర్సిటీలో విధులు నిర్వహిస్తు అనారోగ్య కారణాలతో సీనియర్ అసిస్టెంట్ బి.యం.లలితాంబ మరణించింది. వర్సిటీ నియమాల ప్రకారం ఆమె కుమార్తె బొమ్మిశెట్టి నాగసాయిపద్మజకు కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇచ్చారు. ఈమేరకు సోమవారం వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ నియామకపత్రం అందించారు. ఈసందర్భంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, వికాస అధ్యక్షుడు టి.అనీల్‌కుమార్, కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు, అధికారులు, ఉద్యోగులు నాగసాయిపద్మజకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీకృష్ణ జనరల్ హాస్పిటల్ ప్రారంభం

**మాచర్ల, మార్చి 6ః** మాచర్ల పట్టణంలోని రామాటాకీస్‌లైన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ జనరల్ హాస్పిటల్‌ను సోమవారం ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్‌లో వైద్య పరికరాలను పరిశీలించారు. హాస్పిటల్‌ను నెలకొల్పిన డాక్టర్ గుర్రం రాజశేఖరరెడ్డి, డాక్టర్ అనూషరెడ్డిలను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించేందుకు హాస్పిటల్‌ను ఏర్పాటు చేశామన్నారు. తమ వద్ద కార్డియాలజీ, న్యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, ఆర్థోపెడిక్, డెర్మటాలజీ, సైక్యారిటీ వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామన్నారు. పల్నాడు ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ చైర్మన్ తురకా కిషోర్ ు పాల్గొన్నారు.



# రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన యువకుడు

**కారంపూడి, మార్చి 6 ప్రభాతవార్తః** ప్రాణాపాయంలో ఉన్న తన స్నేహితుడికి రక్తదానం మానవత్వం చాటుకున్నాడు. కారంపూడికి చెందిన శ్రీకాంత్ అనే యువకుడు గురజాల పట్టణంలో ఉన్న తన స్నేహితుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. బి నెగిటివ్ రక్తం కావాలని తన స్నేహితులను కోరడంతో సహృదయంతో గురజాల వెళ్లి రక్తదానం చేశాడు. ప్రతి మానవుడు రక్తం ఇవ్వడం వలన ప్రాణాలు కాపాడుతూ ఆరోగ్యంగా ఉంటారని శ్రీకాంత్ తెలిపారు. శ్రీకాంత్‌ను పలువురు అభినందించారు.



# షాదీఖానాను అందుబాటులోకి తేవాలి

**నరసరావుపేట, మార్చి 6 ప్రభాతవార్త :** షాదీఖానాను ముస్లింలకు సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని, మరమ్మత్తు పనులు నెలలు గడుస్తున్నా పూర్తి కావడం లేదని ఎంఐఎం నాయకులు అన్నారు. సోమవారం నాయకులు మౌలాలి, కరిముల్లా, మస్తాన్‌వలిలు షాదీఖానాను పరిశీలించి మాట్లాడారు. 2019లో రూ.11 లక్షల మిగులు బడ్జెట్ ఉందని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారులు చెప్పారన్నారు. పట్టణంలో 30 వేల మందికి పైగా మైనార్టీలు ఉన్నారని వారు వివాహాలు, ఇతర శుభకార్యాలు చేసుకునేందుకు సరైన వసతి లేదన్నారు. షాదీఖానాలోని మరమ్మత్తు పనులు పూర్తి చేస్తే అటువంటి శుభకార్యాలు నిర్వహించుకునేందుకు ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమాలు నిర్వహించుకునేవారికి ఖర్చు తగ్గడంతో పాటు షాదీఖానాకు ఆదాయం వస్తుందని ఎంఐఎం నాయకులు మౌలాలి, మస్తాన్‌వలి, కరిముల్లాలు తెలిపారు.



# కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**నరసరావుపేట టౌన్, మార్చి 6 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పెంచిన వంట గ్యాస్ సిలెండర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిలెండర్ల ధరలను పెంచిన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. రోడ్డుపై గ్యాస్ సిలెండర్లకు దండలు వేసి పొయ్యి మీద పుల్లలతో వంట చేసి కాంగ్రెస్‌పార్టీ కేంద్ర ప్రభుత్వంపై నిరసన తెలియజేసింది. ఈ సందర్భంగా అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ ప్రైవేటీకరణ పేరుతో దేశ సంపదను ఆదానీ, అంబానీలకు ప్రధాని మోడీ దోచి పెడుతున్నారన్నారు. కోట్లాది మంది ప్రజల సొమ్మును కొంత మంది కార్పొరేట్ శక్తులకు అందిస్తున్నారని తెలిపారు. బిజెపి అక్రమాలపై ప్రజలు పోరాటాలు చేయాలని డిసిసి అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాధాకృష్ణ, యల్లమందారెడ్డి, చంద్రపాల్, భాష, విజయ, కృష్ణ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.




# ఈశ్వర్‌లో విజయవంతంగా వర్క్‌షాప్

**నరసరావుపేట, మార్చి 6 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ విద్యార్థులకు ఆటోక్యాడ్ సాఫ్ట్‌వేర్‌పై వారం రోజుల నుండి నిర్వహిస్తున్న వర్క్‌షాప్‌ను సోమవారం ముగించారు. ట్రైనర్ బ్రహ్మేష్, కళాశాల కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షరీఫ్, ప్రిన్సిపాల్ పి.నాగమల్లేశ్వరరావు ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు ఇటువంటి వర్క్‌షాపుల ద్వారా ఎంతో మేలు జరుగుతుందన్నారు. విద్యార్థులు ఉపాధి అవకాశాలు అందుకునేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆటోక్యాడ్ పరికరాలు ఉపయోగించి భవనాల నిర్మాణం, ఆకృతి ఏ విధంగా తయారు చేయాలో విద్యార్థులు తెలుసుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులను, ట్రైనర్‌లను ఈ సందర్భంగా ఛైర్మన్ షేక్.మీరావలి అభినందించారు.

# అన్నదాతలకు కలెక్టర్ అభినందన

**నరసరావుపేట, మార్చి 6 ప్రభాతవార్త :** ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమానికి హాజరయ్యే ఫిర్యాదుదారులకు అన్నదానం నిర్వహిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు బత్తుల మురళి, పట్టణ ప్రముఖులు మద్ది రామబ్రహ్మానందరావును కలెక్టర్ ఎల్.శివశంకర్, జాయింట్ కలెక్టర్ జె.శ్యామ్‌ప్రసాద్‌లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి సోమవారం పలు ప్రాంతాల నుండి తమ సమస్యలను తెలియజేసేందుకు జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు రావడం జరుగుతుందన్నారు. పలు ప్రాంతాల నుండి వచ్చే వారికి ఆర్థికభారం పడకుండా అన్నదానం చేయడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఏర్పడిన నాటి నుండి క్రమం తప్పకుండా నిర్వహించడం సంతోషమని కలెక్టర్ ఎల్.శివశంకర్ పేర్కొన్నారు. బత్తుల మురళి మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజాసేవే పరమావధి : ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట, మార్చి 6 ప్రభాతవార్త :** ప్రజాసేవే పరమావధిగా ఉన్న రాజకీయ నాయకులకు సమాజ సేవలోనే సంతృప్తి ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. త్రికోటేశ్వరస్వామి తిరునాళ్ళ మహోత్సవం సందర్భంగా వివిధ వార్డుల్లో నిర్మించిన ప్రభల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాజకీయాలు విమర్శలు, ఆరోపణలకు మాత్రమే పరిమితం కాకూడదన్నారు. ఆపదలో ఉన్న వారికి చేయూతను అందించాలన్నారు. ప్రజలు కోరుకుంటున్న పాలన అందిస్తేనే ఆ ప్రభుత్వం కొనసాగగల్గుతుందన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రతిపక్షాలు చేసే విమర్శలు పూర్తిగా అసత్యమైనవిగా తెలిపారు. ఏ ఆధారం లేకుండా ఉద్దేశపూర్వకంగా చేసే ఆరోపణలు, ప్రచారాలు ప్రజాక్షేత్రంలో నిలబడవని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్వాహకులను సత్కరించారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ప్రజలకు మంచి జరిగితే టిడిపికి కడుపుమంట

## : ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట, మార్చి 6 ప్రభాతవార్త :** ప్రజలకు మంచి జరిగితే నరసరావుపేట నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకి కడుపుమంట అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 14వ వార్డు పరిధిలోని కంభంపాలెం, వంశీటవర్స్, ఏ-1 కన్వెన్షన్ హాలు తదితర ప్రాంతాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా సంబంధిత ప్రభుత్వశాఖల అధికారులకు ఆదేశాలిచ్చారు. అదే విధంగా ఆర్థికపరమైనటువంటి అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేసి టెండర్లు పిలవాలని ఈ సందర్భంగా సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజలకు గతంలో ఏ ముఖ్యమంత్రి, ఏ పార్టీ మేలు చేయని విధంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. దేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్ నిలిచారన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను నేరుగా అందిస్తున్నారన్నారు. టిడిపి వలే ఎక్కడా అవినీతి, అక్రమాలకు స్థానం లేకుండా పాలన సాగుతుందన్నారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా నేరుగా లబ్దిదారులకే ప్రభుత్వ సొమ్ము అందించడం జరుగుతుందన్నారు. స్థానిక నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కనీస అవగాహన లేకుండా నోటికి ఇష్టానుసారంగా మాట్లాడటం అలవాటుగా మారిందన్నారు. ఇటువంటి వారు రాజకీయాలలో పనికిరారని తెలిపారు. ప్రజలకు మంచి జరగాలంటే ప్రభుత్వ పాలనలో ఏవైనా లోపాలు ఉంటే తెలియజేసే వారు ఉండాలన్నారు. అధికార దాహంతో పదేపదే విమర్శలు చేసే వారిని ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. ఎక్కడా ఎటువంటి ఆధారాలు చూపలేని వారు నరసరావుపేటతో పాటు పల్నాడు జిల్లాలోనూ ఏదో జరిగిపోతున్నట్లు మాట్లాడటం, తమ పార్టీ అధినేత వద్ద మార్కులు వేయించుకునేందుకు పిచ్చి ప్రకటనలు, కార్యక్రమాలు చేస్తూ జోకర్లుగా మారారని ఎమ్మెల్యే గోపిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులతో పాటు పార్టీ నాయకులు మాగులూరి రమణారెడ్డి, మద్దిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విశ్వజనని ఫౌండేషన్ చైర్మన్‌కు సత్కారం

**నరసరావుపేట టౌన్, మార్చి 6 ప్రభాతవార్త :** నరసరావుపేటలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గానలహరి, సినీ సంగీత విభావరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్వజనని ఫౌండేషన్ ఛైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందంను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. రాజమండ్రి పుష్కర ఘాట్ వద్ద జరిగిన కార్యక్రమంలో వేదికపై సమాజంలోని పలువురు ప్రముఖులను సత్కరించారు. సమాజానికి నిస్వార్థమైన సేవలను అందిస్తున్న వారిని గుర్తించి అవార్డులను ప్రధానం చేశారు. ప్రముఖులు వెంకటరత్నం, విఠల్, ఉదయ్‌భాను, శారదా, మేడపాటి షర్మిలారెడ్డి, శ్రీలక్ష్మి తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొని అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి గౌరవించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.




# డ్రగ్స్ దుర్వినియోగాన్ని అరికట్టాలంటూ ర్యాలీ

**నరసరావుపేట, మార్చి 6 ప్రభాతవార్త :** ఎంఏఎం ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సైకో ట్రోఫిక్ మందుల దుర్వినియోగాన్ని అరికట్టాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు. జాతీయ ఫార్మసీ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది మహాదేవ లాల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఫార్మసీ దినోత్సవం జరుగుతుందన్నారు. ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆయన పుట్టిన రోజును జాతీయ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఇలాంటి అవగాహన ర్యాలీలతో ప్రజలకు ఎంతో మంచి జరుగుతుందని ఛైర్మన్ శేషగిరిరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాదరావు, లక్ష్మణరావు, చేగు కార్తీక్, నాగరాజా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రేషన్ మాఫియాను అరికట్టాలి

**నరసరావుపేట, మార్చి 6 ప్రభాతవార్త :** రేషన్ మాఫియాను నియోజకవర్గంలో అరికట్టాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ల్యాండ్, శాండ్, మైన్, వైన్ రంగాలలో అధికారపార్టీ నాయకులు దోచుకుంటు న్నారని తెలిపారు. అది చాలక పేదల బియ్యాన్ని సైతం అమ్ముకుంటున్నారని, రేషన్ బియ్యాన్ని అక్రమంగా తింటున్నారని తెలిపారు. గతంలో స్వప్న ట్రేడర్స్, కామధేను ట్రేడర్స్ వంటి రైస్‌మిల్లులపై ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. పెదరెడ్డిపాలెం గ్రామం వద్ద రేషన్ తరలిస్తున్న వాహనం చిన్నారిని బలిగొందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్‌ను పదే పదే మారుస్తున్నారని, మున్సిపాల్టికి పన్నుల రూపంలో రూ.8 కోట్లు ఆదాయం వస్తుందన్నారు. అధికారపార్టీ నాయకులు తమకు సహకారం అందించకపోతే వారిని బదిలీ చేయిస్తున్నారని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆరోపించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ఉదారతను చాటుకున్న కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్

**సత్తెనపల్లి, మార్చి 6 ప్రభాతవార్త :** పట్టణంలోని 24వ వార్డుకు చెందిన కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ ఉదారతను చాటుకున్నారు. ప్రతి నెలలో కౌన్సిలర్‌గా తనకు వచ్చే గౌరవ వేతనాన్ని ఒక పేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్నారు. తన వార్డుకు చెందిన పులిపాటి వెంకటేశ్వర్లు కుటుంబానికి సోమవారం తన వేతనాన్ని అందించారు. తన వెంట నడిచే ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆర్థిక సహాయం చేస్తున్న అచ్యుత శివప్రసాద్‌ను ఈ సందర్భంగా పార్టీ నాయకులు నవీన్, సాయి, నరసింహారావు, జగన్‌మోహన్‌రావు, పుల్లారావు, నరసింహారావు, ప్రసాద్ తదితరులు అభినందించారు.



# గీతాంజలి స్కూల్‌లో ఉమెన్స్ డే వేడుకలు

**వినుకొండ, మార్చి6, ప్రభాతవార్త:** స్థానిక గీతాంజలి స్కూల్ నందు ఉమెన్స్ డే వేడుకలు ఘనంగా ప్రారంభించారు. ప్రిన్సిపల్ టి. కృష్ణవేణి మాట్లాడుతూ స్త్రీని గౌరవించడం అందరి బాధ్యత అని ఈ నెల 8వ తేదిన ఉమెన్స్ డే పురస్కరించుకొని విద్యార్థుల మాతృమూర్తులకు వివిధ రకాల ఆటల పోటీలు రెండు రోజులు నిర్వహిస్తునట్లు తెలిపారు. విజేతలకు ఉమెన్స్ డే రోజు బహుమతులు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వై.ఎల్ కిషోర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# లారీ-ద్విచక్రవాహనం ఢీ ఇద్దరు వ్యక్తులు మృతి

**వినుకొండ, మార్చి6, ప్రభాతవార్త:** లారీ-ద్విచక్రవాహనం ఢీ కొన్న సంఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన మండ లంలోని చీకటీగలపాలెం గ్రామ మోడల్ స్కూల్ వద్ద కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. నర్సరావుపేట మండలం మురికిపూడి గ్రామనికి ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై మార్కాపురం వైపు వెళ్తుండగా వినుకొండ వైపు వస్తున్న లారీ ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగింది. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.

# దేవస్థానం కళ్యాణ మండపం నిర్మాణంకు మాజీ ఎమ్మెల్యే మక్కెన భారీ విరాళం

**వినుకొండ, మార్చి6, ప్రభాతవార్త:** నూజెండ్ల మండలం మదమంచిపాటి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం కళ్యాణ మండపం నిం ్మాణానికి వినుకొండ మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లిఖార్జునరావు రూ. 10,00116 విరాళం ప్రకటించారు. దేవస్థానం సేవా సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న ఇటువంటి మంచి పనికి తన తండ్రి మక్కెన చిన్నరామయ్య జ్ఞాపకార్థం ఆర్థిక సాయం ప్రకటించడం ఆనందంగా ఉందని మక్కెన అన్నారు. ఆలయ అభివృద్ధి తన వంతు సహాయ, సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు.



# నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

**దాచేపల్లి, మార్చి 6, ప్రభాతవార్త:** గత కొంతకాలంగా సమీక్షల పేరుతో పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి ఉపాధ్యయులను ముఖ్యంగా మహిళ ఉపాధ్యయులను అసభ్య పదజాలతో దూషిస్తూ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడాన్ని ఖండిస్తూ సోమవారం స్థానిక యూటిఎఫ్ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. డిఈఓ ఉపాధ్యాయులను మానసికంగా ఆందోళనకు గురి చేస్తున ౨ ఈ పరిస్థితుల్లో పల్నాడు జిల్లా ఉపాధ్యాయ సంఘాలన్ని గౌరవ కలెక్టర్ కు డిఈఓ గురించి మెమోరాండం ఇవ్వడం జరిగింది.అందులో భాగంగా ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమ కార్యాచరణ ప్రకటించాయి.సోమవారం,మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావడం,మార్చి 9,10 తేదిలలో యంఆర్‌సి ఎదుట నిరసన,మార్చి 11,12,13 ప్రాంతీయ సమావేశాలు,మార్చి 14 వతేదిన పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నా చేయాలని నిర్ణయించడం జరిగింది.ఈ క్రమంలో దాచేపల్లి మండల యూటిఎఫ్ కార్యాలయం నందు ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపడం జరిగింది.మరియు మండలంలోని ఉపాధ్యాయులందరూ విధులకు నల్ల బ్యాడ్జీలతో హాజరైనారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

## ముగ్గురికి తీవ్ర గాయాలు

**మాచర్ల క్రైం, మార్చి 6 ప్రభాతవార్తః** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మాచర్ల పట్టణంలో సోమవారం రాత్రి జరిగింది. మాచర్ల పట్టణానికి చెందిన నేలపాటి ప్రదీప్ (20) తన తల్లితో కలిసి గుంటూరులో జీవిస్తూ చిలకలూరిపేటలోని ఓ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నాడు. ఓ యవతిలో కలిసి ద్విచక్ర వాహనంపై మాచర్ల పట్టణానికి వచ్చి తిరిగి వెళ్తున్నారు. పట్టణంలోని నెహ్రూనగర్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొన్నాయి. ఆ ద్విచక్ర వాహనంపై మండలంలోని జమ్మలమడకు చెందిన పేర్ల అశోక్, గురజాల మండలం గొట్టిముక్కలకు చెందిన పెద్దింటి దావీదులో వస్తున్నారు. ఈ సంఘటనలో ప్రదీప్ అక్కడికక్కడే అక్కడికక్కడే మృతిచెందాడు. ఆ నలుగురిని మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికత్స నిమిత్తం గుంటూరుకు తరలించారు. యువతికి సంబంధించిన సమాచారం తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేశారు.



సంఘటనా స్థలంలో ప్రదీప్ మృతదేహం

# పేకాట స్థావరంపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులు దాడి

గురజాల, మార్చి 6 ప్రభాతవార్తః పట్టణంలోని జగనన్న కాలనీ సమీపంలోని పేకాట శిబిరంపై సోమవారం స్పెషల్ బ్రాంచ్ పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 26,700 నగదు స్వాధీనం చేసుకున్నారు.

# వైసీపీలో వర్గపోరు

**వెల్దుర్తి, మార్చి 6 ప్రభాతవార్తః** వెల్దుర్తి మండలం వైసీపీలో వర్గపోరు భగ్గుమంది. మండలంలోని శిరిగిరిపాడుకు చెందిన ఏకుల మర్రెడ్డి అనే వ్యక్తిని ఆదివారం రాత్రి వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు స్కార్పియో వాహనంతో వెనుకగా వచ్చి ఢీకొట్టి కర్రలతో దాడి చేసినట్లు సమాచారం. గాయాలపాలైన మర్రెడ్డిని మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం నరసరావుపేటను తరలించారు. గత జనవరి 26వ తేదీన వైసీపీకి చెందిన ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఇందుకు సంబంధించి ప్రతిదాడి చేసినట్లు తెలుస్తోంది.

# బడుగు, బలహీన వర్గాలకు అండగా వైకాపా

**గురజాల, మార్చి 6 ప్రభాతవార్తః** బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉండేది ఒక్క వైసీపీ మాత్రమేనని శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 9వ వార్డులో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిం చారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఇంటింటికి తిరిగి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడూ పేదలకు అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మురళీధరరెడ్డి, సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైస్ చైర్మన్‌లు బడేజాని, మన్యం ప్రసాద్, మండల కన్వీనర్ గాంధీ, పట్టణ కన్వీనర్ అన్నారావు, వైసీపీ నేతలు కర్రా చిన కోటేశ్వరరావు, నాగుల్ మేస్త్రి, నాసర్ సైదా,కౌన్సిలర్లు బండి రవి, షేక్ సుభాని పాల్గొన్నారు.



# గృహంలో చోరీ

**మాచర్ల, మార్చి 6 ప్రభాతవార్తః** మాచర్ల పట్టణంలోని రోప్‌వే కాలనీలో సోమవారం మధ్యాహ్నం ఓ గృహంలో దొంగలు పడ్డారు. భాగం లక్ష్మీ అనే మహిళ ఒంటరిగా ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. రోజు మాదిరిగా సోమవారం వ్యవసాయ కూలీ పనులకు వెళ్లింది. సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా తలుపుల తాళాలు పగులకొట్టి ఉండడాన్ని గుర్తించింది. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ బాలకృష్ణ సంఘటనా ప్రాంతానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేశారు. రూ. 2 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, రూ. 70 వేల నగదు అపహరణకు గురైనట్లు బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది.

# శర్వానంద్ 35 మూవీ అనౌన్స్‌మెంట్



శర్వానంద్.. తనగత చిత్రం ఒకే ఒక జీవితం మూవీతో అందరికీ ఎమోషనల్ ట్రీట్ ఇచ్చారు.. ముందుగా అదనపు కేలరీలను కోల్పోవటానికి షార్ప్ ఫిజిక్ ని బిల్డ్ చేసుకోవటానికి కొంత విరామం తీసుకున్నారు. రెగ్యులర్ స్టఫ్ చేయకూడదని కూడ నిర్ణయించెకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా అనౌన్స్ చేసిన శర్వానంద్ 35వ చిత్రం ఒక యూనిక్ పాయింట్‌తో ఫ్యూచరిస్టిక్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది.. టాలెండెట్ ఫిల్మ్ మేకర్ శ్రీరామ్ ఆదిత్య స్టైలిష్ బెస్ట్ లుక్‌లో శర్వానంద్‌ను ప్రజెంట్ చేయనున్నారు. న్యూస్ పేపర్ యాడ్‌లా రూపొందించబడిన పోస్టర్‌లో శర్వా ఫంకీ, స్లీక్ ఎలిగెంట్‌గా కన్పిస్తున్నారు.. ఇది చాలా ఇంట్రెస్టింగ్ కాంబినేషన్.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టీజీ విశ్వప్రసాద్ , శర్వా 35ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ప్రస్తుతం చిత్రీకరణ సాగుతోంది.. మరిన్ని వివరాలను మేకర్స్ త్వరలో తెలియజేయనున్నారు.

# 'కస్టడీ' డబ్బింగ్ ప్రారంభం

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లోరూపొందుతున్న తెలుగు, తమిళ చిత్రం కస్టడీ.. శ్రీనివాస సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఇటీవలే షూటింగ్ పూర్తిచేసుకుంది.. ప్రస్తుతం యూనిట్‌పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ఉంది..



తాజాగా కస్టడీ డబ్బింగ్ పనులు స్టార్ట్ అయ్యాయి.. ఈసందర్భంగా నాగచైతన్య స్టూడియోలో డబ్బింగ్ చెబుతున్న ఫోటోను షేర్ చేశారు. నాగ చైతన్య డబ్బింగ్ మొదలుపెట్టారు. త్వరలోనే ఎక్స్‌యిటింగ్ టీజర్ అప్‌డేట్..అంటూ మేకర్స్ రప్రకటించారు. ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిసోత ంది. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. అరవింద్‌స్వామి ఇందులో విలన్‌గా కన్పించనున్నారు.. ప్రియమణి పవర్‌ఫుల్ లుక్‌లో కన్పించనున్నారు. నాగచైతన్య కెరీర్‌లోనే అత్యంత ఖరీదైన చిత్రాల్లో కస్టడీ ఒకటి.. పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. ఈఏడాది మే 12న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది.

# 'రావణాసుర' స్టైలిష్ టీజర్



మంచి క్రైమ్ థ్రిల్లర్‌ను చూడటం కోసం ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు ప్రేక్షకులు.. థ్రిల్లర్స్ మెదడుకు కూడ పదును పెడతాయి.. మాస్ మహా రాజా రవితేజ రావణాసుర మొదటి పూర్తి క్రైమ్ థ్రిల్లర్‌ని ప్రయత్నించారు.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. టైటిల్‌తోనే క్యూరి యాసిటీని సృష్టించి హీరోలు లేరనే ట్యాగ్‌లైన్‌తో రవితేజ మంచివాడా, చెడ్డ వాడా? అనే ఆసక్తిని మరింత పెంచింది.. మేకర్స్ తాజాగా టీజర్‌తో ముందుకు వచ్చారు. టీజర్ రవితేజను మల్టీపేడెడ్ క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేసింది.. ఒక నేరస్తుడు ఒక అమ్మాయిని వెంబడించ్ ‌డంతో టీజర్ ప్రారంభమవుతుంది... తర్వాత ఫ్రేమ్‌లో ఒక అమ్మాయి శరీరం మొత్తం రక్తంతో విగతజీవిగా పడి ఉన్నట్టు చూపిస్తుంది... ప్రతి క్రిమినల్ వాడు చేసిన క్రైమ్ మీద వాడి సంతకం వదిలేసి వెళ్లిపోతాడు.. ఆ సంతకం కోసం వెతకండి.. అంటూ హత్య కేసును ఛేదించే అధికారిఆ పాత్రలో జయరామ్ చెప్పిన డైలాగ్ మరింత క్యూరియాసిటీని పెంచింది. రరవితేజ పాత్రలో చాలా షేడ్స్ ఉన్నాయి.. తన ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫామెన్స్‌తో అలరించారు. రవితేజ ఎనర్జీకి మారుపేరు.. రావాణాసురుడిగా నెక్స్ట్ లెవల్ పెర్ఫామెన్స్ ఇచ్చారు.. తెరపై రవితేజను అలా చూడటం కనువిందుగా ఉంది.. టీజర్‌లో సుశాంత్ లిమిటెడ్ స్క్రీన్ టైం పొందినప్పటికీ ఇంపాక్ట్ చూశాడు.. జయరామ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా ఆకట్టుకున్నారు. రవితేజ సరికొత్త గెటప్‌లోకన్పించారు. అభిషేక్ పిక్చర్స్, ఆర్టీ టీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ నిర్మించారు. నిర్మాణ ప్రమాణాలు ఫస్ట్‌క్లాస్‌గా ఉన్నాయి.. ఏప్రిల్ 7న థియేట్రికల్ విడుదలకు ముందు రాబోయే రోజుల్లో మరిన్ని ప్రమోషన్ మెటీరియల్‌ను అందించబోతున్నట్టు తెలిపారు.

# చిల్లర ప్రయత్నాలు మానుకోండి: 'బలగం' వివాదంపై వేణు



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింభిస్తూ రూపందిన చిత్రం 'బలగం'.. ప్రియదర్శి , కావ్యా కళ్యాణ్‌రామ్, సుధాకర్ రెడ్డి, జయరామ్, మురళీధర్ తదితరులు నటించారు. దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వేణు ఎల్దండి దర్శకత్వంలో హర్షిత్, హన్షిత నిర్మించారు. ఈచిత్రం మార్చి3న థియేటర్లలో విడుదలైంది.. హిట్ టాక్ అందుకుంది.. కాగా ఈసినిమా కథ నాదంటూ పాత్రికేయుడు గడ్డం సతీష్‌అనే వ్యక్తి మీడియా ఎదుట ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై చిత్ర దర్శకుడు వేణు మాట్లాడారు.. తెలంగాణలో పెళ్లైనా, చావైనా పండుగే అన్నారు. చేదు నోరు అనే కాన్సెప్ట్ తెలంగాణలో ఉంటుందని, ఎందుకంటే బాధల్లో ఉన్నవాళ్లకు ఇంత మందుతాపించి వారి బాధను పంచుకుంటామనేది కాన్సెప్ట్ అన్నారు ఇది తెలంగాణ సంస్కృతిలో భాగం అన్నారు. తెలంగాణలో బుడగ జంగమలు అనేవాళ్లు మన పెద్దలు చనిపోయినపుడు పాట పాడుతుంటారని, చనిపోయిన వ్యక్తితోఉన్నఅనుబంధాన్ని జంగమలు చెప్పించి పాట పాడించుకున్నారన్నారు. ఇదొక గొప్పగా అన్పించే విషయం అన్నారు.దీన్ని నేనుచెప్పాలను కున్నానని అన్నారు . ఇపుడొవరో సతీష్‌గారని వచ్చారు. ఇపుడు బలగం కథ తనదని అంటున్నారని అన్నారు. ఆయనెవరో తెలియదని, ఇది తెలంగాణ సాంప్రదాయమన్నారు. ఇది చిరిత్ర మనకు ఇచ్చిందన్నారు. ఎవరి సొత్తూ కాదన్నారు.నా సినిమా కథను, సతీష్‌గారి రాసిన కథను చదివి మాట్లాడండి అని అన్నారు. ఈసినిమాను రాసింది, డైరెక్టర్‌ను నేనే అని చెబుతూ ఏదైనా ఉంటే నాతో మాట్లాడాలి కానీ, పెద్ద నిర్మాతను అబాసు పాలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి చరిత్రను మనకు ఇచ్చిన అంశంపై ఎవరైనా సినిమాలు చేయవచ్చని, కానీ చిల్లర బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. ఈవ్యవహారంపై తానే చట్టపరంగా వెళ్దామని నిర్ణయించుకున్నానని, దిల్‌రాజుగారిని మధ్యలోతీసుకొస్తే ఊరుకోనని అన్నారు.



# యంగ్‌టైగర్ ఎన్టీఆర్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కన్ఫర్మ్

ఆర్ఆర్ఆర్ వంటి పాన్‌ఇండియా సినిమాతో సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ సాధించిన ఎన్టీఆర్ ఇపుడు ఆస్కార్ వేడుకలోల పాల్గొనటానికి అమెరికా వెళ్లారు. ఈయన నెక్స్ట్ మూవీ ఎన్టీఆర్30పై భారీ అంచనాలున్నాయి. ఎన్టీఆర్‌హీరోగా ప్రముఖ దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో ఈచిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే.. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై కొసరాజు హరికృష్ణ, సుధాకర్‌మిక్కిలినేని ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు. దీనికి సంబంధించి మేకర్స్ మరో అప్‌డేట్ ఇచ్చారు. ఎన్టీఆర్ సరసన బాలీవుడ్‌బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సోమవారం జాన్వీకపూర్‌పుట్టినరోజు సందర్భంగా.. మేకర్స్ ఈవిషయాన్ని వెల్లడించారు.. ఈమేరకు పోస్టర్‌ను విడుదలచేశారు.. మార్చి నెలలోనే సినిమాను లాంఛనంగా ప్రారంభించి, షూటింగ్‌నుకూడ స్టార్ట్ చేయనునానరు. అభిమానులు, ప్రేక్షకులు మెచ్చేలాఅన్ని హంగులతో సినిమానురూపొందించి వచ్చే ఏడాది ఏప్రిల్5న విడుదలచేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. తెలుగు, హిందీ, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో విడుదల చేయనున్నారు.. అనిరుధ్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.



న్యూ ఈవెంట్ లుక్ మహేష్‌బాబు, నమ్రత శిరోద్కర్

# సిఎస్ఐ సనాతన్ .. అద్భుతమైన థ్రిల్లర్ :

మాచాగంటి ప్రొడక్షన్ బ్యానర్‌లోమొదటి ప్రాజెక్టుగా వస్తున్న చిత్రం సిఎస్ఐ సనాతన్. ఇది ఓ థ్రిల్లర్ మూవీ అని మేకర్స్ తెలిపారు.. ప్రస్తుతం థ్రిల్లర్ సినిమాల ట్రెండ్ బాగా నడుస్తోందన్నారు.. ఈచిత్రంలో ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్ వాల్లు ఎలా నేర నిర్ధారణ చేస్తారు. వారి ఇన్వేస్టిగేషన్ ఎంత క్షుణ్ణంగా ఉంటుందనే పాయింట్‌ను దర్శకుడు శివశంకర్ దేవ్ చెప్పినపుడు నాకు చాలా బాగా నచ్చిందని నిర్మాత అజయ్ శ్రీనివాస్ అన్నారు.. ఇలాంటి సినిమాకు ఆది సాయికుమార్ లాంటినటుడైతే బాగుంటుందని భావించి ఆయన కోసం చాలా కాలం వెయిట్ చేయటం జరిగిందన్నారు.. ఆది సాయి కుమార్‌కు ఈ మూవీ చాలా పెద్ద విజయం ఇస్తుందని కచ్చితంగా చెప్పగలను అని అన్నారు. ప్రతిపాత్రకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. సంగీత దర్శకుడుగా అనీష్‌సోలోమాన్‌ను తీసుకోవటం జరిగిందన్నారు.. కేవలం ఇన్వెస్టిగేషన్ మాత్రమే కాదని ప్రస్తుతం ఇండియాలో చాలామందిని సర్‌ప్రైజ్ చేసిన ఓ



పెద్ద స్కామ్‌కు సంబంధించిన ఇష్యూ కూడ ఉంటుందనానరు.. ఈచిత్రాన్ని మార్చి 10న విడుదల చేస్తున్నామని తెలిపారు.. అవుట్‌పుట్ బాగా వచ్చిందన్నారు.. ఈ మూవీ తర్వాత దీనికి సీక్వెల్‌ను కూడ ప్లాన్ చేస్తున్నామని అన్నారు.

# 'ట్రెండ్ మారినా ఫ్రెండ్ మారడు'

యు.మేఘనాద్, ఎం. లోకేష్‌కుమార్ సమర్పణలో ఎల్ఓఎల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఇంద్ర, కోమల్ నాయర్,దీపు, స్వాతి శర్మ, ఇమ్రాన్, సీతల్ బట్ నటీనటులుగా లక్ష్మణ్ జెల్ల దర్శకత్వంలో చంద్రాస్ చంద్ర, డాక్టర్ విజయ రమేష్‌రెడ్డి సంయుక్తంగా నిర్మించిన చిత్రం ట్రెండ్‌మారినా ఫ్రెండ్ మారడు... మోషన్ లోగోను లాంచ్ చేశారు. ఎపి అడిషినల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి , తెలంగాణ ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ కూర్మాచలం, టిఎఫ్‌సిసి చైర్మన్ ప్రతాని రామకృష్ణగౌడ్, డైరెక్టర్ రాజుయాదవ్, సీనియర్ నటి జయలక్ష్మి తదితరులు ముఖ్య



అతిథులుగా పాల్గొన్నారు. అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ, సినిమా చూస్తూ పెరిగానని, నాకు ఎఫ్‌డిసి చైర్మన్ పదవిరావటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈసినిమా ప్రేక్షకలకు మంచి మెసేజ్ ఇస్తుందన్నారు. చంద్ర చేస్తున్న ఈ మూవీ హిట్‌అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమలో నిర్మాత చంద్రశేఖర్, మరో నిర్మాత డాక్టర్ రమేష్‌రెడ్డి, చిత్ర దర్శకుడు లక్ష్మణ్ జెల్ల, హీరో ఇంద్ర, హీరో ఇమ్రాన్, హీరోయిన్ కోమల్ నాయర్ మాట్లాడారు.

# 'పరారీ' మూవీ పోస్టర్

శ్రీ శంకర్‌ఆర్ట్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రం పరారీ.. ఈచిత్రం పోస్టర్, సెకండ్ టీజర్‌ను ఘనంగా విడుదల చేశారు.. పోస్టర్‌ను ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు బసిరెడ్డి ఆవిష్కరించారు. టీజర్‌ను ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు దామోదర ప్రసాద్ ఆవిష్కరించారు. శ్రీ శంకర ఆర్ట్స్ పతాకంపై గాలి ప్రత్యూష సమర్పణలో యోగేశ్వర్ అతిథి జంటగా సాయి శివాజీ దర్శకత్వంలో జివివి గిరి నిర్మిస్తున్నారు.. ఈచిత్రం ఈనెల 30న ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది.. ఈసందర్భంగా ఫిలిం ఛాంబర్‌లోజరిగిన కార్యక్రమలో నిర్మాత మాట్లాడారు.. ఒక లక్ష్యంతో ఈసినిమాను



తీయటం జరిగిందన్నారు. చక్రి తమ్ముడు మహిత్ అద్భుతమైన సంగీతం అందించారన్నారు. ఈ సినిమాలో సుమన్ మంచి క్యారెక్టర్ చేశారన్నారు. ఆలీ, షియాజీ షిండే, మకరంద్‌దేశ్‌ముఖ్ కీలకపాత్రల్లో నటించారని, మంచి కథ, కథనాలతో తెరకెక్కిన ఈచిత్రం అందరినీ మెప్పిస్తుందని అన్నారు. సంగీత దర్శకుడు మహిత్ నారాయణ్, ప్రముఖ దర్శకుడు జెజె ప్రకాష్, నిర్మాత ఒలి, డిస్ట్రిబ్యూటర్ శక్తి రమేష్ మాట్లాడారు.

# విశ్వక్‌సేన్ 'దాస్ కా ధమ్కీ'


డైనమిక్ హీరో విశ్వక్‌సేన్ తన తొలి పాన్‌ఇండియామూవీ దాస్ కా ధమ్కీ. అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. విశ్వక్ ఈచిత్రానికి కథనాయకుడు, దర్శకుడు,నిర్మాత కూడ.. ఈచిత్రంలో ఆయనకు జోడీగా నివేదా పేతురాజ్ నటిస్తోంది.. ఇప్పటి వరకు ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ట్రైలర్ జాతీయస్థాయిలో ట్రెండ్ అయ్యింది. తాజాగా ఈచిత్రం నుంచి ఓ




డాలరు పిలగా.. పాటను విడుదల చేశారు.. లియోన్ జేమ్స్ మంచి సంగీతంఅందించారు.. మంగ్లీ తన వాయిస్‌తోప్రేక్షకులను మెస్మరైజ్ చేశారు.. విశ్వక్ లుక్స్ స్టన్నింగ్‌గా ఉన్నాయి.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్స్ సినిమాస్ బ్యానర్లపై కరాటేరాజునిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషలోల విడుదల కానున్న ఈచిత్రంలో రావురమేష్, హైపర్ ఆది, రోహిణి, పృధ్వీరాజ్ నటిస్తున్నారు.

# 'పులి' విజువల్ వండర్...

సిజు విల్సన్ ప్రధానపాత్రలో కాయాదు లోహర్ హీరోయిన్‌గా తెరకెక్కిన మలయాళ యాక్షన్ పీరియడ్ డ్రామా సోధోన్‌పథం నూతట్టందు.. వినయన్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం అక్కడ బ్లాక్‌బస్టర్ హిట్‌అ ందుకుంది.. ఆల్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యారన్‌పై ప్రముఖ నిర్మాత సిహెచ్ సుధాకర్‌బాబు ఈచిత్రాన్ని పులి పేరుతో తెలుగులో విడుదల చేస్తున్నారు.. ఎస్‌కె రామచంద్రనాయక్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి



స్పందన వచ్చింది.. మార్చి 10న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో మేకర్స్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. నిర్మాతల మండలి అధ్యక్షుడు కెఎల్ దామోదరప్రసాద్ పులి ట్రైలర్‌ను విడుదల చేశారు. అభినవ్ సర్దార్, సురేష్ కొండేటి తదితరులుపాల్గొన్నారు. నిర్మాత సుధాకర్‌బాబు మాట్లాడుతూ, ఈసినిమాను కొనటానికి చాలా కష్టపడ్డానని అన్నారు. ఈసినిమా చూసి ప్రసాద్ నాయక్ తండ్రిగారిపేరుతో సహనిర్మాతగా చేరారని అన్నారు.. పులి కొత్త అనుభూతి నిచ్చే చిత్రమన్నారు. కార్యక్రమంలో కెఎల్ దామోదరప్రసాద్, సురేష్ కొండేటి, అభినవ్ సర్దార్, ఎస్‌కె రామచంద్రనాయక్, ప్రసాద్ నాయక్ మాట్లాడారు.

# 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'

నాగశౌర్య, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల కలయికలో వస్తున్న హ్యాట్రిక్ ఫిల్మ్ ఫలానా అబ్బాయి, ఫలానా అమ్మాయి.. ఫీల్‌గుడ్‌రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ , దాసరి ప్రొడక్షన్స్ నిర్మిస్తున్నాయి.. టీజీ విశ్వప్రాసద్ ,పద్మజ దాసరి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.



ఈ చిత్రానికి వివేక్ కూచి భొట్ల సహనిర్మాత.. మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటి స్తోంది.. మార్చి 17న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. కళ్యాణి మాలిక్ సంగీతం అందిస్తున్నారు. సోమవారం సాయంత్రం ఈచిత్రం నుంచి రెండో పాట టైటిల్ సాంగ్ ఆకట్టుకుం టోంది.. నాయికా నాయకుల మధ్య పరిచయం ఎలా ఏర్పడింది.. వారి ప్రయాణం ఎలా సాంగింది.. అనే విషయాలను తెలుపుతూ సాగే పాట ఇది.. వీరిద్దరి కెమిస్ట్రీ చాలా బాగా కుదరింది.. కార్యక్రమంలో గీత రచయిత భాస్కర భట్ల మాట్లాడుతూ, నాయిక, నాయకులమధ్య పరిచయగీతంగా రాయటం జరిగిందన్నారు. వారిద్దరూ అసలు ఎవరు? ఒకరికొకరు పరిచయం ఎలా ? దాని పరిణామ క్రమం ఏంటి అనేది తెలిపేలా సాగుతుందనానరు. ఈ పాట రాయటం చాలా సంతోషంగా ఉందన్నారు.

# రబ్రీ దేవి ఇంటికి సిబిఐ అధికారులు



**పాట్నా, మార్చి 6:** బీహార్ రాజకీయాల్లో సోమవారం ఒక్కసారిగా అలజడి రేగింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ బృందం ఒకటి లాలూ ప్రసద్ యాదవ్ సతీమణి, బీహార్ మాజీ ముఖ్యమంత్రి అయిన రబ్రీ దేవి ఇంటికి వెళ్లింది. సోమవారం పాట్నాలోని ఆమె నివాసానికి చేరుకున్న సిబిఐ అధికారులు, ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కాంలో ఆమెను ప్రశ్నించినట్లు తెలిసింది. ఆ సమయంలో తనయులు ఇద్దరూ ఇంట్లోన్నే ఉన్నట్లు తెలిసింది. అయితే ఈ కుంభకోణానికి సంబంధించి కేవలం ఆమె స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసేందుకే వెళ్లినట్లు సిబిఐ వర్గాలు వెల్లడించాయి. అంతకాకుండా తనిఖీలు, సోదాలు నిర్వహించేందుకు కాదని స్పష్టత ఇచ్చాయి. మరోవైపు ముందు తీసుకున్న అపాయింట్‌మెంట్ ప్రకారమే అధికారులు ఇంటికి వచ్చారని రబ్రీ దేవి అనుచరులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా, రాజకీయ ఉద్దేశ్యాలతో దర్యాప్తు సంస్థలను తప్పుడు దోవలో కేంద్రం ప్రతిపక్షాలపై ప్రయోగిస్తోందని ఆరోపిస్తూ, ఎనిమిది ప్రతిపక్ష పార్టీలు తాజాగా ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశాయి. ఈ లేఖలో రబ్రీ దేవి తనయుడు, బీహార్ డిప్యూటి సిఎం తేజస్వి యాదవ్ కూడా సంతకం చేశారు. అంతేకాకుండా దర్యాప్తు సంస్థలు లక్ష్యంగా చేసుకున్న నేతల్లో ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ్ కూడా ఉన్నారంటూ ఆ లేఖలో ప్రస్తావించారు. సిబిఐ ప్రకారం ల్యాండ్ ఫర్ జాబ్స్ కుంభకోణం లాలూ కేంద్ర రైల్వే శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జరిగింది. 2004-09 మధ్య రైల్వే ఉద్యోగాలు కట్టబెట్టినందుకు ప్రతిఫలంగా లాలూ కుటుంబం కారుచౌక ధరలను చెల్లించి భూముల్ని కొనుగోలు చేసింది. ఈ వ్యవహారానికి సంబంధించి మే 2022లో కేసు నమోదు అయింది. ఈ కేసులో లాలూతో పాటు ఆయన భార్య రబ్రీ దేవి, కూతుళ్లు మీసా, హేమలతో పాటు మరికొందరి పేర్లను చేర్చింది. ఆపై ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేసింది. మరోవైపు భూములు అప్పజెప్పి ప్రభుత్వ ఉద్యోగాలు దక్కించుకున్న 12 మంది పేర్లను కూడా ఎఫ్ఐఆర్‌లో సిబిఐ చేర్చింది. అంతేకాకుండా గతంలో లాలూకు ఓఎస్‌డిగా పనిచేసిన భోళా యాదవ్‌ను సిబిఐ అరెస్ట్ కూడా చేసింది. ఇప్పటికే లాలూ కుటుంబాన్ని ప్రశ్నించేందుకు కోర్టు అనుమతి పొందింది సిబిఐ.

# విదేశాల్లో భారత్ పరువు తీసింది మోడీయే..నేను కాదు: రాహుల్

**న్యూఢిల్లీ, మార్చి 6:** భారత్ గురించి ప్రపంచమంతా కీర్తిస్తుంటే, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ గడ్డపై దేశాన్ని అవమానించేలా మాట్లాడుతున్నారంటూ బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమలం నేతల నుంచి వచ్చిన ఈ విమర్శలను రాహుల్ తిప్పికొట్టారు. 'నాకు గుర్తున్నాయ్' అంటూ ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు.



స్వాతంత్ర్యం వచ్చిన 60 నుంచి 70యేళ్లలో ఏ అభివృద్ధి జరగలేదని విదేశాల్లో ప్రధాని మోడీ ప్రకటించడం నాకు గుర్తుంది. ఆ కాలంలో అపరిమిత స్థాయిలో అవినీతి జరిగిందని ఆయన చెప్పడం నాకు గుర్తుంది. నేనెప్పుడు నా దేశం పరువు తీయలేదు. అలా చేయాలన్న ఆసక్తి కూడా నాకు లేదు. నా మాటలను వక్రీకరించడం బిజెపికి ఇష్టం. ఫర్వాలేదులే? కానీ విదేశాలకు వెళ్లినప్పుడు భారత్ పరువు తీసే వ్యక్తి ప్రధాని అనేది మాత్రం వాస్తవం. స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరి నుంచి దేశంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదంటూ ఆయన చేసిన ప్రసంగం మీరు వినలేదా? ఆ మాటలతో ఆయన భారతీయులను అవమానించారు అంటూ రాహుల్ గాంధీ స్పందించారు. ఎలాంటి నిర్ణయాలు తీసుకోని గత ప్రభుత్వం నుంచి వచ్చిన సమస్యలున్నాయంటూ 2015లో దుబాయ్‌లో మోడీ చేసిన వ్యాఖ్యలను అప్పట్లో కాంగ్రెస్ తీవ్రంగా తప్పుబట్టింది. 'గతంలో భారతీయులు ఇక్కడ జన్మించినందుకు చింతిస్తూ, దేశం విడిచివెళ్లిపోయే పరిస్థితి ఉండేది. కానీ ప్రస్తుతం మాత్రం ఇతర ప్రాంతాలో పోలిస్తే ఆదాయం తక్కువైనా తిరిగి స్వదేశానికి రావడానికే మొగ్గుచూపుతున్నారు. ప్రజల ఆలోచన మారింది' అంటూ అదే యేడాది విదేశీ గడ్డపై మోడీ వ్యాఖ్యలు చేశారు. కాగా భారత్‌లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందంటూ కాంగ్రెస్ నేత చేసిన వ్యాఖ్యలపై బిజెపి మండిపడింది. బ్రిటన్‌లోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ప్రసంగిస్తూ రాహుల్ చేసిన వ్యాఖ్యలను ఆక్షేపించింది. పొరుగు దేశం పాక్ కూడా ఎప్పుడూ ఆ సాహసం చేయలేదని పేర్కొంది.



# యుపిలో ప్రాంతాలకతీతంగా పెట్టుబడులు

## అపోహలు తొలగించామన్న యోగి ఆదిత్యనాథ్

**లక్నో, మార్చి 6:** యుపిలో సుపరిపాలన, అభివృద్ధి మంత్రాలతో వరుసగా రెండోసారి అధికారం చేపట్టిన యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం, ఈ సారి పెట్టుబడులపై దృష్టిసారించింది. అంతేకాకుండా ఈ పెట్టుబడులు కూడా రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాంతంలో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలకూ ఆహ్వానిస్తోంది. తాజాగా వెనకబడిన హర్దోయ్ జిల్లాలోని శాండిలాలో బర్గర్ పెయింట్స్ ప్లాంట్‌ను ప్రారంభించిన సిఎం యోగీ ఆదిత్యనాథ్, తాజాగా ఒప్పందాలు జరిగిన వాటిలో వెయ్యి కోట్ల పెట్టుబడులు రావడంపై సంతోషం వ్యక్తంచేశారు. యుపిలో ప్రాంతాలకు అతీతంగా పెట్టుబడులు ఆహ్వానిస్తున్నట్లు సిఎం యోగీ ఆదిత్యనాథ్ ప్రకటించారు. తాజా పెట్టుబడుల సదస్సు నిర్వహణ ద్వారా భారీగా ఒప్పందాలు కుదుర్చుకున్న ఆయన, ఇప్పుడు వాటిలో వెయ్యి కోట్ల మేర పెట్టుబడులు రావడంపై స్పందించారు. బర్గర్ పెయింట్స్ ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడిన ఆదిత్యనాథ్, రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం మొదలైందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో యూనిట్లు ప్రారంభించాలని ఈ సందర్భంగా పెట్టుబడిదారుల్ని ఆయన కోరారు. రాష్ట్రంలోని యువతలో నైపుణ్యాల అభివృద్ధికి ఐటిఐల్లో ప్రత్యేక కోర్సులు అమలు చేస్తున్నట్లు యోగీ తెలిపారు. వారికి ఉపాధి కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని పారిశ్రామిక వేత్తల్ని ఆయన కోరారు. దేశంలోనే యుపి అతిపెద్ద పారిశ్రామిక పెట్టుబడులు వస్తున్న రాష్ట్రంగా గుర్తింపు పొందనుందని యోగీ వెల్లడించారు. రాష్ట్రంలోని 150 ఐటిఐలను అప్ గ్రేడ్ చేసేందుకు వీలుగా టాటా టెక్నాలజీస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన గుర్తుచేశారు. 2017కు ముందు పెట్టుబడులన్నీ జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్సీఆర్)ను దృష్టిలో పెట్టుకుని వచ్చేవన్నారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ పరిస్థితి మార్చి అన్ని ప్రాంతాలకు సమ ప్రాధాన్యం కల్పిస్తున్నామన్నారు.



# ఏ క్షణమైనా మా భూభాగంలోకి చైనా సైన్యం చొరబడే ప్రమాదం

## తైవాన్ రక్షణమంత్రి చెంగ్

**తైపీ, మార్చి 6:** ఈ యేడాది చైనా సైన్యం ఏ క్షణమైనా తమ భూభాగంలోకి చొరబడే ప్రమాదమున్నదని తైవాన్ రక్షణమంత్రి చూకూ చెంగ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇరు దేశాల మధ్య తైవాన్ జలసంధి వద్ద ఘర్షణ వాతావరణం నెలకొంది. తైవాన్ చుట్టుపక్కల ఇటీవల చైనా సైన్యం కదలికలు బాగా పెరిగాయి. అంతేగాక దాదాపు ప్రతిరోజూ చైనా విమానాలు తైవాన్ సమీపంలోకి రావడం ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో తైవాన్ పార్లమెంట్‌లో సోమవారం ఆ దేశ రక్షణమంత్రి చెంగ్ మాట్లాడ్తూ..తైవాన్ జలాలు, గగనతలంలోకి రావడానికి పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ(పిఎల్ఎ(చైనా సైన్యం)) కారణాలు వెతుక్కుంటోందన్నారు. ఇటీవల తైవాన్..అమెరికా మధ్య సైనిక సహకారం పెరగడానికి ఇది కూడా కారణమని తెలిపారు. చైనా సైన్యం హఠాత్తుగా తైవాన్ భూభాగం సమీపానికి చేరవచ్చునన్నారు. చైనా సన్నాహాలు చేస్తున్నందునే తాను ఈ వ్యాఖ్యలు చేశానని చెంగ్ అన్నారు. వారు అవకాశం చూస్తున్నారనుకుంటే బలప్రయోగానికి దిగుతారని ఆయన అన్నారు. చైనా తమ భూభాగంలోకి చొరబడితే కచ్చితంగా ఎదురుదాడి చేస్తామని తైవాన్ ఇప్పటికే ప్రకటించింది. అంతకుముందే చైనా స్పందన మరో విధంగా ఉంది. చైనా ప్రధాని లీక్వికియాంగ్ ఆదివారం మాట్లాడ్తూ..తైవాన్‌తో సంబంధాలను తాము బలపరుస్తామని, శాంతియుత విలీనాన్ని ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. తైవాన్ స్వాతంత్ర్యాన్ని వ్యతిరేకిస్తామని కూడా ఆయన అన్నారు. చైనా ప్రకటనకు కౌంటర్‌గానే చెంగ్ స్పందించినట్లుగా అర్థమవుతోంది.

# యుపిలో 'సాక్షి హత్య' కేసు ప్రకంపనలు మరో నిందితుడి ఎన్‌కౌంటర్

**లక్నో, మార్చి 6:** ఉత్తరప్రదేశ్‌లో సంచలనం రేపిన ఉమేశ్ పాల్ హత్యకేసులో మరో నిందితుడిని పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. సోమవారం తెల్లవారుజామున ప్రయాగ్ రాజ్‌లోని కౌంధియారా పోలీస్ స్టేషన్‌లో నిందితుడు విజయ్ అలియాస్ ఉస్మాన్‌ను ఎన్‌కౌంటర్‌లో కాల్చి చంపినట్లు పోలీసులు వెల్లడించారు. ఉమేశ్ పాల్‌పై కాల్పులు జరిపిన ఆరుగురు షార్ప్ షూటర్లలో ఉస్మాన్ ఒకడు. ఇతడే నేరుగా ఉమేశ్‌ను కాల్చాడని పోలీసులు వ్లెలడించారు. కాగా ఈ కేసులో మరో నిందితుడు అర్బాజ్‌ను ఫిబ్రవరి 27న పోలీసులు ఎన్‌కౌంటర్ చేసిన విషయం విదితమే. అతడు పారిపోవడానికి సిద్ధంగా ఉన్న సమయంలో ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకొంది. 2005 నాటి బిఎస్‌పి శాసనసభ్యుడు రాజుపాల్ హత్యకేసులో ప్రధాన సాక్షిగా ఉన్న ఉమేశ్ పాల్‌ను గత వారం అతడి అంగరక్షకులతో పాటు నడిరోడ్డుపై కాల్చిచంపిన విషయం విదితమే. ఈ ఘటన యుపి సహా దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ఉమేశ్ పాల్ హత్యకు సంబంధించిన సిసిటివి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఉమేశ్ భార్య జయపాల్ ఫిర్యాదు మేరకు ఈ ఘటనలో కేసు నమోదు చేసుకున్న పోలీసులు మాజీ ఎంపీ, గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్, అతడి సోదరుడు అష్రఫ్, భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు అనుచరులు, మరో తొమ్మిది మందిపై కేసులు నమోదు చేశారు. 2004లో జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల్లో రాజు పాల్ అలహాబాద్ నుంచి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో అతీక్ అహ్మద్ తమ్ముడు ఖలీద్ అజీమ్‌పై విజయం సాధించారు. అయితే ఈ ఎన్నికలు జరిగిన కొన్ని నెలలకే రాజు పాల్ దారుణ హత్యకు గురయ్యారు. 2008లో పోలీసుల ఒత్తిడి కారణంగా అతీక్ అహ్మద్ పోలీసులకు లొంగిపోయాడు. ఆ తర్వాత సమాజ్‌వాదీ టిక్కెట్‌పై విజయం సాధించలేదు. ఆ తర్వాత నుంచి అఖిలేష్ యాదవ్ కూడా అతడిని దూరం పెట్టడం మొదలుపెట్టారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ ప్రస్తుతం గుజరాత్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. రాజు పాల్ హత్య కేసులో ఉమేశ్ పాల్ ప్రధాన సాక్షిగా ఉన్నారు. అయితే గతంలో ఉమేశ్ పాల్ అతీక్ అహ్మద్ అనుచరులు ఓసారి కిడ్నాప్ చేశారు. ఆ ఘటనపై దర్యాప్తు కొనసాగుతుండగానే ఇటీవల ఉమేశ్‌ను అతడి ఇంటి వద్దే దారుణంగా హత్య చేయడం రాష్ట్రంలో తీవ్ర దుమారం చూపింది. రాష్ట్రంలో శాంతి భద్రతలకు ముప్పు ఉందని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారు. దీంతో ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యుపి ప్రభుత్వం, ఇటీవల అతీక్ అనుచరుడి ఇంటిని కూల్చేశారు. ఉమేశ్ పాల్ హత్య కేసులో పరారీలో ఉన్న నిందితులపై రివార్డు ప్రకటించారు.



2017లో అతీక్ అహ్మద్ ప్రయాగ్ రాజ్‌లోని ఓ అగ్రికల్చర్ యూనివర్శిటీలో సిబ్బందిపై దాడి చేశారు. ఈ కేసులో అతడిని అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి డియోరియా జైల్లో ఉండగా, ఓ వ్యాపార వేత్తను కిడ్నాప్ చేయించి, జైలుకు తీసుకొచ్చి దాడి చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో అతడిని బరేలీ జైలుకు, ఆ తర్వాత 2019లో అహ్మదాబాద్ జైలుకు తరలించారు. అతీక్ అహ్మద్‌పై పదుల సంఖ్యలో క్రిమినల్ కేసులున్నాయి. ఆయన 2019లో వారణాసి నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఇక్కడ ఆయనకు 855 ఓట్లు మాత్రమే వచ్చాయి. అతీక్ అహ్మద్‌పై మొత్తం 70 వరకు క్రిమినల్ కేసులు ఉన్నాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 281

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,88,101

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చ్6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 281 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,88,101కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,54,425 మంది కోలుకోగా 2901 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,775కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,870కి చేరగా,79,89,162 మంది వరకు కోలుకున్నారు.1,48,423మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,083కి చేరింది.అందులో 67,58,072మంది కోలుకున్నారు.71,588మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,74,199కి చేరింది.
అందులో 40,33,473 మంది కోలుకున్నారు.40,311మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,002కి చేరింది.అందులో 35,56,807 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# వచ్చే నెల నుంచి టోల్ ఛార్జీల బాదుడు షురూ!

**న్యూఢిల్లీ, మార్చి 6:** దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో ఉన్న టోల్ ప్లాజాల్లో ఛార్జీల మోత మోగబోతోంది. ఈ నెలలోనే ఛార్జీల్ని పెంచేందుకు జాతీయ రహదారుల ప్రాదికార సంస్థ ఎన్‌హెచ్ఎఐ సిద్ధమైంది. ఈ మేరకు త్వరలోనే ప్రకటన చేసేందుకు సిద్ధమవుతోంది. పెంచిన ఛార్జీలు ఏప్రిల్ 1 నుంచి అంటే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి రానున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న టోల్ ప్లాజాల్లో ఛార్జీలు కనీసం 5 నుంచి 10శాతం పెరగబోతున్నాయి. ఇప్పటికే పలు జాతీయ రహదారులపై టోల్ ఛార్జీలు మోత మోగిస్తుండగా, ఇప్పుడు వాటిని మరింత పెంచేందుకు ఎన్‌హెచ్ఎఐ సిద్ధమవుతోంది. పలు రాష్ట్రాల్లో టోల్ గేట్ల నిర్వహణపై ఇప్పటికే తీవ్ర వివాదాలు నెలకొన్నాయి. పలు చోట్ల కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. టోల్ ప్లాజాలు గడువు దాటినా వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అయినా ఎన్‌హెచ్ఎఐ ఇవేవీ పట్టించుకునేందుకు సిద్ధంగా లేదు. జాతీయ రహదారుల సంస్థ నిబంధనల ప్రకారం ప్రతీయేటా ఛార్జీల్ని సవరించే అధికారం ఉంది. ప్రస్తుత పరస్థితులు, టోల్ ప్లాజాల్ని దాటుతున్న వినియోగదారుల సంఖ్య, గతంలో వసూలు చేసిన టోల్ ఛార్జీల్ని సమీక్షించి ఈ నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పుడు దాని ప్రకారమే 5 నుంచి 10 శాతం ఛార్జీల్ని పెంచేందుకు ఎన్‌హెచ్ఎఐ సిద్ధమవుతోంది. రెగ్యులర్ టోల్ ఛార్జీలతో పాటు టోల్ పాస్‌ల ఛార్జీలు కూడా ఈ మేరకు పెరగబోతున్నాయి.

# నాపై హత్యాయత్నం జరుగుతోంది

## భద్రత కల్పించండి:పాక్ చీఫ్‌జస్టిస్‌కు మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ లేఖ

## ఖాన్ ప్రసంగాలపై ప్రభుత్వ నిషేధం

**లాహోర్, మార్చి 6:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌నిపుడు ప్రాణభయం వెంటాడుతోంది. తనకు భద్రత కల్పించాలని కోరుతూ ఆ దేశ చీఫ్ జస్టిస్ ఉమర్ అట బండియల్‌కు ఖాన్ లేఖ రాశారు. పలు కేసుల్లో విచారణ కోసం కోర్టులకు హాజరయ్యే సమయంలో తనకు భద్రత అవసరమని ఆ లేఖలో పేర్కొన్నారు. తాను దేశంలో అతిపెద్ద రాజకీయపార్టీకి చైర్మన్‌నని, తనపై 74 కేసులు నమోదయ్యాయని ఖాన్ తెలిపారు. 'నా ప్రభుత్వాన్ని కూలదోసినప్పటి నుంచి పరిస్థితి చాలా దారుణంగా మారింది. నాపై కేసులు నమోదవుతున్నాయి. చివరికి నన్ను చంపేందుకు ప్రయత్నిస్తున్నార్లు అని ఆ లేఖలో పేర్కొన్నారు.

# ఇడి, సిబిఐలను అల్‌ఖైదా, తాలిబన్లవలె ప్రతిపక్షాలపై ప్రయోగిస్తోంది

## కేంద్ర ప్రభుత్వంపై శివసేన(ఉద్ధవ్) ఎంపి రౌత్ మండిపాటు



**ముంబయి, మార్చి 6:** నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలపైకి దర్యాప్తు సంస్థలు ఇడి,సిబిఐలను ఉసిగొలుపుతూ భయభ్రాంతులకు గురి చేస్తోందని శివసేన(ఉద్ధవ్ వర్గం) ఎంపి సంజయ్‌రౌత్ విమర్శించారు. అల్‌ఖైదా, తాలిబన్ సంస్థలు తమ ప్రత్యర్థులపైకి ఆయుధాల్ని ప్రయోగించినట్లే కేంద్రం తీరు ఉన్నదని ఆయన ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారంటూ 8 ప్రతిపక్షాలకు చెందిన 9మంది నేతలు ప్రధాని మోడీకి లేఖ రాసిన మరుసటిరోజే రౌత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇది ప్రజాస్వామ్యం కాదని, ఫాసిజానికన్నా అధికంగా కేంద్ర ప్రభుత్వ చర్యలున్నాయని ఆయన దుయ్యబట్టారు. ప్రధాని మోడీకి ఇదే విషయమై 8 పార్టీల నేతలు రాసిన లేఖను ప్రస్తావించిన రౌత్..నిజానికి ఆ లేఖ అవసరం లేదని, ఆ విషయాలన్నీ ప్రధానికి తెలుసునని, ఆయన ఆదేశాలతోనే దర్యాప్తు సంస్థలు దాడులు జరుపుతున్నాయని ఆరోపించారు. ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష నేతలు ప్రధానికి రాసిన లేఖలో సిబిఐ, ఇడి దాడులతోపాటు ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్లు వ్యవహరిస్తున్నతీరుపైనా పలు విమర్శలు చేశారు. ఇదంతా చూస్తుంటే మనం ప్రజాస్వామ్యం నుంచి నిరంకుశత్వంవైపు వెళ్తున్నామా..? అనిపిస్తోందని ఆ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు.

# జనాభా ఇలాగే తగ్గితే.. జపాన్ అదృశ్యం

## ఆ దేశ ప్రధాని సలహాదారు మసాకో మోరీ

**టోక్యో, మార్చి 5:** జననాల రేట్ క్షీణించడాన్ని నిరోధించకుంటే జపాన్ అదృశ్యమవుతుందని ఆ దేశ ప్రధాని సలహాదారు మసాకో మోరీ ఆందోళన వ్యక్తం చేశారు. గతేడాది జనన, మరణాలకు సంబంధించిన నివేదిక ఫిబ్రవరి 28న విడుదలైన నేపథ్యంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. జపాన్‌లో గతేడాది జననాల సంఖ్య కంటే మరణాల సంఖ్య దాదాపు రెట్టింపుగా నమోదైంది. ఆ యేడాది 8 లక్షల జననాలు రికార్డు కాగా, మరణాలు 15 లక్షల 80 వేలుగా నమోదయ్యాయి. 2008లో జపాన్ జనాభా 12.8 కోట్లు కాగా, ప్రస్తుతం 12.4 కోట్లకు తగ్గింది. ఇదే సమయంలో 65 యేళ్లు పైబడినవారి సంఖ్య 29 శాతానికి పెరిగినట్లు తాజా నివేదిక వెల్లడించింది. జనాభా క్షీణత ముందస్తు అంచనాల కంటే అధికంగా ఉండటం జపాన్ ప్రభుత్వాన్ని కలవరపెడుతోంది.



తమ దేశ జనాభా కొంతకాలంగా క్రమంగా క్షీణించడం కాకుండా. .అత్యంత వేగంగా తగ్గడం ఆందోళన కలిగిస్తోందని మసాకో మోరీ అన్నారు. ఈ భారీ క్షీణత భవిష్యత్‌లో పుట్టే పిల్లలకు పలు సమస్యలకు కారణమవుతుందన్నారు. దీనిని అడ్డుకోకపోతే సామాజిక భద్రతా వ్యవస్థ కుప్పకూలుతుందని, పారిశ్రామిక ప్రగతి దెబ్బతింటుందని ఆమె పేర్కొన్నారు. అంతేగాక దేశ భద్రతకు అవసరమైన సైనిక నియామకాలకూ తీవ్ర ఆటంకం కలిగిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో జనాభా క్షీణతకు అడ్డుకట్ట వేసేందుకు జపాన్ ప్రభుత్వం నూతన విధానాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.

# పాక్‌లో పోలీసు వాహనంపై ఆత్మాహుతి దాడి

## 9 మంది పోలీసు అధికారుల మృతి, మరో 16 మందికి తీవ్రగాయాలు


**క్వెట్టా, మార్చి 6:** నైరుతి పాకిస్థాన్‌లో సోమవారం పోలీసు ట్రక్కుపై ఓ ఆత్మాహుతి బాంబర్ దాడి చేయగా తొమ్మిది మంది పోలీసు అధికారులు మృత్యువాత పడగా ఈ ఘటనలో మరో 16 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. విధినిర్వహణలో ఉన్న పోలీసు అధికారుల వాహనాన్ని మోటార్‌బైక్‌పై వచ్చిన ఆత్మాహుతి బాంబర్ వెనక నుంచి ఢీకొన్నాడని సీనియర్ పోలీసు అధికారి అబ్దుల్‌హై ఆమీర్ మీడియాకు తెలిపారు. కాగా, ఈ ఘటన బలుచిస్థాన్‌లోని క్వెట్టాకు ఆగ్నేయ దిశగా 120 కిమీ దూరంలో ఉన్న కచ్చి జిల్లాలోని ప్రధాన పట్టణమైన దాదర్ వద్ద జరిగింది. ఓ వారం రోజులపాటు నిర్వహించిన పశువుల ప్రదర్శనకు బందోబస్తు కోసం వెళ్లిన పోలీసు అధికారులు ట్రక్కులో తిరిగివస్తుండగా ఆత్మాహుతి బాంబర్ పోలీసు వాహనంపై దాడికి పాల్పడ్డాడని కచ్చి జిల్లా పోలీసు చీఫ్ మహమూద్ నొటేజాయి మీడియాకు తెలిపారు. ఈ ఆత్మాహుతి దాడికి తమదే బాధ్యత అని ఇంతవరకు ఎవరూ పేర్కొనలేదు. ఈ ఘటన గురించి తెలియగానే స్థానిక అధికార యంత్రాంగం, భద్రతా దళాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. కాగా, ఆత్మాహుతి బాంబర్ బలుచిస్తాన్ పోలీసు సిబ్బంది ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టగానే ఆ పేలుడు తీవ్రతకు అది బోల్తా పడిందని దాంతో 9 మంది పోలీసు అధికారులు మృతి చెందగా మరో 16 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. ఈ ఘటన తర్వాత పోలీసు అధికారుల మృతదేహాలతోపాటు గాయపడిన వారిని సిబి జిల్లాలోని ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. కాగా చికిత్స పొందుతున్న వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని వారు అన్నారు. ఏదైనా ముఖ్యమైన కార్యక్రమాలకు, సున్నిత ప్రాంతాల్లో, జైళ్లలో బలుచిస్థాన్ కానిస్టబులరీ సిబ్బంది భద్రత కల్పిస్తూ ఉంటుంది.




# మేఘాలయలో నేడు కొలువుతీరనున్న సంగ్మా ప్రభుత్వం

## మరో రెండు ప్రాంతీయ పార్టీల మద్దతు

**షిల్లాంగ్, మార్చి 6:** మేఘాలయలో నేషనల్ పీపుల్స్ పార్టీ అధినేత కాన్రాడ్ సంగ్మా మంగళవారం మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆ రాష్ట్రానికి చెందిన ప్రధాన ప్రాంతీయ పార్టీలన్నీ సంగ్మాకు మద్దతు తెలిపాయి. దాంతో సంగ్మాకు మద్దతు ఇచ్చే ఎమ్మెల్యేల సంఖ్య 43కు చేరింది. మేఘాలయ అసెంబ్లీలో మొత్తం సీట్ల సంఖ్య 60 అన్నది గమనార్హం. ఎన్నికల ఫలితాలు వెల్లడైన తర్వాత మేఘాలయ రాజకీయాలు అనూహ్య మలుపులు తిరిగాయి. విడిగా పోటీ చేసిన బిజెపి రెండు స్థానాల్లో గెలుపొందింది. ఫలితాల అనంతరం సంగ్మాకు మద్దతు ప్రకటించింది. మరో ఇద్దరు స్వతంత్రులు కూడా సంగ్మాకు మద్దతు ఇచ్చారు. సొంతంగా సంగ్మా పార్టీ ఎన్‌పిపి 26 స్థానాల్లో గెలుపొందింది. హెచ్‌ఎస్‌పిడిపికి ఇద్దరు సభ్యులు ఉండగా..మొదట మద్దతు తెలిపిన ఆ పార్టీ ఆ తర్వాత ఉపసంహరించుకుంది. శుక్రవారం గవర్నర్‌కు ఇచ్చిన లేఖలో మాత్రం హెచ్‌ఎస్‌పిడిపికి ఇద్దరు సభ్యులు కూడా సంగ్మాకు మద్దతుగా సంతకాలు చేయడం గమనార్హం. అయితే, ఆ తర్వాత ఆ పార్టీ తరఫున మద్దతును ఉపసంహరిస్తున్నట్లు ప్రకటన వచ్చింది. ఈ తరుణంలో ప్రధాన ప్రాంతీయ పార్టీలైన యుడిపి, పిడిఎఫ్ సభ్యులు సంగ్మాకు మద్దతు ప్రకటించారు. యుడిపి 11 స్థానాల్లో, పిడిఎఫ్ 2 స్థానాల్లో గెలుపొందాయి. సంగ్మా నేతృత్వంలో ఏర్పాటైన కూటమికి మేఘాలయ డెమోక్రటిక్ అలయెన్స్(ఎండిఎ)గా నామకరణం చేశారు.





# మాజీ సిఎం యెడియూరప్పకు తప్పిన ప్రమాదం

**బెంగళూరు, మార్చి 6:** కర్ణాటక మాజీ సిఎం బిఎస్ యడియూరప్పకు తృటిలో ముప్పు తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ల్యాండింగ్‌కు అంతరాయం ఏర్పడింది. చివరకు పైలట్ సురక్షితంగా ల్యాండ్ చేయడంతో ప్రమాదం తప్పింది. వివరాల ప్రకారం, బిఎస్ యడియూరప్ప సోమవారం హెలికాప్టర్‌లో కలబుర్గికి బయలుదేరారు. ఈ క్రమంలో జెవారీలో హెలికాప్టర్‌ను ల్యాండింగ్ చేసే సమయంలో హెలిప్యాడ్ పక్కనే ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు, దుమ్ము, కాగితాలు ఒక్కసారిగా గాల్లోకి లేచాయి. దీంతో పైలట్‌కు హెలికాప్టర్ ల్యాండింగ్ ఇబ్బందికరంగా మారింది. ఈ క్రమంలో కొద్దిసేపు ల్యాండింగ్‌ను నిలిపివేసి ఆకాశంలోనే చక్కర్లు కొట్టారు.
ఇంతలో అక్కడికి చేరుకున్న పోలీసులు, హెలిప్యాడ్ అంతా క్లియర్ చేయడంతో హెలికాప్టర్ సురక్షితంగా ల్యాండ్ అయింది. కాగా దీనికి సంబంధించిన విడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# ఆరుతడి పంటలకు సాగునీరు అందించాలి

- అధికారులు స్పందించక పోతే ఆందోళన - గుండ్లకమ్మ ప్రాజెక్టు కార్యాలయాన్ని ముట్టడిస్తాం - జగన్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేసింది - ప్రభుత్వ తీరుపై అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి ధ్వజం

**అద్దంకి, మార్చి 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిందని అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. కనీసం రాష్ట్రంలో ఆరుతడి పంటలకు కూడ సాగు నీరు అందించలేని దౌర్భాగ్య స్థితిలో సాగునీటి ప్రాజెక్టు అధికారుల వున్నారని రవికుమార్ ధ్వజమెత్తారు. సోమవారం అద్దంకి నియోజకవర్గంలోని కొరిశపాడు మండలం రాచపూడి గ్రామ రైతులు ఆరుతడి పంటలకు సాగునీరు అందక, ఇంకొల్లు రహదారిపై రాస్తారోకో చేశారు. దీనిపై సమాచారం అందుకున్న అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ వెంటనే గుండ్లకమ్మ ప్రాజెక్టు అధికారులతో ఫోన్‌లో సమ్రపందించారు. ఆనంతరం ఆయన విడదల చేసిన ప్రకటనలో గుండ్లకమ్మ ప్రాజెక్టు అధికారులు వెంటనే స్పందించి రాచపూడి గ్రామ రైతులకు సాగునీరు అందించాలని లేకపోతే గుండ్లకమ్మ ప్రాజెక్టు కార్యాలయాన్ని ముట్టడించాల్సి వస్తుందని



అధికారులను హెచ్చరించారు. ఇప్పటికే అనేక పర్యాయాలు రైతులు సాగు నీటి విషయం అధికారుల దృష్టికి తెచ్చినా వారు వ్యవహరిస్తున్న తీరు పట్ల ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. ఉమ్మడి ప్రకాశంజిల్లాలోని రైతులు, ప్రజలను వైకాపా ప్రభుత్వం నట్టేటముంచిందని, త్రాగు, సాగు నీరు అవసరాలు తీర్చే గుండ్లకమ్మ ప్రాజెక్టు నీటిని వృదాగా సముద్రపాలు చేసి, అన్నదాతకు కంటి నీరు మిగిల్చిచారని రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గుండ్లప్రాజెక్టుకు ఈ దుస్థితి, ఈ ఖర్మ పట్టడానికి మీ అసమర్దత, చేతకాని పరిపాలన కారణం కాదని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని ప్రశ్నంచారు. అధికార యంత్రాంగం ప్రాజెక్టు మెయింటనెన్స్ కొరకు మూడు కోట్లు అడిగారని వారు వెల్లడించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికీ జగన్‌రెడ్డి ప్రభుత్వం 6లక్షల కోట్లు పైగా అప్పుచేసిందని, ఈ సంవత్సరం 26వేల కోట్లు అప్పుచేసారని, కనీసం రైతుకోసం మూడు కోట్ల రూపాయాలు ఇవ్వలేక పోయినా జగన్‌రెడ్డి అసమర్థ ముఖ్య మంత్రిగా చరిత్ర పుటలలో నిలిచిపోతారని గొట్టి పాటి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడా సాగునీటిని అందించక పోతే సమైఖ్యంగా జలవనరలశాఖ కార్యాలయాలను ముట్ట డించేందుకు కార్య చరణను ప్రకటిస్తామని ఎమ్మెల్యే గొట్టి పాటి రవికుమార్ రైతులకు బరోసా ఇచ్చారు.

# నేటి గిరి ప్రదక్షిణకు భక్తులకు ఆహ్వానం
# శతచండీ సహిత మహారుద్ర యాగ పూర్ణాహుతి



శత చండీ మహారుద్ర యాగం పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చక స్వాములు

**ఇంద్రకీలాద్రి, మార్చి 6, ప్రభాతవార్త:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై ఘాట్‌రోడ్డు వైపు లక్ష్మీగణపతి ఆలయం గోశాల మద్య ప్రాంతములో ఏర్పాటు చేసిన మండప ప్రాంగణంలో లోక కళ్యాణార్థం శతచండీ మహారుద్ర హోమం 5వ రోజైన సోమవారం ఉదయం 8 గంటలకు మండప పూజలు, రుద్ర హవనము, చండీ హోమం, మూలమంత్ర హవనాల క్రతువలు అనంతరం ఉదయం 10.30 గంటలకు పూర్ణాహుతి, అనంతరం కలశోద్వాసనతో హోమ సమాప్తి చేయడం జరిగినది. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఆలయ పాలక మండలి సభ్యులు కట్టా సత్తయ్య, కేసరి నాగమణి, బుద్దా రాంబాబు, దేవిశెట్టి బాలకృష్ణ, అనుమోలు ఉదయలక్ష్మి, స్థానాచార్యులు శ్రీ విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక సిబ్బంది కోట ప్రసాద్, వేద పండితులు చింతపల్లి ఆంజనేయ ఘనపాటి తదితర వేద పండితులు, ఋత్విక్కులు, అర్చకులు కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయ ఈఈ'లు, ఇంజనీరింగ్ సిబ్బంది ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ యాగ క్రతువును వీక్షించడానికి వచ్చిన అధిక సంఖ్యాకులైన భక్తులకు యాగ నిర్వాహణ అనంతరం తీర్ధ ప్రసాదాలను అందచేశారు. యాగ నిర్వాహణ అనంతరం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావును, పోలీస్ కమీషనర్ కాంతి రాణాటాటాను కలసి శేషవస్త్రం, ప్రసాదములు అందచేశారు. ఆ క్రమంలో ఆలయ అభివృద్ధి మరియు శాంతిభద్రతల విషయంలో తమ వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని వారు తెలిపారు.

**- గిరి ప్రదక్షిణకు భక్తులకు ఆహ్వానం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ప్రతి పౌర్ణమికి నిర్వహించే గిరి ప్రదక్షణలో భాగంగా మంగళవారం పౌర్ణమి సందర్భంగా సాయంత్రం 5 గంటలకు ప్రదోషకాలంలో ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ఘాట్‌రోడ్డు శ్రీ కామధేను అమ్మవారి ఆలయం నుండి ప్రారంభమై కుమ్మరిపాలెం, నాలుగు స్తంబాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణవీధి మీదుగా శ్రీ మల్లిఖార్జున మహా మండపము వద్దకు చేరుకుంటుందని, భక్తులు అందరు ఈ గిరి ప్రదక్షిణలో పాల్గొనవలసినదిగా ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంభ ఆహ్వానము తెలిపారు.

**- నిత్యన్నదాన విరాళం :-** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన కార్యక్రమమునకు నూజివీడుకు చెందిన బి.ఎస్.ఎస్.టి సాయి రూ.1,01,116/-లు విరాళమును ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కెవిఎస్ కోటేశ్వరరావుకు అందచేశారు. వారికి స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం అందచేయగా, శేష వస్త్రము, ప్రసాదము అందచేశారు.



హోమ కలశ ఉద్వాసన నిర్వహిస్తున్న వేద పండితులు



## ఇతర రాష్ట్రాలతోబాటు ఎపి అభివృద్ధిచెందాలి

### బిజెపి రాష్ట్ర కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి

**తిరుమల,మార్చి 6ప్రభాతవార్తప్రతినిధి:** ఇతర రాష్ట్రాలతో బాటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు రాష్ట్ర బిజెపి కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్ధించానన్నారు. సోమ వారం ఉదయం విఐపి బ్రేక్‌లో రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌తో కలసి విష్ణువర్ధన్‌రెడ్డి తిరుమలేశుని దర్శించుకున్నారు. స్వామివారి ఆశీస్సు లందుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వైఎస్సార్ గురించి మాట్లాడే అర్హత రేవంత్‌రెడ్డికి లేదు

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** మహానేత వైఎస్సాఆర్ పాలన తెస్తానంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దొంగ జపం చేయడం హాస్యాస్పదంగా ఉందని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ మేరటకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ట్విట్టర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు విసిరిన ఎంగిలి మెతుకుల కోసం ఆనాడు వైఎస్సాఆర్‌ను ఆజన్మశత్రువు అన్నది ఈ దొంగ కాదా అంటూ ప్రశ్నించారు. అద్దెకు తెచ్చుకున్న ఉద్దర లీడర్ రేవంత్ అన్నారు.ఏ ఎండకు ఆ గొడుకు పట్టే రేవంత్ వైఎస్సాఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కులేదన్నారు. కారులో తిరుగుతూ ఆట విడుపులా పాదయాత్ర చేస్తూ పాదయాత్ర అనే పదాన్ని అపహాస్యం చేస్తున్నాడన్నారు. ఇలాంటి ప్రబుద్దుడు ఊరూరా తిరిగి పొర్లు దండాలు పెట్టినా జనం నమ్మరన్నారు.

# విశ్వనాథం విగ్రహం ఏర్పాటుపై ఆరుగురికి హైకోర్టు నోటీసులు

- రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ

**జగ్గయ్యపేట, మార్చి 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఏపిఎస్ ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో దివంగత సర్పంచ్, వైఎస్‌ఆర్‌సిపి సీనియర్ నేత సామినేని విశ్వనాథం కాంశ్య విగ్రహాన్ని సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏర్పాటుచేయటంపై ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీతో సహా ఆరుగురికి హైకోర్టు వారు నోటీసులు జారీచేసినట్లు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ సోమవారం వెల్లడించారు. హైకోర్టులో వాదోపవాదాలు వినిన అనంతరం సోమవారం న్యాయమూర్తి ఆదేశాలు జారీచేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రోడ్లు భవనాలశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్, జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్, ఏపిఎస్ ఆర్టీసి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, జగ్గయ్యపేట ఆర్టీసి బస్‌డిపో మేనేజర్, ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభానులకు నోటీసులు జారీచేశారని వివరించారు. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చెయ్యాలని హైకోర్టు వారు ఆదేశాలు జారీచేసినట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏపిఎస్ ఆర్టీసి బస్టాండ్‌లో ఇన్ అండ్ అవుట్ గేట్ మధ్య విగ్రహం ఏర్పాటుచేశారని తమ న్యాయవాదులు కోర్టుకు తెలిపారని, బ్యూటిఫికేషన్ పేరుతో ఫౌంటేన్ గ్రీనరీ ఏర్పాటుచేస్తామని ఆర్టీసి అనుమతి కోరిన పురపాలకశాఖ అధికారులు ఇందుకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నా మున్సిపల్, ఆర్టీసి యంత్రాంగం పట్టించుకోలేదని కోర్టు వారికి విన్నవించినట్లు తెలిపారు. పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశంలో ఈఅంశంపై టిడిపి కౌన్సిలర్లు ప్రశ్నిస్తే అధికార వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్లు దురుసుగా ప్రవర్తించటం, ఖాతరు చేయకపోవటం, అధికారులు కూడా ఏమాత్రం స్పందించకపోవటంతో హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని



దాఖలు చేశామని వివరించారు. తమకు ఎవరిపై వ్యక్తిగత ద్వేషాలు, పరువు ప్రతిష్టలకు ఇబ్బంది కలిగించాలనే ఉద్దేశ్యం లేదన్నారు. ప్రస్తుతం విగ్రహం ఏర్పాటుచేసిన ప్రదేశంలో ఆర్టీసి గతంలో హోటల్‌కు లీజుకు ఇవ్వగా బస్సుల రాకపోకలకు అడ్డుగా ఉండటం వలన జరిగిన ప్రమాదంలో ఒక ప్రయాణీకుడు ఆర్టీసి బస్సు కిందపడి మరణించటంతో ఆర్టీసి వారు సంస్థ ఆదాయాన్ని వదులుకొని హోటల్‌ను తొలగించివేశారన్నారు. నేడు అదే ప్రదేశంలో బ్యూటిఫికేషన్‌కు ఆర్టీసి షరతులతో అంగీకరించింది, అక్కడ ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేస్తామని లేఖలో అనుమతి తీసుకునే సందర్భంగా పురపాలక సంఘానికి చెప్పిన హామీ కూడా నెరవేర్చలేదన్నారు. ఒక ప్రజ్వాతినిధి శాసనాలను ఉల్లంఘించి తండ్రి విగ్రహాన్ని ఏర్పాటుచేయటం ద్వారా ప్రజలకు ఏమి సందేశం ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. గతంలో మార్కెట్ యార్డు సమీపంలో రోడ్డు మార్జిన్‌లో జనసేన పార్టీ జెండాను ఎవరికి ఇబ్బంది లేని స్థలంలో ఏర్పాటుచేస్తున్న సందర్భంలో జెండా దిమ్మెను కూల్చివేయించిన అధికారపార్టీవారు ద్వంద నీతికి పాల్పడటం ఎంతవరకు సమంజసమన్నారు.

# పద్మావతినగర్‌లో రూ.75 లక్షలతో జంక్షన్ సర్క్యులేషన్ పనులు

ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, మార్చి 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని పద్మావతినగర్‌లో రూ.75 లక్షలతో జంక్షన్ సర్క్యులేషన్ పనులు చేపట్టినట్లు ఏపి ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను తెలిపారు. సోమవారం పద్మావతినగర్ కూడలిలోని రోడ్డు విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న వాహనాల రద్దీ, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ముక్త్యాల, జయంతిపురం, జగ్గయ్యపేట జెంక్షన్‌ను విస్తరిస్తునట్లు తెలిపారు. తద్వారా ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ సులువవుతుందన్నారు.



పద్మావతినగర్ కూడలిలో రోడ్డు విస్తరణ పనులు పరిశీలిస్తున్న ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను.

**పేదరికాన్ని నిర్మూలించే శక్తి విద్యకే ఉంది**

చదువుల ద్వారా తలరాతలు మార్చుకోవచ్చని, పేదరికాన్ని నిర్మూలించేశక్తి విద్యకు ఉన్నదని ప్రభుత్వవిప్ ఉదయభాను సతీమణి, సామినేని విమలాభాను ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ సామినేని విమలాభాను అన్నారు. ఈనెల 15వ తేదీ నుండి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు జరుగనుండగా సోమవారం విశ్వభారతి-శ్రీలక్ష్య కళాశాల ఇంటర్ విద్యార్థులకు హాల్‌టిక్కెట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ కొమరగిరి పద్మశేఖర్, యాజమాన్య ప్రతినిధులు కిషోర్‌కుమార్, నారాయణరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**హోలీ పండుగ సందర్భంగా సుగాలీలకు స్టీల్‌ప్లేట్లు పంపిణీ**

జగ్గయ్యపేట పట్టణంలోని మణికంఠ స్టీల్ ఎంపోరియం యజమాని యన్నాకుల రాంబాబు ఆధ్వర్యంలో హోలీ పండుగ సందర్భంగా 500ల మంది గిరిజనులకు (సుగాలీలకు) సోమవారం వైసిపి యువజన నేత సామినేని వెంకటకృష్ణప్రసాదు స్టీల్‌ప్లేట్లు పంపిణీచేశారు. అలాగే జగ్గయ్యపేట నుండి బలుసుపాడు రోడ్డులో వాసవి కపుల్స్ ప్రతినిధులు 100 రోజులపాటు నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని కృష్ణప్రసాద్ ప్రారంభించారు.

**1000 మంది విద్యార్థులకు పరీక్షల ప్యాడ్స్ కలాలు పంపిణీ**

జగ్గయ్యపేట మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న దాదాపు 1000 మంది విద్యార్థులకు సుజన ఫౌండేషన్ ద్వారా పరీక్షల ప్యాడ్స్ కలాలు పంపిణీ చేశారు. సోమవారం జరిగిన ఈసేవా కార్యక్రమంలో సుజనా ఫౌండేషన్ ఇన్‌ఛార్జి వీరమాచినేని కిషోర్, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంతియాజ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్పొరేట్ శక్తులకు బుద్ధి చెప్పాలి

## చెన్నకేశవరెడ్డికి 33 సంఘాల మద్దతు: టీచర్ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:**రాష్ట్రంలో ఈ నెల 13న జరగనున్న హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలోలన కార్పొరేట్ శక్తులకు తగిన బుద్ధి చెప్పాలని టీచర్ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. పీఆర్‌టీయూ టీఎస్ మద్ధతుతో హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న గుర్రం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని రఘోత్తమ్‌రెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. చెన్నకేశవరెడ్డికి మద్దతు ఇస్తున్న పీఆర్‌టీయూ టీఎస్‌తోపాటు 33 సంఘాలు సోమవారం మహా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించాయి. పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి అధ్యక్షత వహించగా.. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌తోపాటు 33 సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రధాన అధ్యాపక, ఉపాధ్యాయ సంఘాలన్నీ చెన్నకేశవరెడ్డికి మద్ధతు ప్రకటించాయని.. ఆయన గెలుపు నల్లేరుపై నడక అని ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ఉపాధ్యాయ, అధ్యాపకుల ఆత్మగౌరవానికి పరీక్ష అన్నారు.

## జాతీయ మైనార్టీ కమిషన్ సలహాదారుల మండలి సభ్యుడిగా అర్షద్ అయున్‌ఖాన్

**విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ మైనార్టీ కమిషన్ సలహదారుల మండలి సభ్యుడిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఎం. అర్షద్ అయున్‌ఖాన్‌ను నియమితులయ్యారు. ఆ మేరకు కేంద్రమైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి షరిక్ సయీద్ ఉత్తర్వులు జారీ చేసారు. కేంద్ర మైనార్టీ సంక్షేమశాఖ జాతీయ మైనార్టీ కమిషన్ అన్ని రాష్ట్రాలకు సలహదారులను ఎంపిక చేసారు. ఇందులో ఎపి తరపున చిత్తూరు జిల్లాకు చెందిన ఎం,అర్షద్ అయున్‌ఖాన్ ఉన్నారు. ఎం,అర్షద్ అయున్‌ఖాన్ గతంలో పాత్రికేయునిగాను, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, (మైనార్టీ సంక్షేమ శాఖ)కు పీఆర్వోగా వ్యవహరించారు. తనకు బాధ్యతాయుత మైన పదవిని అప్పగించిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి, కేంద్ర మైనార్టీ సంక్షేమ శాఖా స్మృతి ఇరానీకి, జాతీయ మైనార్టీ కమిషన్ చైర్మన్ ఈక్వల్ సింగ్ లాలాపురాకు, సభ్యురాలు సయ్యద్ షహజా దికి ఎం,అర్షద్ అయున్‌ఖాన్‌ను కృతజ్ఞతులు తెలి పారు. మైనార్టీల అభ్యుదయం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# ప్రీతి కేసును ప్లాన్ ప్రకారమే నీరుగారుస్తున్న సర్కారు



మహిళల తరుపున పోరాడుతున్న ఏకైక పార్టీ బిజెపి

మహిళలపై అఘాయిత్యాలకు నిరసనగా పార్టీ కార్యాలయంలో నిరసన దీక్ష చేపట్టిన బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళలన మాన, ప్రాణాలకు విలువ లేకుండా పోయిందని, సిఎం బిడ్డ చేతికున్న వాచీకున్న విలువ మహిళలకు లేకుండా పోయిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మండిపడ్డారు. సిఎం బిడ్డ చేతి వాచి విలువ రూ.20లక్షలు అయితే మెడికో విద్యార్థి ప్రీతి చనిపోతే రూ.10లక్షలు ఇస్తాననడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణలో మహిళలపై కొనసాగుతున్న అఘాయిత్యాలకు నిరసనగా రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపి డా.లక్ష్మణ్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు అరుణ, జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, తమిళనాడు సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్.ఇంద్రసేనారెడ్డి, ఈటల రాజేందర్, వివేక్ వెంటకస్వామి, గిరకపాటి మోహన్‌రావు, విజయశాంతి, విజయరామారావు, బూరనర్సయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మనోహర్‌రెడ్డి, ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్, రాష్ట్ర అధికార ప్రతినిధులు సిహెచ్ విఠల్, ఎన్‌వి సుభాష్, రాణి రుద్రమదేవిలు ఈ దీక్షకు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు ఎక్కువ అయ్యాయని, శాంతి భద్రతలను కాపాడటంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అందుకే ఈ దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు.

మెడికో విద్యార్థి ప్రీతి నాయక్ హత్యను నిరసిస్తూ బిజెపి వివధరూపాలలో నిరసన వ్యక్తం చేస్తూనే ఉందని, ప్రజల పక్షాన మొదటి నుంచి కొట్లాడుతుంది బిజెపి మాత్రమే అన్నారు. తెలంగాణ వచ్చింది మహిళల వంటావార్పు నుంచి కన్నపేగుల బలిదానాలతో అన్నారు. ఎప్పుడు ఏ బిఆర్ఎస్ గుండా వచ్చి దాడి చేస్తారోననే భయం పట్టుకుందన్నారు. జుబ్లిహిల్స్, నిర్మల్, మంథనితో సహ రాష్ట్రంలో మహిళలు, విద్యార్థినులపై వరుసగా అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నా సిఎం పట్టించుకోవడం లేదన్నారు. పూటకో అత్యాచారం, రోజుకో హత్య జరుగుతున్నా నోరు విప్పడం లేదన్నారు. సిఎం వ్యవహారం చూస్తుంటే మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు చేసే వాళ్లకు ప్రోత్సాహక బహుమతులు ఇచ్చినా ఆశ్యర్చపోనక్కర్లలేదన్నారు.

మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగిని బిజెపి పోరాడుతుందని అండగా భరోసా ఇస్తుందని, వాళ్లలో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తుందని, వారికి మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు ధర్నాలతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సారి బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలకు గుణపాఠం చెప్పాలని మహిళలు నిర్ణయించుకున్నారన్నారు.

బిజెపి అధికారంలోకి వస్తే న్యాయం జరుగుతుందన్న నమ్మకంతో ఉన్నారని, వాళ్లకు భరోసా ఇచ్చేందుకు ఈ నిరసన దీక్ష చేపట్టినట్లు తెలిపారు. ఏ ఆశయం కోసం తెలంగాణ సాధించుకున్నామో ఆ ఆశయాలు నెరవేరాలంటే మహిలలకు రక్షణ ఉండాలంటే అదిబిజెపితోనే సాధ్యం అన్నారు.



## వేడుకగా నాల్గవరోజు మలయప్ప జలవిహారం

**తిరుమల,మార్చి 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలకొండపై కోనేటిరాయుడికి వేడు కగా జరుగుతున్న సాలకట్ల తెప్పోత్సవాల్లో నాల్గవ రోజు సోమవారం రాత్రి శ్రీదేవిభూదేవి సమేతుడై శ్రీమలయప్పస్వామివారు తెప్పపై విహరించి భక్తులను కటాక్షించారు. సాలకట్ల తెప్పోత్సవాలు ఐదురోజులు జరుగుతాయి. మూడవరోజు నుంచి చివరి రోజు వరకు మలయప్పస్వామి ఉత్సవ మూర్తులు తెప్పపై విహరిస్తారు. సోమవారం సాయంత్రం ఆలయం లోపల నుంచి వెలుపలకు తీసుకువచ్చిన మలయప్ప ఉభయదేవేరులను భక్తితో వాహనసేవకులు తమ భుజాలపై మోసుకుని ఆలయ మాఢవీధుల్లో విహరిస్తూ పుష్కరిణి వద్దకు తీసుకువచ్చారు. ఇక్కడ స్వామివారిని తెప్పపై వేంచేపు చేసిన అర్చకులు కర్పూర హారతులిచ్చి ముందుకు కదిలించారు. భక్తుల గోవింద నామ స్మరణల మధ్య దేవదేవుడు అధిరోహించిన తెప్ప పుష్కరిణిలో ప్రదక్షిణలు చేసిన తరువాత స్వామి వారిని ఆలయానికిచేర్చారు. ఈ తెప్పోత్స వంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఎస్ఇ 2 జగదీశ్వరరెడ్డి, పాల్గొన్నారు.

# మహిళా వర్సిటీలో మౌలిక వసతులకు త్వరలో శంకుస్థాపన



హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర మహిళా విశ్వవిద్యాలయం మొదటి ఇన్‌ఛార్జ్ ఉపకులపతిగా సీనియర్ ప్రొఫెసర్, దళిత మహిళ ప్రొఫెసర్ ఎం విజ్జులత అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే యూనివర్సిటీలో మౌలిక వసతుల కల్పన కోసం శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. మహిళా యూనివర్సిటీ ఇన్‌ఛార్జ్ వీసీగా ప్రొఫెసర్ విజ్జులతను రాష్ట్ర

## దళిత మహిళా ప్రొఫెసర్‌ను వీసిగా నియమించిన సిఎంకు లింబాద్రి కృతజ్ఞతలు

ప్రభుత్వం శనివారం నియమించిన నేపథ్యంలో వర్సిటీ వీసిగా ఆమె సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మం డలి ఛైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ఓయూ వీసీ ప్రొఫెసర్ దండెబోయిన రవీందర్ యాదవ్, ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ పాల్గొన్నారు. దేశంలోనే అత్యధిక శాతం విద్యార్థినిలు, మహిళలు ఉన్నత విద్యలో చేరడం ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న సంక్షేమ పథకాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల ఏర్పాటు వల్లనే సాధ్యమైందన్నారు. చిన్న వయస్సులో పెళ్లిలు చేయకుండా రాష్ట్రంలో షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలను ప్రవేశపెట్టడంతో చిన్న వయస్సులో పెళ్ళిళ్ళు చేయకుండా బాలికలను చదివిస్తున్నారని తెలిపారు. ప్రాథమిక విద్య నుంచి డిగ్రీ వరకు బాలికలకు ఆశ్రమ విద్య అందుబాటులోకి రావడంతో ఉన్నత విద్యలో దేశ సగటు 27ను దాటి తెలంగాణ రాష్ట్రం 40 శాతంగా నమోదయిందని తెలిపారు. అందుకే సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా తెలంగాణకు మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. సీఎం దార్శనికతకు మహిళా విద్యనే నిదర్శనమన్నారు. మహిళా విశ్వవిద్యాలయానికి ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 100 కోట్లను కేటాయించిందన్నారు. మౌలిక వసతుల కోసం త్వరలోనే కోటిలో శంకుస్థాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో యూనివర్సిటీల్లో మౌలిక వసతుల కోసం రూ. 500 కోట్లను కేటాయించిన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు చెప్పారు. ప్రొఫెసర్ విజ్జులత నేతృత్వంలో మహిళా విశ్వవిద్యాలయం అన్ని విధాలుగా పురోభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళా వర్సిటీ ఏర్పాటుకు కృషి చేసిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కోఠి మహిళా కాలేజీలో విద్యను అభ్యసించిన విద్యార్థిని నేడు మహిళా విశ్వవిద్యాలయానికి ఉపకులపతి అయ్యారని ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ రవీందర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మహిళా విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా నియమించి తనపై గురుతర బాధ్యతను మోపారని ప్రొఫెసర్ విజ్జులత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ.. ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెడతానని మరింత కష్టపడి పనిచేస్తానని ఇన్‌ఛార్జ్ వీసీ చెప్పారు.

# రాష్ట్రంలో కార్పొరేట్ కాలేజీలను నిషేధించాలి

## సంక్షేమ హాస్టళ్ల విలీనం ఆలోచన విరమించుకోవాలి: ఏఐఎస్ఎఫ్

హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త: విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్న కార్పొరేట్ కాలేజీలను తెలంగాణ రాష్ట్రంలో నిషేధించాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. కార్పొరేట్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటూ ఉంటే.. ఆయా కార్పొరేట్ కాలేజీలను పిలిచి విద్యార్థులపై ఒత్తిడి పెట్టవద్దని కోరుతూ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చర్చించడం సరైంది కాదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ అన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలు ప్రధానంగా కార్పొరేట్ కాలేజీల్లోనే జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఏడాది ఈ కాలేజీల్లోనేన పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ ఆయా కాలేజీలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని మణికంఠ, పుట్టా లక్మణ్ మండిపడ్డారు. కార్పొరేట్ కాలేజీల్లో వేధింపులను భరించలేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటూ ఉంటే అధికారులు పట్టించుకోవడం లేదని.. కఠిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్స్‌ను నిర్వీర్యం చేసే విధంగా 50 మంది కంటే తక్కువగా ఉన్న హాస్టల్స్‌ని సమీపంలో ఉన్న హాస్టల్స్‌లో విలీనం చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు విద్యాప్రమాణాలు మెరుగుపడటానికి సంక్షేమ హాస్టల్స్ చాలా ఉపయోగపడుతున్నాయని.. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్స్ విలీనం ఆలోచనను విరమించుకోవాలన్నారు. సంక్షేమ హాస్టల్స్‌లో ఇంకా మౌలిక వసతులను మెరుగుపరచడానికి భవనాలను ఆధునీకరించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీటిపై చర్యలు తీసుకోకుండా.. విద్యార్థులు రావడం లేదనే సాకుతో హాస్టల్స్‌ను విలీనం చేయడం తగదన్నారు. సంక్షేమ హాస్టల్స్‌ను విలీనం చేస్తే ఉద్యమం తప్పదని హెచ్చరించారు.



ఎంఎల్ మల్లయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

# గంగపుత్ర సమస్యలపై ప్రభుత్వాలతో పోరాడిన యోధుడు ఎఎల్ మల్లయ్య

## ఎంపి మోపినేని వెంకటరమణ

హైదరాబాద్ (ధర్నాచౌక్), మార్చి 6, ప్రభాతవార్త: గంగపుత్ర సమస్యలపై ప్రభుత్వాలతో పోరాడిన యోధుడు ఏ.ఎల్.మల్లయ్య అని ఎంపి మోపినేని వెంకటరమణ అన్నారు. సోమవారం గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.ఎల్.మల్లయ్య సంస్మరణ సభ లోయర్ ట్యాంక్‌బండ్‌లోని బీ.ఎస్.ఆర్.వి.నాయుడు కాలేజీలో నిర్వహించారు. ఈ సభకు కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు, జాతీయ బీసీ కమీషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ ఎం.ఎస్. రావు, తెలంగాణ బీసీ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్, మాజీ మంత్రి కొల్లు రవీందర్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, జననాట్యమండలి విమలక్క, ప్రొఫెసర్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొని ఏ.ఎల్.మల్లయ్య చిత్రపటానికి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గంగపుత్ర జాతీకి పెద్ద దిక్కుగా నిలిచిన మల్లయ్య అకాలమరణంతో జాతి గొప్ప నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాలలో మత్స్యకారుల హక్కుల కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు ఏ.ఎల్.మల్లయ్య అని కొనియాడారు. ఆయన ఆదర్శాలు కొనసాగించాలని, సమస్మరణ సభను పురస్కరించుకుని అవార్డులు ప్రకటించాలని సూచించారున్నారు.

# పెళ్లి చేసుకుంటానని నమ్మించి మహిళపై అత్యాచారం

## ఆ తర్వాత ప్రియుడు నిరాకరించడంతో బాధితురాలి ఆత్మహత్యాయత్నం

పెద్దేముల్, మార్చి 6, ప్రభాతవార్త: పెళ్లి చేసుకుంటానని పలుమార్లు మహిళపై అత్యాచారానికి పాల్పడి తీరా పెళ్లికి నిరాకరించడంతో ఓ మహిళ ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. పెద్దేముల్ ఎస్ఐ అన్వేష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్‌కు చెందిన ఓ మహిళకు 15 సంవత్సరాల క్రితం పెళ్లిచేయగా ఆమె భర్త ఆమెను వదిలేసాడు. అప్పటినుంచి ఆమె తన తల్లిదండ్రుల వద్ద పెద్దేముల్‌లోనే ఉంటూ జీవనం కొనసాగిస్తున్నది, అయితే ఇటీవల ఆమె తల్లితండ్రులు కూడా చనిపోయారు. అప్పటి నుంచి ఆమె ఇంటి వద్ద ఒంటరిగా నివసిస్తోంది. పెద్దేముల్ గ్రామానికి చెందిన చిరువాటి అంజయ్య తరచుగా ఆమె ఇంటికి వచ్చే క్రమంలో అతనితో ఆమెకు చనువు ఏర్పడింది. అయితే అంజయ్య ఆమెను నమ్మించి నిన్ను పెళ్లి చేసుకుంటానని మోసగించి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అయితే ఈ నెల 4న తనను పెళ్లి చేసుకోమని అంజయ్యను ఆమె అడుగగా, 'నిన్ను పెళ్లి చేసుకోను. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో' అని దుర్భాషలాడాడు. తనను నమ్మించి మోసం చేసాడనే మనస్తాపంతో బాధితురాలు సోమవారం పోలీస్‌స్టేషన్ ముందు గుళికలమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో ఆమెను వెంటనే తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. బాధితురాలు పిర్యాదు మేరకు చిరువాటి అంజయ్యపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. అంజయ్యకు పెళ్లయి ఐదుగురు సంతానం ఉన్నారు.

# ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రజలను మోసం చేస్తోంది

- ప్రజలను చైతన్యపరచడమే కాంగ్రెస్ లక్ష్యం
- 10న జగిత్యాలలో హాథ్ సే హాథ్ జోడో అభియాన్
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడానికే కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టడం జరి గిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో సోమవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ డంలో విఫలమయ్యాయి. ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడంతోపాటు కాంగ్రెస్ ఆవశ్యకతను తెలియజేసేందుకు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాథ్ ఏ హాథ్ జోడో అభియాన్ చేపట్టారన్నారు. సామాన్యులపై పన్నుల రూపంలో కేంద్రం 75 శాతం, రాష్ట్రం 25 శాతం పన్నుల భారం వేస్తున్నాయని ఎమ్మెల్సీ అన్నారు.

గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఉపాధి హామీ పథకానికి కేంద్రం 2022-23లో రూ.98 వేల కోట్లు కేటాయించి, 2023-24లో రూ.72 వేల కోట్లకు కుదించారని, ప్రత్యక్షంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనుల్లో కూలీలకు ప్రాధాన్యత కల్పించకుండా మెటీరియల్‌కే ఎక్కువ ఖర్చు చేస్తూ, కూలీల హక్కులను కాలరాస్తూ పరోక్షంగా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శించారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా నేటికి రూ.37 వేల వరకే రుణ మాఫీ చేశారని ధ్వజమెత్తారు.

**10న జగిత్యాలలో హాథ్ సే హాథ్ జోడో..**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 10న పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాథ్ సే హాథ్ జోడో భాగంగా చల్‌గల్ నుండి పాదయాత్ర చేపట్టనున్నారు. చల్‌గల్ నుండి గాంధీనగర్, ఉప్పరి పేట, మంచినీళ్ల బావి, తీన్‌ఖని, టవర్ సర్కిల్, రాంబజార్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు పాదయాత్ర చేపట్టనున్నారు. రాజకీయాలకు అతీతంగా రైతులు, మహిళలు, బలహీన వర్గాల ప్రజలు యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# గోదావరి మెయిన్‌పైప్‌లైన్ పనులు 24 గంటలపాటు వాయిదా

హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగరానికి మంచీనరు సరఫరా చేస్తున్న గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై మొదటి దశంలో సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లి వద్ద చేపట్టాల్సిన గోదావరి మెయిన్ 3000 ఎంఎం డయా పంపింగ్ మెయిన్ పైపు లైన్ బ్రిడ్జి పాసింగ్-బైపాసింగ్, ఇంటర్ కనెక్షన్ పనులు 24గంటల పాటు వాయిదా వేస్తున్నట్లు జలమండలి ఎండి దానకిషోర్ వెల్లడించారు. హోళి పండగ నేపథ్యంలో ప్రజలకు నీటి ఇబ్బందులు కలుగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వే నూతనంగా కుకునూర్‌పల్లి వద్ద నిర్మిస్తున్న రైల్వే లైన్ నిర్మాణానికి ఆటకం కలుగకుండా గోదావరి మెయిన్‌పైప్‌లైన్‌కు జంక్షన్ పనులు జరపాల్సి ఉంది. వీటిని ఈనెల 8వ తేదిన బుధవారం నుంచి 10వ తేది శుక్రవారం వరకు చేయాలని ముందుగా నిర్ణయించారు. అయితే హోలి పండగ నేపథ్యంలో ప్రజలకు నీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 24గంటల పాటు వాయిదా వేయాలని నిర్ణయించారు.

**హోలీ పండగ నేపథ్యంలో ఇబ్బందులు రాకుండా నిర్ణయం**

**9, 10 తేదీల్లో నగరంలో పలు ప్రాంతాల్లో నీటిసరఫరా అంతరాయం**

ఈనెల 9వతేది గురువారం ఉదయం 6గంటల నుంచి 11వ తేది శనివారం 6గంటల వరకు మొదలు పెట్టనున్నారు. ఈ పనులు 48గంటలలో పూర్తిచేయడానికి సన్నాహాలు చేస్తున్నామని అధికారులు తెలిపారు. నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జలమండలి అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

పూర్తిగా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడే ప్రాంతాలు

1. ఓ అండ్ ఎం డివిజన్-12 కుత్బుల్లాపూర్: షాపూర్, చింతల్, జీడిమెట్ల, వాణి కెమికల్స్, జగదీర్‌గుట్ట, గాజులరామారం, సూరారం.
2. ఓ అండ్ ఎం డివిజన్-12 మల్కాజిగిరి, అల్వాల్ : డిఫెన్స్ కాలనీ
3. ఓ అండ్ ఎం డివిజన్-19 నాగారం/దమ్మాయిగూడ, కీసర
4. ఓ అండ్ ఎం డివిజన్-23 బొల్లారం: రింగ్‌మెయిన్- 3
5. ఓ అండ్ ఎం డివిజన్-25 కొంపల్లి, గుండ్లపోచంపల్లి ప్రాంతాలు ఆర్‌డబ్ల్యుఎస్ ఆఫ్ టేక్ ప్రాంతాలు కొండపాక-జనగామ, సిద్దిపేట, ప్రజ్ఞాపూర్- గజ్వేల్, ఘన్‌పూర్ మేడ్చేల్, శామీర్‌పేట, కంటోన్మెంట్ ప్రాంతం, ఎంఈఎస్, తుర్కపల్లి బయోటెక్ పార్కు
6. ఓ అండ్‌ఎం డివిజన్-14 ఉప్పల్ : కాప్రా మున్సిపాలిటీ పరిధి పాక్షికంగాఅంతరాయం ఏర్పడే ప్రాంతాలు
7. ఓ అండ్ ఎం డివిజన్-6. ఎస్‌ఆర్‌నగర్ బోరబండ, వెంకటగిరి, బంజారా హిల్స్ రిజర్వాయర్ ప్రాంతాలు, ఎర్రగడ్డ, అమీర్‌పేట, ఎల్లారెడ్డిగూడ, యూసుఫ్‌గూడ
8. ఓ అండ్ ఎం డివిజన్-9కుకట్‌పల్లి కెపిహెచ్‌బి, మల్యాసియన్ టౌన్‌షిప్ రిజర్వాయర్ ప్రాంతాలు
9. ఓ అండ్ ఎం డివిజన్-15 శేరిలింగంపల్లి: లింగంపల్లి నుంచి కొండాపూర్ వరకు ప్రాంతాలు, గోపాల్‌నగర్, మయూర్‌నగర్ రిజర్వాయర్ ప్రాంతాలు.
10. ఓ అండ్ ఎం డివిజన్-23 నిజాంపేట ప్రగతినగర్ ప్రాంతం, నిజాంపేట, బాచుపల్లి

# అన్ని ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రెటరీ నర్సింగరావు

శివ్వంపేట, మార్చి 6, ప్రభాతవార్త: శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాలలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ సింగాయపల్లి నర్సింగరావు సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా మన ఊరు-మన బడి కార్యక్రమం క్రింద శివ్వంపేటలోని ఉన్నత పాఠశాల, చిన్నగొట్టి ముక్కులలోని ఉన్నత పాఠశాలల సుందరీకరణ అభివృద్ధి పనులకు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షిషాలతో కలిసి మన ఊరు-మన బడి, ఉపాధి హామీ, సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన పలు కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాప నలు చేశారు. మందుగా మండల కేంద్రమైన శివ్వంపేటలో 1 కోటి 60 లక్షల 69 వేల ఖర్చుతో నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణం, పాఠశాలల మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చిన్నగొట్టిముక్కులలో సుమారు 87 లక్షలతో నిర్మించి మిషన్ భగీరథ ట్యాంక్‌ను, డైనింగ్ హాల్‌ను ప్రారంభించారు. 1 కోటి 7 లక్షల 43 ఖర్చుతో నిర్మించనున్న ప్రాథమిక పాఠశాల భవనం మరమ్మత్తులు, శౌచాల యాలు, ప్రహారీ గోడల నిర్మాణం, 2 కోట్ల 28 లక్షల ఖర్చుతో అంగన్వాడీ అదనపు నిర్మాణం, బ్యాడ్మింటన్ స్టేడియం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందిననాడే ఆర్థికంగా అభివృద్ధి సాధించినట్లని అన్నారు. కొన్ని గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి అన్ని మౌలిక సదుపాయలు కల్పించి డిజిటల్ లెర్నింగ్ పద్ధతి ద్వారా బోధన జరిపి వాటి ఫలితాల ఆధారంగా మిగితా ప్రాంతాల్లో అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందినట్లని ఆయన అన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రిన్సిపల్ సెక్రటరీ నర్సింగరావు సహాయ సహకారాలు, అధికారుల సమన్వయం సహకారాలతో ఎటువంటి మచ్చ లేకుండా నర్సాపూర్ నియోకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు పరుస్తామన్నారు. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి 82 కోట్ల మంజూరయ్యాయని, వచ్చే ఏప్రిల్‌లో మరో 40 కోట్లు ముఖ్యమంత్రి ఇవ్వనున్నారని, రోడ్లకు మహర్ధశ వచ్చిందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని తరచూ అధికారులతో సమీక్షిస్తూ పనులు వేగవంతంగా నాణ్యతతో చేసేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టికల్ సర్వీసెస్ అధికారులు, ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, స్థానిక సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, బాలమణి నరేందరర్, ఆర్డీవో సాయిరాం, డీఈవో రాధాకిషన్, డీపీఆర్‌వో శాంతకుమార్, మిషన్ భగీరథ అధికారి కమలాకర్, జిల్లా సంక్షేమాధికారి బ్రహ్మాజీ, ఎంపీటీసీ సభ్యులు దశరథ, ఐసీడీఎస్ సీడీపీవో హేమభార్గవి, స్థానిక నాయకులు కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, కిషన్‌రావు, దర్శణ్‌రావు, నారాయణరావు, భిక్షపతిరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ నర్సింగరావు

# అంగరంగ వైభవంగా బృందావన శ్రీనివాసుని బ్రహ్మోత్సవాలు

గుంటూరు కల్చరల్, మార్చి 6,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్ గుంటూరు తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన కలియుగవైకుంఠ పీఠ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో శుభకృత్ నామ సంవత్సరం 24వ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న క్రమంలో సోమవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో భారతీ ధార్మిక విజ్ఞానపరిషత్ బొల్లేపల్లి సత్యనారాయణ,లలితాంబ దంపతుల నిర్వహణలో వేదమంత్రాల నడుమ రుత్విక్కులు చండీహోమం నిర్వహించారు.శ్రీ పద్మావతి కళ్యాణ వేదికగా విశేషంగా పాల్గొన్న సువాసినులకు సువాసినీ పూజ లలిత పారాయణం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి.అనంతరం తీర్థప్రసాద వితరణ జరిగింది.సాయంత్రం వివిధ మేళతాళాలతో జానపద కళారూపాలతో శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి రథోత్సవం కనుల పండువగా గోవిందనామస్మరణతో విశేషంగా జరిగింది.బ్రహ్మోత్సవ ఉపన్యాస కార్యక్రమంలో అనేకమంది పీఠాధిపతులు,న్యాయమూర్తులు పాల్గొని వెంకటేశ్వరస్వామి మహత్యాన్ని వివరిస్తూ ఇటువంటి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆలయ పాలకవర్గాన్ని అభినందించారు.ఉపన్యాసకులుగా బ్రహ్మశ్రీ నారాయణం ప్రసాదాచార్యులు పాల్గొన్నారు.సభా కార్యక్రమానికి ఆలయ పాలకమండలి అధ్యక్షులు మన్నెనారాయణ అధ్యక్షత వహించగా నోరి కోదండరామా మూర్తి వ్యాఖ్యానం చేశారు.అనంతరం విశేషంగా తరలి వచ్చిన భక్తులు శ్రీవెంకటేశ్వరస్వామి,అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.కార్యక్రమంలో కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వర రావు,ఊటుకూరి నాగేశ్వరరావు,ఆవుల అమృతరావు,సూర్యదేవర వెంకటేశ్వర్లు,కోశాధికారి లంక సూర్యనారాయణ,పుట్టగుంట ప్రభాకర్‌రావు,తదితర పాలకవర్గం పాల్గొన్నారు.

**కార్యకలాపాలు మరింత విస్తరణ**

గుంటూరు విద్య, మార్చి 06,ప్రభాతవార్త : మహిళల కోసం మోడెనిక్ లైఫ్‌స్టైల్ యొక్క ప్రీమియం లింగ్రీబ్రాండ్,ఎనమోర్,తమ ఎక్స్‌క్లూజివ్ బ్రాండ్ ఔట్‌లెట్‌ను ప్రారంభించడం ద్వారా రాష్ట్రంలో తన కార్యకలాపాలను మరింతగా విస్తరించడం జరిగిందని సంస్థ ప్రతినిధి తెలిపారు.ఈ స్టోర్‌లో పూర్తిస్థాయిలో ఎనమోర్ ఉత్పత్తులను అందిస్తారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మోడెనిక్ లైఫ్‌స్టైల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ సునీల్ సేథీ మాట్లాడుతూ...ఈ అవిష్కరణతో రాష్ట్రంలో ప్రవేశించడంతో పాటుగా రాష్ట్రంలో కార్యకలాపాలు విస్తరించాలని అనుకుంటున్నామని అన్నారు.

# ఆదరణ కోల్పోతున్న నేటి యువ టెన్నిస్ క్రీడాకారులు

-ఖరీదైన క్రీడకు స్పాన్సర్ల కొరత

గుంటూరు స్పోర్ట్స్, మార్చి 6,ప్రభాతవార్త : రాష్ట్రంలో యువ టెన్నిస్ క్రీడాకారులు ఆదరణ కోల్పోతున్నారని పలువురు క్రీడాకారుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.టెన్నిస్ క్రీడ అంటే ఖరీదైన క్రీడ అని,ఎంతోమంది ఖరీదైన వ్యక్తులకే క్రీడలో ప్రవేశం ఉంటుందని ఒక నానుడి ఉండేది.కానీ నేడు మధ్యతరగతి కుటుంబాల నుండి కూడా క్రీడాకారులు టెన్నిస్ క్రీడలో ప్రవేశం పొందుతూ ఎన్నో రాష్ట్ర,జాతీయ స్థాయి విజయాలు సాధిస్తూ అటు జిల్లా,రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతలు గడిస్తున్నారు.రాష్ట్రంలో యువ టెన్నిస్ క్రీడాకారులకు టెన్నిస్‌పోటీల నిర్వహణ చాలా తక్కువ జరగడం వల్ల వారిలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయలేక ఎంతోమంద్రి క్రీడాకారులు మధ్యలోనే వెనుకంజ వేస్తున్నారని చెప్పవచ్చే,టెన్నిస్ పోటీల నిర్వహణకు రాష్ట్రంలో ఎక్కడా నిర్థిష్టంగా 6,4 టెన్నిస్ కోర్టుల సముదాయం లేకపోవడంతో కొన్నిప్రతిష్టాత్మకమైన పోటీలు నిర్వహించలేకపోవడం విచారకరం.ఈ పోటీలు అందుబాటులో లేకపోవడంతో వేరే రాష్ట్రాలకు వెళ్ళి పోటీల్లో పాల్గొనడం క్రీడాకారుల తల్లిదండ్రులు ఆర్థికంగా ఎంతో ఖర్చు అవుతోంది.ఖర్చు భరించలేక కొ ంతమంది క్రీడాకారుల తల్లిదండ్రులు తమ పిల్లలను పోటీలకు పంపలేకపోతున్నట్లు చెబుతున్నారు.యువ క్రీడాకారులకంటే సీనియర్‌లకే ఎక్కువ పోటీలు ఇటీవల కాలంలో నిర్వహిస్తున్నారని,యువ క్రీడాకారులను పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.పోటీలు జరగకపోవడం వల్ల క్రీడాకారుల్లో పోటీతత్వం లేకపోవడంతో అనేక పోటీల్లో ప్రతిభ కనబర్చలేకపోవడంతో నిరాశకు గురవుతున్నారు.పోటీల్లో గెలుపొందినప్పుడే క్రీడాకారులను గుర్తిస్తున్నారు కానీ,ఆ పోటీల్లో గెలవడానికి ముందు కావాల్సిన సౌకర్యాలు సమకూర్చుకునేందుకు స్పాన్సర్లు ఎవరూ ముందుకు రాకపోవడం వల్ల క్రీడాకారులు ఎన్నో అవకాశాలు కోల్పోతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు.మనరాష్ట్రంలో ఐటా,ప్రైవేటు టోర్నమెంట్‌లో గతంలో బాగా నిర్వహించేవారని,ఈ పోటీల నిర్వహణకు స్పాన్సర్లు లేకపోవడంతో నిర్వాహకులు కూడా ముందుకు రాలేకపోతున్నారు.దీంతో పోటీలు నిర్వహించలేకపోతున్నారనడానికి కారణంగా నిలుస్తుంది.ఇకనైనా స్పాన్సర్లు ప్రోత్సహిసే టెన్నీస్ టోర్నమెంటులు,జాతీయ స్థాయి క్రీడాకారులకు జిల్లాల నుంచి కొరత ఉండదు.సీనియరక్ష్ టెన్నిస్ క్రీడాకారులు యువ టెన్నీస్ క్రీడాకారుల పట్ల శ్రద్ధ తీసుకుంటే రాష్ట్రం నుంచి జాతీయ క్రీడాకారులను తయారు చేయవచ్చు.అలాగే ఎన్నో రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీలు నిర్వహించ వచ్చని పలువురు తల్లిదం డ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీగౌరికి అంతర్జాతీయ అవార్డు


ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి6, ప్రభాతవార్త: వర్సిటీలోని లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥ కె.శ్రీగౌరికి అంతర్జాతీయ అవార్డు లభించింది. సెంటర్ ఫర్ ఉమెన్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ మార్చి 4వ తేదీన చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో



'ఔట్‌స్టాండింగ్ రీసెర్చర్ ఇన్ లేబర్ అండ్ ఇండస్ట్రీయల్ లా' కింద ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వీసి రాజశేఖర్ శ్రీగౌరీని అభినందించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కలకు మాస్ యాంటీ రాబిస్ వ్యాక్సినేషన్

గుంటూరు నగరపాలకసంస్థ, మార్చి 6,ప్రభాతవార్త : నగర ప్రజలకు వీధి కుక్కల వలన సమస్యలు తలెత్తకుండా నగరపాలక సంస్థ పటిష్ట చర్యలు తీసుకోనుందని వారం రోజుల్లో నగరంలోని వీధికుక్కలకు మాస్ యాంటీ ర్యాబిస్ వ్యాక్సినేషన్ చేయనున్నామని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు తెలిపారు.సోమవారం మేయర్ చాంబర్‌లో నగర కమీషనర్ కీర్తి చేకూరి,పశు సంవర్ధకశాఖ అధికారులు,నగర పాలక సంస్థ ప్రజారోగ్యాధికారులు జంతు ప్రేమికులతో కలసి వీధి కుక్కల నియంత్రణ,ర్యాబిస్ వ్యాక్సినేషన్ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని వీధి కుక ్కల వలన ఏర్పడుతున్న సమస్యలపై ప్రజల నుండి అనేక ఫిర్యాదులు అందుతున్నాయని త్వరలో ఈ సమస్య పరిష్కారమయ్యేలా ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు.కుక్కల కుటుంబ నియంత్రణకు ఏబిసి కూడా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.కమీషనర్ మాట్లాడుతూ నగరంలో సుమారు 20వేలకు పైగా ఉన్న వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడానికి ఇద్దరు పశువైద్యులను కేటాయించాలని పశుసంవర్ధక శాఖకు లేఖ రాశామని,త్వరలో వైద్యులన కేటాయిస్తారన్నారు.సచివాలయాల వారీగా శానిటేషన్ కార్యదర్శులు ద్వారా ప్రతి వీధిలో కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత ్స,యాంటీ ర్యాబిస్ వ్యాక్సినేషన్ చేయించేలా యాక్షన్‌ప్లాన్ తయారు చేస్తున్నామన్నారు.సమావేశంలో ఎంహెచ్‌ఓ భానుప్రకాష్,ఎస్ఎస్‌లు రాంబాబు,ఆనంద్‌కుమార్,పశుసంవర్ధక శాఖాధికారులు,జంతు ప్రేమికులు సురేష్‌కుమార్ జైన్,ప్రదీప్‌కుమార్, సురేష్‌జాగు,తేజోవంత ,నరసింహారావు,రామారావు పాల్గొన్నారు.

# సౌతిండియా హీరోయిన్‌పై మనసు పారేసుకున్న శుభ్‌మన్ గిల్!

**న్యూఢిల్లీ:** టీమిండియా యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ తనకు ఇష్టమైన సెలబ్రిటీ ఎవరో చెప్పాడు. తాజాగా ఓ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శుభ్‌మన్‌గిల్ చెప్పిన సమాధానం ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా హాట్ టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌బ్యూటీ సారాఅలీఖాన్ పేరు చెప్పకుండా సౌతిండియన్ స్టార్ హీరోయిన్ రష్మిక మంధన్న అంటే తనకు చాలా ఇష్టమని గిల్ పేర్కొన్నాడు. దాంతో ఫ్యాన్స్ రష్మిక, గిల్ ఫొటోలతో నెట్టింట వైరల్ చేస్తున్నారు. ప్రస్తుతం శుభ్‌మన్ గిల్, రష్మిక పేర్లు ట్రెండింగ్‌లో నిలిచాయి. టాలీవుడ్ టాప్ హీరో విజయ్ దేవరకొండ లవర్‌పైనే శుభ్‌మన్‌గిల్ మనసు పారేసుకున్నాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. ఓ చానెల్‌లోమాట్లాడిన శుభ్‌మన్‌గిల్ ఇష్టమైన నటిఎవరు? అని అడగ్గా ముందుగా సమాధానం దాటవేయడానికి ప్రయత్నించాడు. కానీ హోస్ట్ పట్టుబట్టడంతో ఓపెన్ అయ్యాడు. తనకు రష్మిక మంధన్న అంటే ఇష్టమని స్పష్టం చేశాడు. ఇక రష్మిక రియాక్షన్‌కోసం ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. సచిన్ టెండూల్కర్ తనయ సారా టెండూల్కర్‌తో శుభమన్‌గిల్ ప్రేమాయణం నడుపుతున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. ఈ ఇద్దరూ సోషల్ మీడియా వేదికగా ఒకరినొకరు ఫాలో అవడంతో పాటు ఒకే తరహా పోస్టులు పెట్టడంతో ఈ వార్తలకు బలం చేకూరింది. అయితే కొద్ది రోజులకు ఈ ఇద్దరూ విడిపోయారనే వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ఆ తర్వాత గిల్ బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్‌అలీఖాన్ కూతురు సారా అలీఖాన్‌తో డేటింగ్ చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ రూమర్లను నిజం చేస్తూ ఈ ఇద్దరూ కలిసి కాఫీ షాపులకు వెళ్లడం, డిన్నర్లు చేయడం వంటి పనులు మీడియాకు చిక్కడంతో ఇద్దరిమధ్య ప్రేమ నిజమేననే ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలోనే శుభ్‌మన్‌గిల్ తన క్రష్ రష్మిక మందన్న అని తెలపడం మరో చర్చకు దారి తీసింది. అయితే సారా అలీఖాన్‌తో ఉన్న ప్రేమాయణాన్ని సైడ్ ట్రాక్ ఎక్కించడానికే గిల్ ఇలా రష్మిక పేరు చెప్పాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. కన్నడ సినిమా కిరాక్ పార్టీతో నటిగా ఆరంగేట్రం చేసిన రష్మిక తెలుగు సినిమాలతో పాపులర్ హీరోయిన్‌గా గుర్తింపు పొందింది. గీతాగోవిందంతో పాటు పుష్ప సినిమా ఆమెను స్టార్ చేసింది. ఇక పుష్ప సినిమాలోని శ్రీవల్లి కారెక్టర్ ఆమెను ప్యాన్ ఇండియా స్టార్‌గా నిలబెట్టింది. బాలీవుడ్‌లో పలు సినిమాలు నటించినా సక్సెస్ కాలేకపోయింది. ఇక రష్మిక మందన్న విజయ్ దేవరకొండతో డేటింగ్ చేస్తున్నట్లు రూమర్లు ఉన్నాయి.

# సెలెక్టర్లు రాజీనామా చేయాలి: గవాస్కర్

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా సెలెక్టర్లపై టీమిండియా మాజీ ఆటగాడు సునీల్ గవాస్కర్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశాడు. జట్టు ఎంపిక సరిగ్గా చేయనందుకు బాధ్యత వహిస్తూ వారు రాజీనామా చేయాలని సూచించాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో మొదటి రెండు టెస్టుల్లో ఆస్ట్రేలియా ఘోరంగా ఓటమిపాలైన సంగతి తెలిసిందే. పిచ్‌లను భారత్ తమకు అనుకూలంగా మార్చుకుందని, అందుకే విజయం సాధించిందని ఆసీస్ మాజీ ఆటగాళ్లు, ఆ దేశ మీడియా అక్కసు వెళ్లగక్కింది. అయితే ఇండోర్‌లో జరిగిన మూడో టెస్టులో కంగారులు విజయం సాధించడంతో వారి నోళ్లకు తాళం పడింది. అయితే ఆస్ట్రేలియా సెలెక్టర్లను భారత మాజీ ఆటగాడు సునీల్ గవాస్కర్ ఇటీవల తీవ్రంగా విమర్శించాడు. ఆస్ట్రేలియా మాజీ ఆటగాళ్లు, కొన్ని మీడియా సంస్థలు పిచ్‌ల గురించి ఆలోచించడం మానేసి సెలెక్టర్లు ఏం చేస్తున్నారో గమనించాలని సూచించాడు. చాలా మంది ఆసీస్ మాజీ ఆటగాళ్లు కొన్ని మీడియా సంస్థలు తమ ఆటగాళ్లను విమర్శిస్తున్నాయి. నిజానికి వాళ్లు టార్గెట్ చేయాల్సింది సెలెక్టర్లను మొదటి రెండు టెస్టులకు అందుబాటులో ఉంటారో లేదో తెలియనప్పుడు ఆ ముగ్గురు ఆటగాళ్లను ఎలా ఎంపిక చేస్తారు? అంటే సగం సిరీస్‌కు కేవలం 13 మంది ఆటగాళ్లను ఎంపిక చేశారన్నమాట. అప్పటికప్పుడు హడావుడిగా స్పిన్నర్ మాథ్యూ కునెమన్‌ను రప్పించారు. అలాంటి స్పిన్నర్ అప్పటికే జట్టులో ఉన్నాడు. ఒకవేళ ఆ ఆటగాడు జట్టుకు అవసరం లేదనుకుంటే అతడిని ఎంపిక చేయడం ఎందుకు. తర్వాత అతడి స్థానాన్ని మరొకరితో భర్తీ చేయడం ఎందుకు? అంటే టీమ్ మేనేజ్‌మెంట్ 12 మంది ఆటగాళ్ల నుంచి 11 మందిని ఎంపిక చేసుకుంటుందా? ఇది మరీ విచిత్రంగా ఉంది. సెలెక్టర్లకు నిజంగా చిత్తశుద్ధి, బాధ్యత ఉంటే వారు రాజీనామా చేయాలి అని సునీల్ గవాస్కర్ వ్యాఖ్యానించారు. మార్చి 9 నుంచి అహ్మదాబాద్ వేదికగా భారత్, ఆసీస్ మధ్య నాలుగో టెస్ట్ ప్రారంభం కానుంది.

# ప్రధానుల రాకతో టిక్కెట్లు బ్లాక్ చేయలేదు

## అవన్నీ గాలి వార్తలే!: జిసిఎ




**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అహ్మదాబాద్ వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్న నాలుగో టెస్ట్ మ్యాచ్ తొలి రోజు టికెట్లు ఆన్‌లైన్ వేదికగా అందుబాటులో ఉన్నాయని గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ ప్రకటించింది. ఈ టెస్ట్ మ్యాచ్ చూసేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీతో పాటు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్‌లు ముఖ్య అతిథులుగా రానున్నారు. ఇక ప్రధానుల రాక నేపథ్యంలో తొలిరోజు ఆటకు సంబంధించిన టికెట్లను జిసిఎ బ్లాక్ చేసిందని ప్రచారం జరుగుతోంది. భద్రత నేపథ్యంలో టికెట్లు బ్లాక్ చేశారని కొందరంటే బిజెపి బిజెపి కార్యకర్తల కోసమే టికెట్లు అమ్మడం లేదని మరికొందరు కామెంట్ చేశారు. అయితే ఈ ప్రచారాన్ని జిసిఎ ఖండించింది. ఇవన్నీ గాలి వార్తలేనని స్పష్టం చేసింది. ప్రేక్షకులు లేకుండా టెస్ట్ మ్యాచ్‌ను నిర్వహిస్తే తమకు ఏం వస్తుందని ప్రశ్నించింది. టికెట్ల విషయమై జిసిఎ సెక్రటరీ అనిల్ పాటిల్ మీడియాతో మాట్లాడారు. నాలుగో టెస్ట్ తొలిరోజు ఆటకు సంబంధించిన టికెట్లు బ్లాక్ చేశారని జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదు. ఈ మ్యాచ్ తొలిరోజు ఆటకు సంబంధించిన టికెట్లు బుక్‌మై షో యాప్‌లో అందుబాటులో ఉన్నాయి. అయితే భద్రతా కారణాల వల్ల కొన్ని ఎంపిక చేసిన సీట్లలో మాత్రం ప్రేక్షకులను అనుమతించడం లేదు. మిగిలిన సీట్లు అభిమానులు యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చు అని స్పష్టం చేశారు. మరోవైపు క్రికెట్ ఆస్ట్రేలియా సైతం అహ్మదాబాద్ టెస్ట్‌కు సంబంధించిన టికెట్లు బుక్‌మై షోలో అందుబాటులో ఉన్నాయని ట్వీట్ చేసింది. ఇరు దేశాల ప్రధానులు రానున్న నేపథ్యంలో అహ్మదాబాద్ టెస్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రపంచంలోనే అతి పెద్ద క్రికెట్ స్టేడియం అయిన నరేంద్రమోడీ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుండగా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొంటారని జిసిఎ భావిస్తోంది. అంతేకాకుండా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఈ మ్యాచ్ ఫలితంతోనే సిరీస్ విజేత తేలనుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు 2,1తో ఆధిక్యంలో ఉన్న భారత్, చివరి మ్యాచ్ గెలిస్తే సిరీస్‌తో పాటు వరల్డ్ టెస్ట్ చాంపియన్ షిప్ ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకోనుంది. ఇక ఇండోర్‌లో పూర్తిగా టర్నింగ్ ట్రాక్ తయారుచేసి ఐసిసిఆగ్రహానికి గురైన బిసిసిఐ చివరి టెస్ట్‌లో ఎలాంటి వికెట్ తయారు చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. వ్యక్తిగత కారణాలతో ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ స్వదేశం పయనం కాగా స్టీవ్ స్మిత్ తాత్కాలిక సారథిగా జట్టును నడిపిస్తున్నాడు. ఇండోర్ టెస్ట్‌లో తనదైన సారథ్యంతో జట్టుకు విజయాన్నందించాడు. నాలుగో టెస్ట్‌కు కూడా కమిన్స్ దూరమవడంతో స్మిత్ సారథ్యంలోనే ఆసీస్ బరిలోకి దిగనుంది.

# టెస్టుల్లో పూర్వపు ఫామ్ అందుకోని కోహ్లీ



**అతను త్వరలోనే భారీ స్కోర్లు చేస్తాడని నా నమ్మకం**

**మద్దతుగా నిలిచిన ఆస్ట్రేలియా మాజీ లెజెండ్ రికీ పాంటింగ్**

**న్యూఢిల్లీ:** టీమిండియా సూపర్ స్టార్ విరాట్ కోహ్లి తన పూర్వపు ఫామ్ అందుకోలేదు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మళ్లీ ఫామ్ అందుకున్నట్లే కనిపించినా కూడా టెస్టుల్లో మాత్రం అతని చెత్త ఫామ్ కంటిన్యూ అవుతూనే ఉంది. అయితే ఆస్ట్రేలియా మాజీ లెజెండ్ రికీ పాంటింగ్ మాత్రం కోహ్లికి మద్దతుగా నిలిచాడు. టెస్టుల్లో కూడా కోహ్లి తన పూర్వపు ఫామ్ త్వరలోనే అందుకుంటాడని తేల్చి చెప్పాడు. గతంలో దాదాపు మూడేళ్లపాటు కోహ్లి ఫామ్‌లో లేడు. అప్పుడు కూడా పాంటింగ్ మాత్రం అతనికి మద్దతుగానే నిలిచాడు. కోహ్లి ఒక ఛాంపియన్ ప్లేయర్ అని, అలాంటి వాళ్లు కచ్చితంగా తిరిగి ఫామ్ అందుకుంటారని చెప్పాడు. ఇప్పుడు కూడా అతను అదే విషయం చెప్పాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కోహ్లి పెద్దగా రాణించని సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు మూడు టెస్టులు ఆడిన కోహ్లి మొత్తమ్మీద కేవలం 111 పరుగులు మాత్రమే చేశాడు. అంతేకాదు, అంతకుముందు 50పైగా ఉన్న అతని టెస్ట్ సగటు కూడా 48కి పడిపోయింది. దీంతో అతన్ని కూడా జట్టులో నుంచి తీసేయాలని కొందరు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే వీళ్లందరికి భిన్నంగా పాంటింగ్ మాత్రం కోహ్లికి అండగా నిలిచాడు. ఖచ్చితంగా అతను పరిమిత ఓవర్ల క్రికెట్‌లో వచ్చినట్లే టెస్టుల్లోనూ ఫామ్ అందుకుంటాడని స్పష్టం చేశాడు. కోహ్లి విషయంలో నేను ఎప్పటి నుంచో ఒకటే మాట చెప్తున్నా. అతని వంటి ఛాంపియన్ ప్లేయర్లు ఎలాగోలా మళ్లీ గాడిలో పడతారు. ప్రస్తుతానికి కొంచెం కరువులో ఉండొచ్చు. అతను పరుగులు చేయాలని మనం అంతా అనుకుంటాం. కానీ అతను చెయ్యలేకపోవచ్చు. కానీ కోహ్లి కూడా రియలిస్ట్. ఒక బ్యాటర్ పరుగులు చేయలేకపోతుంటే అతనికి కూడా విషయం అర్థం అవుతుంది. అందుకే ప్రస్తుతం పరుగులు లేకపోవడం గురించి నేను పెద్దగా పట్టించుకోను. అతను త్వరలోనే భారీ స్కోర్లు చేస్తాడని నా నమ్మకం అని పాంటింగ్ తేల్చేశాడు. అలాగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఇరు జట్లలోని బ్యాటర్లు అంత గొప్ప ఫామ్ చూపించడం లేదు. ఎవరూ భారీ స్కోర్లు చేయలేకపోతున్నారు. దీనిపై కూడా పాంటింగ్ మాట్లాడాడు. ఈ సిరీస్‌లో ఎవరి ఫామ్ గురించి నేను పట్టించుకోను. ఎందుకంటే ఈ పిచ్‌లు బ్యాటర్లకు పీడకలలు. మొదటి రెండు టెస్టుల్లో ఓడిన తర్వాత మూడోది గెలవడానికి ఆసీస్ అద్భుతంగా పుంజుకుంది. ఈ పిచ్‌లపై బ్యాటింగ్ ఎంత కష్టంగా ఉందో మనకు కనిపిస్తూనే ఉంది. ఇది జస్ట్ కొంచెం టర్న్ ఎక్కువ ఉండటం వల్ల వచ్చిన సమస్య కాదు. ఈ పిచ్‌లపై బౌన్స్ ఎలా ఉంటుందో ఎవరికీ తెలియడం లేదు. దీంతో ప్రతి బంతికీ బ్యాటర్లు గెస్ చేస్తూ ఉండాల్సి వస్తోంది. దీంతో పిచ్‌పై బ్యాటర్లకు నమ్మకం పోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో బ్యాటింగ్ చేయడం మామూలు విషయం కాదు అని పాంటింగ్ వివరించాడు.

# బులియన్ మార్కెట్ కళకళ



**ముంబై, మార్చి 6:** ప్రపంచ దేశాలలో బంగారాన్ని అమితంగా కొనుగోలు చేసే దేశంగా భారత దేశానికి ఒకప్రత్యేకమైన స్థానం ఉంది. అయితే ఇటీవల కాలంలో బంగారం ధరల దూకుడుతో బంగారం కొనుగోలు చేయాలంటే భయపడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితుల కారణంగా బంగారం ధరలకు రెక్కలు వచ్చాయి. రెండేళ్ల గరిష్టానికి బంగారం ధరలు పెరిగి కొనుగోలుదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక ఈ సంవత్సరం ప్రారంభం నుంచి విపరీతంగా పెరిగిన బంగారం ధరలు, మధ్యలో అప్పుడప్పుడు కాస్త తగ్గినట్లుగా అనిపించినా, ఆ సంతోషం ఎంతోకాలం నిలవడం లేదు. మళ్లీ బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,850గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,550గా ఉంది. విజయవాడలో 10గ్రాముల 22క్యారెట్ల బంగారం ధర రూ.51,850గా ఉండగా, 24క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,550గా కొనసాగుతుంది. విశాఖ పట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,850గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,550గా ఉంది. న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51,950గా ఉండగా, 24క్యారెట్లు రూ.56,700లుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ.51,850గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,550గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.51,900లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.56,600లుగా ఉంది. ఇక బంగారంతో పాటు వెండి ధరలు హైదరాబాద్‌లో కిలో వెండి రూ.70వేలుగా కొనసాగుతోంది. విజయవాడ, విశాఖపట్నంలలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.69,900లుగా ఉండగా, ముంబైలో, బెంగళూరులో, చెన్నైలోనూ కేజీ వెండి ధర రూ.70వేలుగానే నమోదు అవుతోంది.

# టాప్-20 కంపెనీలపై ఆర్‌బిఐ నజర్!

**ముంబై, మార్చి 6:** అదానీ-హిండెన్‌బర్గ్ వివాదం తర్వాత రిస్క్‌లను ముందుగానే గుర్తించేందుకుబ్యాంకుల నుంచి అత్యధికంగా రుణాలు తీసుకున్న కంపెనీలపై ఫోకస్ పెట్టాలని ఆర్‌బిఐ నిర్ణయించింది.



దీంతో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అత్యధికంగా రుణాలు కలిగిన టాప్-20 వ్యాపార సంస్థలను నిశితంగా గమనిస్తోంది. వాటి లాభదాయకత, పనితీరు, ఆర్థిక లావాదేవీలపై ఎక్కువగా ఫోకస్ పెట్టింది. బ్యాంకుల నుంచి లేదా బయట ఇతర మార్గాల్లో రుణాలు, కంపెనీపై ఒత్తిడికి సంబంధించిన విషయాలను సెంట్రల్ బ్యాంకు గమనిస్తోంది. ప్రస్తుతం ఉన్న సాధారణ పర్యవేక్షణకు అదనంగా ప్రస్తుత పరిశీలనను రిజర్వ్ బ్యాంకు ఏర్పాటు చేసింది. దీని వల్ల భారీ రుణాలకు సంబంధించిన సమాచారం రిపోజిటరీకి అందుతుంది. తాజా పర్యవేక్షణ విధానం ద్వారా వ్యాపారాలపై ఏదైనా ఒత్తిడి ఏర్పడుతున్నప్పుడు ముందుగా వాటిని కట్టడిచేసేందుకు ఉపయోగపడుతుందని రిజర్వ్ బ్యాంకు భావిస్తోంది. పైగా ఈ చర్యల వల్ల భవిష్యత్తులో బ్యాంకుల బ్యాలెన్స్ షీట్లకు వాటి వల్ల నష్టం జరగకుండా కాపాడుకునేందుకు వీలుందని వారు అభిప్రాయపడుతున్నారు. కంపెనీలకు చెందిన వ్యాపార నమూనాతో పాటు వాటి పనితీరును వివిధ పారామితులను వినియోగించి లోన్ పోర్ట్‌ఫోలియోను అధ్యయనం చేయడానికి ఆర్‌బిఐ పర్యవేక్షణ తోడ్పడుతుందని తెలుస్తోంది. ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించడానికి బ్యాంకింగ్ రంగం, వ్యక్తిగత బ్యాంకులపై నిరంతరనిఘా ఉంచుతున్నట్లు ఆర్‌బిఐ గత నెలలో ఒక ప్రకటన ద్వారా వెల్లడించిన విషయం విదితమే. దేశంలో వరుస బ్యాంకు మోసాలు నమోదు కావడం, ఐఎల్అండ్ ఎఫ్ఎస్ డిఫాల్ట్‌ల తర్వాత బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలపై నిఘాను రిజర్వ్ బ్యాంకు పెంచింది. ఇలాంటి వాటి పర్యవేక్షణ, నియంత్రణ కోసం సెంట్రల్ బ్యాంకు 2019లో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఆయా విభాగాలు ఇలాంటి మోసాలు పెరగకుండా చూసేందుకు వ్యవస్థలను అప్రమత్తం చేసేందుకు కృషి చేస్తుంటాయి.

# వాణిజ్యం

## అదానీ వ్యవహారంలో సెబీ తీరుపై రాజన్ స్పందన

**న్యూఢిల్లీ, మార్చి 6:** అదానీ గ్రూప్ కంపెనీలపై అమెరికా రీసెర్చ్ సంస్థ సంచలన రిపోర్ట్ విడుదల చేసిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఆ విధ్వంసం నుంచి గ్రూప్ కంపెనీలు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నాయి. ఈ క్రమంలో వ్యవహారం దేశంలోని అత్యున్నత న్యాయస్థానం గడపకు చేరుకుంది. అయితే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ ఈ వ్యవహారంలో జరుగుతున్న దర్యాప్తుపై ప్రశ్నలు లేవనెత్తాయి. మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబీపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. పన్నులను తప్పించుకునేందుకు చాలా మంది మారిషస్, కేమన్ ఐలాండ్ వంటి చోట్ల డమ్మీ కంపెనీలను ఏర్పాటు చేస్తుంటారని ఇప్పటికేచాలా సందర్భాల్లో ఈడీలాంటి సంస్థలు గుర్తించాయి. అయితే అదానీగ్రూప్‌కు సంబంధించిన



కేసులో మారిషస్‌కు చెందిన అనుమానాస్పద సంస్థల యాజమాన్యంపై ఇంకా విచారణ చేయకపోవడంపై మార్కెట్ రెగ్యులేటర్ సెబీని ఆర్‌బిఐమాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ ప్రశ్నించారు. నాలుగుమారిషస్ ఆధారిత ఫండ్స్ తమ మొత్తం 6.9 బిలియన్ డాలర్ల మూలధనంలో 90శాతం డబ్బును అదానీగ్రూప్ కంపెనీల్లోనే ఇన్వెస్ట్ చేసినట్లు తెలుస్తోందని ఈ విషయంలో ఎలాంటి విచారణ జరగనప్పుడు, దీనికి కూడా దర్యాప్తు సంస్థల సహాయం సెబీకి అవసరమా అని ప్రశ్నించారు. బూటకపు కంపెనీలకు డబ్బు మళ్లించి వాటిని తిరిగి దేశంలోకి తెచ్చారన్నది అమెరికా రీసెర్చ్ సంస్థ చేసిన అతిపెద్ద ఆరోపణల్లో ఒకటి. మారిషస్‌కుచెందిన ఎలారాఇండియా ఆపర్చునిటీస్ ఫండ్, క్రెస్టా ఫండ్, అల్బులా ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్, ఎపిఎంఎస్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ షెల్ కంపెనీలనీ ఆరోపణలు రావడంతో గత రెండేళ్లుగా స్కానర్‌లో ఉంది. అదానీ గ్రూప్ తన షేర్ల ధరను పెంచేందుకు షెల్ కంపెనీలను ఉపయోగించుకుందని హిండెన్‌బెర్గ్ రీసెర్చ్ ఆరోపించడంతో గత యేడాది జనవరిలో ఈ కంపెనీలు మళ్లీ వార్తల్లోకి వచ్చాయి. అయితే ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ కొట్టి పారేసింది.

# వాహన రిటైల్ విక్రయాల్లో వృద్ధి



**న్యూఢిల్లీ, మార్చి 6:** ఫిబ్రవరి వాహన రిటైల్ విక్రయాల్లో రెండంకెల వృద్ధి నమోదైంది. ద్విచక్ర వాహనాలు, ప్రయాణికుల వాహన విభాగాల్లో గణనీయ అమ్మకాలు అందుకు దోహదం చేశాయని వాహన డీలర్ల సమాఖ్య ఫాడా వెల్లడించింది. అన్ని విభాగాల్లో కలిపి రిజిస్ట్రేషన్ల సంఖ్య 17,75,424 యూనిట్లకు చేరింది. 2022 ఫిబ్రవరిలో ఈ సంఖ్య 15,31,196గా ఉండగా, తాజాగా 16శాతం వృద్ధి నమోదైంది. ప్రయాణికుల వాహన రిటైల్ విక్ర యాలు 11శాతం పెరిగి 2,87,182 యూనిట్లకు చేరాయి. కొత్త మోడళ్ల విడుదల, సరఫరాలో వృద్ధి, బుకింగ్‌ల రద్దు తగ్గడం, పెళ్లిళ్ల సీజన్ ఆరంభం వంటి అంశాలు విక్రయాలు పెరగడానికి దోహదం చేసినట్లు ఫాడా అధ్యక్షుడు మనీశ్ రాజ్ సింఘానియా తెలిపారు. కొత్త ఉద్గార ప్రమాణాలు ఏప్రిల్ నుంచి అమల్లోకి రానుండడం, పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడం వల్ల ద్విచక్ర వాహనాలకు డిమాండ్ పెరిగినట్లు తెలిపారు. వాణిజ్య వాహన విక్రయాలు ఫిబ్రవరిలో 17శాతం పెరిగి 79,027 యూనిట్లకు చేరాయి. కొవిడ్‌కంటే ముందుతో పోలిస్తే మాత్రం ఇంకా 10శాతం పుంజుకోవాల్సి ఉంది. త్రిచక్ర వాహన విక్రయాలు 81శాతం పెరిగి 72,994గా నమోదయ్యాయి. ట్రాక్టర్ల విక్రయాలు కూడా 14శాతం పెరిగి 68,988 యూనిట్లకు పెరిగాయి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు సూచీలకు అండగా నిలిచాయి. ఇన్ఫోసిస్, రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి, ఐటిసి వంటి దిగ్గజ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 456.88 పాయింట్లు పుంజుకొని 60,265.85 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 124.65 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా మోటార్స్, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, ఏసియన్ పెయింట్స్, హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ ఇండస్ట్రీస్, టిసిఎస్, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, ఎల్‌అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




కేన్సర్ చికిత్సలో ఉపయోగించే ఓ ఔషధానికి అలెంబిక్ ఫార్మాకు అమెరికా వైద్య నియంత్రణా సంస్థ అనుమతినిచ్చింది. దీంతో కంపెనీ షేరు సోమవారం 4.57 శాతం పుంజుకొని 525.75 రూపాయల వద్ద నిలిచింది. అదానీ గ్రూప్ కంపెనీ షేర్లలో ర్యాలీ కూడా కొనసాగింది. ఎసిసి, అంబుజా సిమెంట్స్ తప్ప మిగిలిన కంపెనీల షేర్లన్నీ కూడా లాభపడ్డాయి. అదానీ గ్రీన్, అదానీ పవర్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ విల్మార్, ఎన్‌డిటివి వంటి షేర్లు భారీగా లాభపడ్డాయి.

# జీరో మోటార్స్‌తో హీరో మోటోకార్ప్ డీల్

**వాషింగ్టన్, మార్చి 6:** దేశీయ ద్విచక్రవాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ అమెరికాకు చెందిన జీరో మోటార్ సైకిల్స్‌తో జట్టు కట్టింది. ఈ రెండు సంస్థలూ కలిసి ప్రీమియం ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లను ఉత్పత్తి చేయనున్నాయి. ఈ మేరకు హీరో మోటార్ కార్ప్, జీరో మోటార్ సైకిల్స్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్ల తయారు చేయడంలో నైపుణ్యం ఉన్న హీరో మోటార్ సైకిల్స్ సంస్థ ఈ ఒప్పందం ద్వారా ప్రీమియం ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాల తయారీలో హీరో సంస్థకు సహకారం అందిస్తుంది. హీరో గతేడాది సెప్టెంబర్‌లో జీరో మోటార్ సైకిల్స్ సంస్థలో 60 మిలియన్ డాలర్ల మేరకు ఈక్విటీ పెట్టుబడి పెట్టింది. ఈ తాజా




ఒప్పందం గురించి హీరోమోటోకార్ప్ చైర్మన్, సిఇఒ పవన్ ముంజాల్ మాట్లాడుతూ, జీరో మోటార్ సైకిల్స్‌తో తమ భాగస్వామ్యం ఒక ముఖ్యమైన మైలు రాయి అని అభివర్ణించారు. ప్రపంచంలో అతిపెద్ద మోటార్‌సైకిల్ తయారీ సంస్థ అయిన హీరో మోటోకార్ప్‌ను తమ భాగస్వామిగా కలిగి ఉన్నందున సంతోషిస్తున్నామని జీరో మోటార్‌సైకిల్స్ సిఇఒ శామ్ పాస్చెల్ పేర్కొన్నారు. ఈ ఒప్పందం ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో హీరో లక్ష్య సాధనకు మరింత దోహదం చేస్తుంది. హీరో సంస్థ ఇప్పటికే విడా వి1 పేరుతో ప్రీమియం ఎలక్ట్రానిక్ స్కూటర్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14